RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 06.02.2024 | సంపుటి : 10 సంచిక : 207 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 9848328698

సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్
JANAMSAKSHI TV

## ఇంద్రవెల్లి అమరులకు రేవంత్ వినమ్రవందనం



### గోండు గూడేల్లో పూర్వవైభవానికి కాంగ్రెస్ వ్యూహం

ఇంద్రవెల్లి గడ్డ నుంచి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించడంతో ఆదివాసీల్లో కాంగ్రెస్‌వైపు సానుకూల పవనాలు వీస్తున్నాయి. ఇన్నాళ్లూ బీజేపీ విభజన రాజకీయాలతో మగ్గిపోయిన అడవిబిడ్డలు.. కాషాయ పార్టీ అసలు రంగు తెలుసుకుని 'హస్తం'వైపు మొగ్గుచూపుతున్నారు. తెగల మధ్య చిచ్చుపెట్టి చలిమంట కాచుకున్న 'కమలం' గత ఎన్నికల్లో ఆదివాసీల ఓట్లతో లబ్దిపొందిన విషయం విదితమే. కడకు వారి అభివృద్ధి, ఇచ్చిన హామీలపై కనీస ఊసే ఎత్తకపోవడంతో గోండులు మండిపడుతున్నారు. దీంతో గత చరిత్రను పునరావృతం చేస్తూ కాంగ్రెస్ పార్టీని మరొకసారి ఆదరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల కాంగ్రెస్ జోరు మీదుండటం, ఇచ్చిన హామీలను వేగంగా అమలు చేయడంతో ఆదివాసీ గిరిజనులు కూడా ఆ పార్టీపై గంపెడాశలు పెట్టుకున్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి): కర్నాటక ఎన్నికల్లో ఆదివాసీల మద్దతు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడింది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ వారి ఓట్లు ప్రధాన భూమిక వహించనున్నాయి. తెలంగాణలోనూ రమారమి సగం అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించే వారి ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు కొనసాగింది. ఈ గోండులంతా ఒక పక్షానికి ఓటువేస్తే కచ్చితంగా ప్రభావం ఉంటుందనే దృష్టాంతాలెన్నో. గత నేపథ్యమంతా గోండులు, లంబాడాలు అత్యధికంగా కాంగ్రెస్‌వైపే నిలిచారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం కూడా ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాల్లో మెజారిటీ ఆ పార్టీకే దక్కాయి. ఈ నేపథ్యంలో ఆదివాసీ ప్రాంతాల్లో పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేసిన బీజేపీ.. వారి ఓట్లను కొల్లగొట్టేందుకు పరిపరివిధాలా ప్రయత్నించింది. కుల, మతపరమైన

మిగతా 2లో..

**నివాళులు అర్పించిన తొలి సీఎం రేవంత్ రెడ్డే..**

1981లో ఊచకోత తర్వాత ఓ ముఖ్యమంత్రి తన హోదాలో ఇంద్రవెల్లికి రావడం ఇదే ప్రథమం. గతంలో ఎవరు నివాళులర్పించాలన్నా ఆంక్షలుండేవి. పోలీసుల బందోబస్తు కొనసాగేది. కాల్పుల ఘటన తర్వాత అమరవీరుల స్తూపం నిర్మాణానికి నాటి ఏపీ ప్రభుత్వం అనుమ తించలేదు. ఆదివాసీలు సైతం స్వేచ్ఛగా నివాళులర్పించని పరిస్థితి. ఈ నేపథ్యంలో సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి ఇంద్రవెల్లికి వచ్చి అమరుల త్యాగాలను స్మరించుకోవడం, ఆదిలాబాద్‌ను దత్తత, అభివృద్ధి బాధ్యత తీసుకుంటామని ప్రకటించడంతో ఆదివాసీల్లో భరోసా వ్యక్తమైంది. గ్రామసభ నిర్వహించి స్మృతివనం నిర్మాణానికి తీర్మానమూ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడంతో లోక్‌సభ ఎన్నికలకు కూడా నాంది పలికినట్టయ్యింది.

## తెలంగాణ నుంచి పోటీ చెయ్యండి

### సోనియాను కోరిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- రెండు గ్యారంటీలు అమలు చేస్తున్నాం
- మరో రెండు గ్యారంటీలు అమలు చేయనున్నాం
- పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం
- సీపీపీ ఛైర్మన్ సోనియా గాంధీకి వివరించిన ముఖ్యమంత్రి
- సీఎం వెంట ఉపముఖ్యమంత్రి సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- అంతకుముందు రాహుల్ గాంధీ న్యాయయాత్రలో పాల్గొన్న సీఎం రేవంత్



ఢిల్లీలో సోనియా గాంధీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

న్యూఢిల్లీ(జనంసాక్షి): రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీకి ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని కోరుతూ ఇప్పటికే పీసీసీ తీర్మానించిన విషయాన్ని ఆయన సోనియా గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా రాష్ట్ర ప్రజలు గుర్తిస్తున్నందున రాష్ట్రం నుంచి పోటీ చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. స్పందించిన సోనియా గాంధీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. న్యూఢిల్లీలోని సోనియా గాంధీ అధికారిక నివాసం 10, జన్‌పథ్‌లో ఆమెను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం కలిశారు.

మిగతా 2లో..

## రాష్ట్రగీతంగా జయజయహే తెలంగాణ

**వాహన నంబర్ పేట్లపై ఇక 'టీజీ'**

**ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన అక్షరాలు ఉండాలన్నది నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ (జనంసాక్షి):తెలంగాణ తల్లి విగ్రహ రూపం, రాష్ట్ర చిహ్నంలో మార్పులు, వాహనాల రిజిస్ట్రేషన్ కోడ్‌ను టీజీగా ప్రకటించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్'(ట్విటర్)

మిగతా 2లో..

## సీఎం చెప్తున్నవి అబద్ధాలు

**కాంగ్రెస్సే ప్రాజెక్టులు కేంద్రానికి అప్పజెప్పింది ● పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే**

**రెండు నెలల్లోనే కేఆర్‌ఎంబీకి అప్పనంగా అప్పగించేశారు ● మాజీమంత్రి హరీశ్ విమర్శలు**



హైదరాబాద్(జనంసాక్షి):కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ కేఆర్‌ఎంబీకి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్‌ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కేఆర్‌ఎంబీ రెండో మీటింగ్ మినట్స్‌లోనే ఉన్నాయన్నారు. తాము నిలదీశాకే ప్రాజెక్టులపై ఢిల్లీకి లేఖ రాశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదని, కేవలం రెండు నెలల పాలనలోనే రేవంత్ సర్కారు ఆ పని చేసిందని విమర్శించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సర్కారు పెద్దలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు.తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి అర్ధ సత్యాలు, అసత్యాలు మితి మీరిన భాష కనిపించాయన్నారు. ఉదయం పద్మ అవార్డుల గ్రహీతల సభలో హుందాగా మాట్లాడాలని చెప్పిన రేవంత్‌రెడ్డి మధ్యాహ్నానికి మాట మార్చారని, నీచమైన భాషతో కేసిఆర్‌ను దూషించారన్నారు. ప్రాజెక్టులు అప్పగించేది లేదని సీఎం అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. ఇక నుంచి ప్రాజెక్టులపైకి వెళ్లాలంటే సీఆర్పీఎఫ్ అనుమతి తప్పనిసరన్నారు. ప్రాజెక్టుల అప్పగింత వల్ల ఏపీ లాభం

మిగతా 2లో..

## కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగించేది లేదు




### మరోసారి స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- కాళేశ్వరంలో ఒక బ్యారేజీ కూలిపోయింది, మరొకటి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది
- ప్రాజెక్టుల విషయంలో కావాలనే హరీశ్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- బీఆర్‌ఎస్ నేతల బండారం బయటపెడతాం
- మాజీ సీఎస్ సోమేశ్ భూబాగోతమూ వెల్లడిస్తాం
- కమీషన్ల కోసమే కేసీఆర్ కాళేశ్వరం నిర్మాణం
- బీఆర్‌ఎస్ విమర్శలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి): కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగించేందుకు ఎలాంటి నిర్ణయం జరగలేదని, హరీశ్‌రావు పూర్తి తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, ఏపీ సీఎం జగన్ పదేపదే ఏకాంత చర్చలు జరిపి కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసే కుట్ర చేశారని ఆరోపించారు. కేఆర్‌ఎంబీకి కృష్ణా నదీ జలవనరుల ప్రాజెక్టులు అప్పగించేది లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల విషయంలో కావాలనే హరీశ్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో కూడా హరీశ్‌రావు బ్లాక్‌మెయిలర్‌గా ఉన్నారని విమర్శించారు.కేంద్రప్రభుత్వం పెట్టిన అఖిలపక్ష సమావేశంలోనూ తెలంగాణ కోసం తాను వాదించినట్లు వెల్లడించారు. రాష్ట్ర రైతాంగానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కేసీఆర్ కలిసి ఈ ప్రాజెక్టులపై కుట్రలు పన్నారని మంత్రి ధ్వజమెత్తారు. రాజకీయ ప్రయోజనాల కోసమే పోలింగ్ రోజు కుట్ర చేశారని, అందులో భాగంగానే ఇద్దరూ కుమ్మక్కై పోలింగ్ రోజు సాగర్ డ్యామ్‌పైకి పోలీసులను పంపారన్నారు."ఏ విధంగా చూసినా 2015లోనే తెలంగాణకు కృష్ణా జలాల్లో 551 టీఎంసీల నీరు రావాలి, అప్పటి ప్రభుత్వం డిమాండ్ చేయలేదు. రాష్ట్ర వాటా 299 టీఎంసీలు ఒప్పుకొని తెలంగాణకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది. 16వ కృష్ణా బోర్డు సమావేశంలో ప్రాజెక్టులు అప్పగించేందుకు అప్పటి ప్రభుత్వం అంగీకరించింది. ప్రాజెక్టులను అప్పగించేందుకు ప్రతిపాదించినట్లు 2023-24 బడ్జెట్ డిమాండ్ బుక్‌లోస్పష్టంగా పేర్కొన్నారు. తప్పుడు ప్రచారం, అబద్ధాలతో బీఆర్‌ఎస్ పార్టీ జనాన్ని మోసం చేసే ప్రయత్నాన్ని ఎవరూ నమ్మడం లేదు"కృష్ణా జలాల వాటాల్లో కేసీఆర్, జగన్ కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణా జలాలను ఏపీకి తీసుకెళ్తుంటే కేసీఆర్ సహకరించారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీ కట్టుకునేందుకు

మిగతా 2లో..



## మాల్‌ప్రాక్టీస్‌పై కేంద్రం ఉక్కుపాదం

**పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు**

**కొత్త చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం**

న్యూఢిల్లీ(జనంసాక్షి): పోటీ పరీక్షల్లో అక్రమాలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే కఠిన శిక్షలు పడేలా కొత్త చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. నిరుద్యోగుల బలహీనతలను కొందరు ఆసరాగా చేసుకుని మాఫీయాలు రెచ్చిపోతుంటాయి. అక్రమార్గాల్లో విద్యార్థులను తప్పుదోవపట్టిస్తుంటాయి. ఇంకొందరైతే ఒకరి స్థానంలో

మిగతా 2లో..

**కూటమి విజయం సాధిస్తే**

## రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగిస్తాం



### రాహుల్ గాంధీ కీలక ప్రకటన

రాంచీ(జనంసాక్షి): రిజర్వేషన్లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక ప్రకటన చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తే.. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని చెప్పారు. దాంతోపాటు దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని తెలిపారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఝార్ఖండ్‌లో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా సైకిల్‌పై బొగ్గు తీసుకెళుతున్న యువ తతో కాసేపు ముచ్చటించారు."ఆదివాసీలకు, దళితులకు కల్పించే రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండదు. దేశంలో వెనకబడిన కులాల వారు తప్పకుండా తమ హక్కులు పొందుతారు. కార్పొరేట్ సంస్థలు, ఆసుపత్రులు, పాఠశాలల్లో వారి భాగస్వామ్యాన్ని తగ్గించి, కార్మికులుగా మార్చారు. ఇది సామాజిక, ఆర్థికపరమైన సమస్య. 'ఇండియా' కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి ఎత్తివేయడంతోపాటు, దేశవ్యాప్తంగా కులగణన చేపడతాం. ఎన్నికల సమయంలో మాత్రమే మోదీకి ఓబీసీ అనే విషయం గుర్తొస్తుంది. కులగణన కోరిన ప్రతిసారీ దేశంలో ఉన్నది ధనిక, పేద అనే రెండు కులాలు మాత్రమేనని చెబుతారు" అని రాహుల్ ఆరోపించారు.ఝార్ఖండ్ అసెంబ్లీలో చంపయీ సోరెన్ బలపరీక్షలో విజయం సాధించడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. "కాంగ్రెస్-జేఎమ్ఎమ్‌లు కలిసికట్టుగా ప్రభుత్వాన్ని కాపాడుకున్నాయి. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై

మిగతా 2లో..



## ఈసారికి గెలిస్తే వెయ్యేళ్లు గుర్తుండేలా చేస్తాం

**వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏకు 400 సీట్లు**

**బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో కాంగ్రెస్ విఫలం**

**రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ(జనంసాక్షి): విపక్షాలు చాలాకాలం అటువైపే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున... అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దేశ ప్రగతి ప్రస్థానాన్ని

మిగతా 2లో..

## ఝార్ఖండ్‌లో వీడిన ఉత్కంఠ

- బలపరీక్షలో నెగ్గిన చంపయీ ప్రభుత్వం
- నా అరెస్టు వెనక రాజ్‌భవన్ జోక్యం
- మాజీ సీఎం హేమంత్ సోరెన్ వ్యాఖ్యలు



రాంచీ(జనంసాక్షి):ఝార్ఖండ్‌లో చోటుచేసుకున్న రాజకీయ అనిశ్చితి ఎట్టకేలకు వీడింది. సోమవారం నిర్వహించిన బలపరీక్షలో ముఖ్యమంత్రి చంపయీ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం విజయం సాధించింది.మొత్తం 81 మంది ఎమ్మెల్యేలకు గానూ 47 మంది

మిగతా 10లో..



## చండీగఢ్ మేయర్ ఎన్నిక ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే

**సుప్రీంకోర్టు తీవ్ర దిగ్భ్రాంతి**

న్యూఢిల్లీ(జనంసాక్షి): చండీగఢ్ మేయర్ ఎన్నిక నిర్వహణ తీరుపై సుప్రీం కోర్టు దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది. ఎన్నిక ప్రక్రియ వీడియోను వీక్షించిన సర్వోన్నత న్యాయస్థానం.. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను పాడుచేసినట్లు ప్రాథమికంగా వెల్లడవుతోందని

మిగతా 2లో..

**ఎన్నికల ప్రచారానికి**

## చిన్నారులను వాడొద్దు

రాజకీయ పార్టీలకు ఈసీ హుకుం

10లో



# ఇంద్రవెల్లి అమరులకు రేవంత్ వినమ్ర వందనం

అంశాలను తెరపైకి తెచ్చింది. గోండులు, లంబాడాల మధ్య రిజర్వేషన్ వివాదాన్ని రాజేసింది. తెగల మధ్య చెలరేగిన ఈ ఘర్షణను బీజేపీ, సంఘ్‌పరివార్‌లు బాగా వినియోగించుకున్నాయి. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి కూడా ఇదే ఎజెండా ముందుకెళ్లి ఆదివాసీల మద్దతుతో గెలుపొందారు. అభివృద్ధి మాట అటుంచితే వర్గీకరణ అంశం ఇసుమంత కూడా ముందుకు కదలకపోవడం అడవిబిడ్డల్లో ఆందోళనకు దారితీస్తోంది.

**పెరిగిన కాంగ్రెస్ గ్రాఫ్..!**

రాష్ట్రంలో వ్యూహాత్మకంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. లోక్‌సభ ఎన్నికల్లోనూ అదే జోరు కనబరచాలని భావిస్తోంది. ఈ మేరకు హామీలను వేగంగా అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆదివాసీలు అధికంగా ఉన్న ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోనూ హస్తం పార్టీ భారీగానే ఓట్లు రాబట్టింది. కేవలం 5 శాతం మాత్రమే ఓట్లు వెనుకబడి ఎంపీ స్థానాన్ని కోల్పోయింది. గోండులు, లంబాడాల మధ్య తగాదా కారణంతో అధిక శాతం ఉన్న ఆదివాసీలను బీజేపీ తనవైపు తిప్పుకోగలిగింది. అక్కడి నాయకులను ఆకర్షించి లబ్ధిపొందింది. తదనంతరం వర్గీకరణ, గిరిజనుల రిజర్వేషన్ హామీలను అటకెక్కించడంతో ఆ తెగలన్నీ అనివార్యంగా కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను పక్కాగా అమలు చేసేందుకు కసరత్తు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 'ఇంద్రవెల్లి' స్ఫూర్తితో పార్లమెంట్ సమరానికి సంసిద్ధం కావడం సానుకూలతను ప్రస్ఫుటిస్తోంది.

# తెలంగాణ నుంచి పోటీ చెయ్యండి

ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, ప్రసార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోనియాగాంధీకి తెలియజేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచడాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. బస్సుల్లో ఇప్పటికే 14 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ఆయన తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలెండర్ అందజేత, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచిత సరఫరా అమలుకు నిర్ణయం తీసుకున్నామని సోనియా గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నామని సోనియా గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధించేందుకు



వీలుగా ప్రయత్నిస్తున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని రకాలుగా సన్నాహాలు పూర్తి చేసినట్లు సోనియాగాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే ప్రతి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, వాటిపై పూర్తిస్థాయిలో కసరత్తు చేసి బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఆయన వివరించారు.

**భారత్ న్యాయ్ యాత్రలో రాహుల్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రాంచీ:** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ యాత్రలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. జార్ఖండ్ రాజధాని రాంచీలో కొనసాగుతున్న న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ని రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచి అమలు చేస్తున్న తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీకి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియా గాంధీ పోటీ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న తీరును ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

# రాష్ట్రగీతంగా జయజయహే తెలంగాణ

వేదికగా స్పందించారు."ఒక జాతి అస్తిత్వానికి చిరునామా భాష, సాంస్కృతిక వారసత్వమే. దాన్ని సమున్నతంగా నిలబెట్టాలనే సదుద్దేశంతోనే 'జయ జయహే తెలంగాణ'ను అధికారిక గీతంగా, సగటు రాష్ట్ర ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా, రాచరికపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నంగా, వాహన రిజిస్ట్రేషన్లలో ఆ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన ఆ అక్షరాలు ఉండాలన్నది నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష. దాన్ని నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం" అని పేర్కొన్నారు.కాగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ వార్తల్లో నిలుస్తోంది. తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు కూడా ప్రభుత్వ నిర్ణయాలపై సానుకూలంగా స్పందిస్తున్నారు. కేబినెట్ సమావేశంలో రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించడం.. అలాగే వాహన రిజిస్ట్రేషన్లలో ఇక నుంచి టీఎస్ బదులు టీజీగా మారుస్తూ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో మారుతున్న విధానాలు, కేబినెట్‌లో తీసుకున్న సంచలన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముందుకు వెళ్తున్నాం. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా తెలంగాణ తల్లిని రూపొందిస్తాం. రాచరికపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొందిస్తాం. వాహన రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు ఉద్యమ సమయంలో ప్రజలు నినదించిన టీజీ అక్షరాలు ఉంటాయి. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే మా నిర్ణయాలు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు విడుదలకు సహకరించండి

**నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ భేరీకి ముఖ్యమంత్రి రేవంత్ వినతి**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావల్సిన గ్రాంటు రూ.1800 కోట్లు వెంటనే విడుదలయ్యేలా సహకరించాలని నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ భేరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. హైదరాబాద్‌లో మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇప్పించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇందుకు అవసరమైన ప్రపంచబ్యాంకు ఎయిడ్ విడుదలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాగు నీటి సరఫరాకు అవసరమైన నిధులతో పాటు రాష్ట్రంలో తమ ప్రభుత్వం వైద్య,ఆరోగ్య, విద్యా రంగాల్లో తీసుకురానున్న సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్‌కు విన్నవించారు

## మాల్‌ప్రాక్టీస్‌పై కేంద్రం ఉక్కుపాదం

మరొకరితో పరీక్ష రాయించి గట్టెక్కిస్తుంటారు. ఇలా రకరకాలుగా పోటీ పరీక్షల్లో అక్రమంగా ఉద్యోగాలు సంపాదిస్తుంటారు. అర్హులు కాకుండా అనర్హులు ఉద్యోగాలు సంపాదిస్తుంటారు. ఏళ్ల తరబడి కోచింగ్‌లు తీసుకుంటూ.. ఉద్యోగమే లక్ష్యంగా చదువుకున్న వాళ్లు మాత్రం అన్యాయానికి గురవుతుంటారు. వీటిన్నంటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర సర్కార్ సరికొత్త నిర్ణయం తీసుకుంది. పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించేలా పార్లమెంట్‌లో బిల్లు తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అక్రమార్కులను అడ్డుకునేందుకు వీలుగా పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లును లోక్‌సభ లో కేంద్రం ప్రవేశపెట్టింది. నేరం గనుక రుజువైతే గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, రూ. కోటి వరకు జరిమానా విధించనుంది. ఈ బిల్లుతో ముఠాలు, మాఫియాపై కేంద్రం ఉక్కుపాదం మోపనుంది. అలాంటి వారితో చేతులు కలిపే ప్రభుత్వ అధికారులను కూడా కఠినంగా శిక్షించనున్నారు. గుజరాత్, బిహార్, రాజస్థాన్, హర్యానా వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదా పడ్డాయి. దీంతో కేంద్రం ఈ చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. యువతకు భరోసా ఇచ్చేందుకే ఈ బిల్లు తీసుకొచ్చామని.. విద్యార్థుల లక్ష్యంగా ఈ బిల్లు తీసుకురాలేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంలో ఈ బిల్లు గురించి ప్రస్తావించారు. పరీక్షల్లో అవకతవకల విషయంలో యువత ఆందోళన ప్రభుత్వానికి తెలుసని, ఈ సమస్యపై కఠినంగా వ్యవహరించేందుకు ఒక కొత్త చట్టాన్ని రూపొందించాలని నిర్ణయించిందని వెల్లడించారు. తెలంగాణలో కూడా టీఎస్‌సీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి. దీంతో ఆ పరీక్షలన్నీ రద్దు చేయబడ్డాయి. అక్రమాలకు పాల్పడ్డ నిందితులంతా జైల్లో మగ్గుతున్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఏర్పడిన తర్వాత టీఎస్‌పీఎస్‌ను పూర్తిగా ప్రక్షాళన చేశారు.

## కూటమి విజయం సాధిస్తే.. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగిస్తాం

దాడులు చేస్తోంది. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో ధనం, దర్యాప్తు సంస్థల అండతో ప్రభుత్వాలను కూల్చేయాలనుకుంటుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఇండియా కూటమి ఏర్పడింది" అని రాహుల్ గాంధీ తెలిపారు.

**రాహుల్‌తో కల్పనా సోరెన్ భేటీ**



రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ప్రస్తుతం ఝార్ఖండ్‌లో కొనసాగుతోంది. సోమవారం రాహుల్ పర్యటన ప్రారంభానికి ముందు మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్.. రాహుల్‌తో భేటీ అయింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలు, హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన విధానంపై ఇరువురు చర్చించినట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర అసెంబ్లీలో చంపయ్ సోరెన్ ప్రభుత్వానికి బలపరీక్ష జరిగింది. ఈ పరీక్షలో చంపయ్ విజయం సాధించారు. జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ కూటమికి చెందిన 47 మంది ఎమ్మెల్యేలు మద్దతుగా నిలిచారు. వ్యతిరేకంగా 27 ఓట్లు పడ్డాయి. దీంతో చంపయ్ సోరెన్ ప్రభుత్వం సునాయాసంగా గట్టెక్కేసింది. అంతక ముందు కూటమికి చెందిన ఎమ్మెల్యేలను హైదరాబాద్‌లో ఓ క్యాంప్‌లో ఉంచారు. మనీలాండరింగ్ కేసులో జైల్లో ఉన్న మాజీ సీఎం హేమంత్ సోరెన్‌కు ఫ్లోర్ టెస్ట్‌లో పాల్గొనేందుకు కోర్టు అనుమతించింది. దీంతో ఆయన అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీకి హేమంత్ సోరెన్ సవాల్ విసిరారు. తనపై వచ్చిన ఆరోపణలను బీజేపీ నిరూపించాలని కోరారు. ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటామని తెలిపారు. తన అరెస్ట్ విషయంలో కేంద్రం కుట్రపన్నిందని.. ఈ విషయంలో రాజ్‌భవన్ కీలక పాత్ర పోషించిందని ఆరోపించారు.

## తగ్గుముఖం పట్టిన చలి

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా చలి తగ్గుముఖం పట్టింది. నెల రోజులుగా వణికిస్తున్న చలి మరో నాలుగు రోజుల్లో పూర్తిగా తగ్గిపోనున్నది. నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి పోవడంతో..రాత్రివేళ చలి తీవ్రత తగ్గుతూ వస్తున్నది. మరో నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

## చండీగఢ్ మేయర్ ఎన్నిక ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే

తెలిపింది. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని, దాన్ని ఖూనీ చేయడాన్ని అనుమతించబోమని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. బ్యాలెట్ పత్రాలు, వీడియో, ఇతర సామగ్రి సహా ఎన్నికల పక్రియకు సంబంధించిన అన్ని రికార్డులను భద్రపరచాలని పంజాబ్-హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశించారు.మేయర్ ఎన్నికలో అక్రమాలు జరిగాయని.. దాన్ని రద్దు చేసి, మళ్లీ పోలింగ్ జరిపించాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) తరఫు కౌన్సిలర్ తొలుత పంజాబ్-హరియాణా హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించడంతో.. హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు చేరారు. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్డీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. తదుపరి విచారణ చేపట్టేవరకు చండీగఢ్ కార్పొరేషన్ సమావేశాన్ని వాయిదా వేయాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై చండీగఢ్ అధికారులకు నోటీసులు జారీ చేసింది.జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికలో తగినంత సంఖ్యా బలం(16) లేకపోయినా భాజపా మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్య విజయం సాధించారు. మెజారిటీకి అవసరమైన కౌన్సిలర్ల బలం(20) ఉన్నప్పటికీ ఆప్- కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఎన్నికల అధికారి బ్యాలెట్ పత్రాలపై పెన్నుతో ఏదో రాసి.. వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపించాయి.

## డ్రామాలతో దేశం అభివృద్ధి చెందదు

**- ఢిల్లీ క్రైం బ్రాంచ్ నోటీసుపై కేజ్రీవాల్ విసుర్లు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** క్రైమ్ బ్రాంచ్ నోటీసు విషయంలో అరవింద్ కేజ్రీవాల్ బీజేపీని, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తన ఇంటి ముందు 5 గంటల పాటు క్రైం బ్రాంచ్ అధికారులు డ్రామా ఆడేలా చేసింది బీజేపీ.. అతీషి ఇంటి ముందు 5 గంటల పాటు డ్రామా సాగిందని కేజ్రీవాల్ తెలిపారు. క్రైం బ్రాంచ్ అధికారులు తీసుకొచ్చిన నోటీసులో ఎలాంటి ఎఫ్ఐఆర్ ప్రస్తావన లేదని, ఇప్పటికీ నోటీసుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే ఇలాంటి డ్రామాలు దేశ ప్రగతికి దారితీయవని దుయ్యబట్టారు. ఢిల్లీ పోలీసు అధికారులు రాజకీయ నేతలు ఆడమన్నట్లుగా ఆడుతున్నారని.. ఇది వారికెంతో అవమానకరమన్నారు.ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మంత్రి అతిషికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. బీజేపీపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆప్ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురిచేస్తోందన్న ఆరోపణలపై శనివారం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు.. నిన్న ఆప్ మంత్రి అతిషీ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేశారు.గోవాలో ప్రభుత్వాన్ని బద్దలు కొట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను రెండు ముక్కలు చేశారు. కర్ణాటకలో ప్రభుత్వాన్ని పడగొట్టారు. రాజస్థాన్‌లో ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారు. ఇప్పుడు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని కేజ్రీవాల్ అన్నారు. తమ ఎమ్మెల్యేలకు బీజేపీ రూ.25-25 కోట్లు ఆఫర్ చేసిందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఆరోపించారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని బీజేపీ భావిస్తోందని అతిషి అన్నారు.

## హెచ్-4 వీసా దారులకు ఊరట

**- సెనేట్ ఆమోదానికి కీలక బిల్లు**

**వాషింగ్టన్(జనంసాక్షి):** అమెరికాలో హెచ్-4 వీసా కలిగిన వారికి ఊరటనిచ్చే కీలక బిల్లును త్వరలో సెనెట్ ఆమోదించనుంది. దీంతో సుమారు లక్ష మందికి లబ్ధి చేకూరనుంది. ఆదివారం అమెరికన్ సెనెట్‌లో రిపబ్లికన్‌లు, డెమోక్రాట్‌ల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల్లో 'జాతీయ భద్రతా ఒప్పందానికి' ఆమోదం తెలిపేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి. హెచ్-1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు, 21 ఏళ్లలోపు వయసున్న వారి పిల్లలు ఉద్యోగం చేసుకోవడానికి వీలుగా హెచ్-4 వీసాలు జారీ చేస్తుంటారు. హెచ్-4 వీసాదారులు అమెరికాలో ఉద్యోగం చేయాలంటే తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ , ఐ-765 కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తు పక్రియ పూర్తయి ఆథరైజేషన్ వస్తేనే వారు ఉద్యోగం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఇది పూర్తవడానికి ఏడాది సమయం పడుతుంది.

## సీఎం చెప్తున్నవి అబద్ధాలు

జరుగుతుందని పత్రికలో వచ్చినా ఈ ముఖ్యమంత్రి నుంచి ఉలుకు పలుకు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్ నీచమైన పద్ధతిలో కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. రేవంత్ భాష, ధోరణి చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం జరిగిందని.. నెల రోజుల్లోపు 15 అవుట్‌లెట్స్‌ను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని మినిట్స్‌లో చెప్పారని హరీష్ రావు అన్నారు. ప్రాజెక్టులు అప్పగించింది నిజం కాకుంటే ఎందుకు ఖండించలేదని హరీష్ ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించేది లేదంటూ రంకెలేస్తోందన్నారు. అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాలను నడపడం సరికాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదన్న హరీష్.. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రేవంత్ సర్కార్ ప్రాజెక్టులను అప్పగించదన్నారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థాయికి తీసుకువచ్చారని విమర్శలు చేశారు. చేసిన తప్పును కప్పి?పుచ్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదన్న హరీష్ రావు.. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా వ్యవహరించవద్దని సూచించారు. కేఆర్ఎంబీ మీటింగ్‌లో ప్రాజెక్టులు అప్పగించడానికి అంగీకరించారని.. అందుకే వివాదం మొదలైందన్నారు. జనవరి 17న ఢిల్లీలో జరిగిన మీటింగ్‌లో ప్రాజెక్టుల అప్పగింతకు ఆమోదం తెలిపారని అన్నారు. మినిట్స్‌లో అది స్పష్టంగా ఉందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని విమర్శించారు. తాను 19న ప్రెస్‌మీట్ పెట్టి కడిగిన తర్వాత మేలుకున్నారన్నారు. తాము ఒప్పుకోలేదని లేఖ రాశారని చెప్పారు. ఫిబ్రవరి 1న రెండో కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందని.. ఆ మీటింగులో కూడా ప్రాజెక్టులు ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు మినిట్స్‌లో ఉందన్నారు. అందులో పవర్ హౌజ్‌ల అప్పగింతకు మాత్రమే అభ్యంతరం చెప్పారని.. నీటి ప్రాజెక్టులపై మాత్రం అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు రెండు రాష్ట్రాల ఈఎన్సీలు చెప్పారన్నారు. కేసీఆర్ ఉన్నంత వరకు ప్రాజెక్టులు అప్పగించలేదని.. కాంగ్రెస్ వచ్చాకే ప్రాజెక్టులు కేంద్రం చేతిలో పెట్టీ అడుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. రేవంత్ రెడ్డి అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపాలని అనుకుంటున్నా రన్నారు. ఇది శాంపిల్ మాత్రమే అని అసెంబ్లీలో పూర్తి వివరాలు చెబుతామన్నారు. పోతిరెడ్డి పాడు నుంచి నీరు తరలిస్తే పదవుల కోసం పెదవులు మూసుకున్నది మేము కాదు. నీ పక్కన ఉన్న ఉత్తమ్ రెడ్డి, కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారు. 610, పులిచింతల, వైఎస్ అన్యాయానికి వ్యతిరేకంగా జూలై 4, 2005న మేము కేబినెట్ నుంచి బయటకు వచ్చాం.. మేము బయటకు వచ్చాక మూడు నెలలకు పోతిరెడ్డి జీఓ వచ్చింది.

# కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగించేది లేదు

కేసీఆర్ సహకరించారన్నారు. అదే విధంగా పాలమూరు ప్రాజెక్టు నిర్మాణ అంచనాలను పెంచుతూ పోయారని, రూ.27 వేల కోట్లు పెట్టి పాలమూరు ప్రాజెక్టు నిర్మించి ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు."మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత కృష్ణా రివర్ మేనేజ్?మెంట్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించే ప్రక్రియ ఏమీ చేయలేదు. అదేవిధంగా అప్పజెప్పబోమని ఘంటాస్పదంగా తెలియజేస్తున్నాం. కేంద్రమంత్రి షెకావత్?కు కలిసినపుడు కూడా ఇదే విషయం చెప్పామన్నా సరే, మళ్లీ హరీశ్‌రావు పదే పదే అబద్ధ ప్రచారం చేస్తున్నారు బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నా ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రాయలసీమ ఎత్తిపోతల టెండర్లు ఉన్నందునే కేసీఆర్ అపెక్స్ కౌన్సిల్ సమావేశం వాయిదా వేయాలని కోరారని, గ్రావిటీ ద్వారా రావాల్సిన కృష్ణా జలాలను వదులుకొని ఏపీకి అప్పజెప్పారని ఆరోపించారు. రూ.95 వేల కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన కాళేశ్వరంలో ఒక బ్యారేజీ కూలిపోయింది, మరొకటి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల బండారం బయటపెడతాం**

అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల బండిరం బయట పడుతోం దని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. ధరణి పేరుతో కోట్లు దోచుకున్నారని.. వారం రోజుల్లో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ 5 వేల ఎకరాల భూమి భాగోతం బయటకు వస్తుందని తెలిపారు. కమిషన్ల కోసమే మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... దక్షిణ తెలంగాణను నట్టేట ముంచి.. ప్రస్తుతం ఇక్కడ తాగునీరు లేకుండా కేసీఆర్ చేశారని మండిపడ్డారు. కుర్చీ వేసుకుని ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తి చేస్తామని చెప్పిన కేసీఆర్ ఏనాడూ ఆ ప్రాజెక్టును పట్టించు కోలేదని చెప్పారు. కాళేశ్వరం కంటే ఏడాది ముందు మొదలు పెట్టిన డిండి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కుంగి పోయిందన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో కుమ్మక్కై దక్షిణ తెలంగాణను సీఎం కేసీఆర్ నాశనం చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ తర్వాత నల్గొండలో మీటింగ్ పెడితే ప్రజల్లో కేసీఆర్‌పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు. నల్గొండకు కేసీఆర్ వస్తే ప్రజలు తిరగబడి తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు. బస్సులో వస్తే రోడ్లపై ఆపి కొడతారని.. మిలిట్రీను తెచ్చుకున్నా సరే.. కేసీఆర్‌కు ప్రజల చేతిలో పరభావం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ప్రజలకు చేసిన మోసాలకు కేసీఆర్, హరీష్ రావు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ చేసింది మామూలు మోసం కాదని..జిల్లాకు జరిగిన అన్యాయం తలచుకుంటేనే తన రక్తం మరిగిపోతోందన్నారు. ఒక్కో ఎమ్మెల్యేను 50, 60 వేల ఓట్లతో ఓడించినా బుద్ధి రాలేదా..? అని ప్రశ్నించారు. చీఫ్ ఇంజనీర్ అయిన కేసీఆర్ ప్రాజెక్టులు ఆగం చేశారని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించిందే బీఆర్ఎస్, కేసీఆర్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అంటేనే బొందల పార్టీ అని ఎద్దేవా చేశారు. నల్గొండ, భువనగిరి రెండు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్ రాదన్నారు. మూట ముల్లె రెడీ చేసుకుని దుబాయ్ వెళ్లేందుకు కేసీఆర్ స్పెషల్‌ఫ్లైట్ రెడీ చేసుకున్నారని సెటైర్లు వేశారు.తెలంగాణలో నీటి ప్రాజెక్టుల విషయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. కేఆర్ఎంబీకు కాంగ్రెస్ ప్రాజెక్టులను అప్పగించిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేసీఆర్ నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆదివారం నాడు సీఎం రేవంత్ రెడ్డి సమావేశంలో నిప్పులు చెరిగారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏపీకు మేలు జరిగేలా చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గులాబీ పార్టీ నేతలు ప్రతి ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఈసారికి గెలిస్తే వెయ్యేళ్లు గుర్తుండేలా చేస్తాం

రాష్ట్రపతి వివరిస్తే.. దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుబడు తున్నాయన్నారు. ఎన్నికల తర్వాత వారంతా ప్రేక్షకుల సీట్లకే పరిమితమవుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి కోసమే వారు తీవ్రంగా కష్టపడుతున్నారని చురకలంటించారు. వంద రోజుల్లో మూడోసారి ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అబ్ కీ బార్ మోదీ సర్కార్ అని ఖర్గే కూడా అంటున్నారని నవ్వుతూ చెప్పారు. బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని, ఎన్డీయేకు 400కు పైనే సీట్లు వస్తాయన్నారు.ప్రతిపక్షాలు ఈసారి కూడా ప్రతిపక్షంలోనే ఉంటారని ప్రధాని తెగేసి చెప్పారు. ప్రతిపక్షంలో ఉండటం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ ఒకే ప్రొడెక్ట్‌ను మళ్లీ లాంచ్ చేసే ప్రయత్నం చేస్తోందని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఫల ప్రొడెక్ట్‌ను ఎన్ని సార్లు లాంచ్ చేస్తారని ప్రశ్నించారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పరాకాష్ట అని విమర్శించారు. ఇతర విపక్ష పార్టీలను కాంగ్రెస్ ఎదగనీయలేదని, పార్లమెంటును, విపక్షాన్ని, దేశాన్ని పతనావస్థకి తీసుకెళ్లారని అన్నారు. దేశానికి బలమైన విపక్షం అవసరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూడండి. ఖర్గే సభ నుంచి వెళ్లిపోయారు. గులాం నబీ ఆజాద్ పార్టీని వదలి వెళ్లారని సూటిగా విమర్శించారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు, యువత, పేదలు, రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. మైనారిటీల పేరిట ఎంతకాలం రాజకీయాలు చేస్తారు. ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో తెలియని స్థితిలో విపక్షాలు ఉన్నాయి. వారి తీరుపై దేశ ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారు. దేశంలో ఒక మంచి విపక్షం ఉండాల్సిన అవసరం ఉంది. కానీ, ఆ పాత్రను పోషించడంలో కాంగ్రెస్ విఫలమైంది. వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతోంది. దానికి మల్లికార్జున ఖర్గే, ఆజాద్ బాధితులయ్యారు అని విమర్శించారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, హోం మంత్రి అమిత్‌షాకు సొంత పార్టీలేమీ లేవని వ్యాఖ్యానించారు. భారతీయుల శక్తి సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని ప్రధాని ఆరోపించారు. ప్రధానిగా నెహ్రూ తన తొలి ప్రసంగంలోనే విదేశీయులతో పోలుస్తూ భారతీయులకు నైపుణ్యం లేదన్నారు. అప్పుడే ఆయన మన శక్తిపై విశ్వాసం వ్యక్తం చేయలేదు. నెమ్మదిగా, సోమరుల్లా పని చేస్తారని అన్నారు. ఇందిరాగాంధీ కూడా నెహ్రూ కంటే తక్కువేమీ కాదు. మనకి ఆత్మన్యూనత ఎక్కువని ఆమె చిన్నచూపు చూశారు. వారిద్దరికీ భారతీయుల శక్తిపై నమ్మకం ఉండేది కాదు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని, 5వ స్థానానికి తీసుకొచ్చాం. నేను మూడోసారి ప్రధాని అయ్యాక దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తా. మేం సాధించిన అభివృద్ధి సాధించాలంటే కాంగ్రెస్‌కు వందేళ్లు పడుతుంది. మూడో దఫాలో మేం వికసిత్ భారత్ లక్ష్యాల కోసం పని చేస్తాం అని మోదీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 400 సీట్లు తథ్యమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కేవలం భాజపాకే 370కి పైగా సీట్లు వస్తాయన్నారు. మూడో విడత పాలనను వెయ్యేళ్ల పాటు గుర్తుంచుకునేలా పాలిస్తామన్నారు. ఇండియా కూటమి అలైన్‌మెంట్ దెబ్బతిందని ఎద్దేవా చేశారు. అందులో ఒకరిపై ఒకరికి విశ్వాసం లేదన్నారు. అలాంటప్పుడు ఆయా పార్టీలను దేశ ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు భాజపా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే ఎక్కువయ్యాయని గుర్తు చేశారు.

**తెలంగాణ ప్రభుత్వము**
**రోడ్లు & బిల్డింగ్స్ డిపార్టుమెంట్**
**ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్ & బి) డివిజన్‌కార్యాలయము: సిద్ధిపేట**

**NIT No.PA/DB/T1/09/2023-24/ Dt:03.02.2024**

పనుల సంఖ్య(05) అంచనా విలువ రూ.16.70 లక్షలు. బిడ్ డాక్యుమెంట్లు దాఖలుకు చివరితేది:08.02.2024 సాయంత్రం 4 గంIIలకు. ఫోన్:9440818096. మిగతా వివరాలకు www.eprocurement.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించలరు.

**సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు**

DIPR No.2623-DP/CL/ADVT/1/2023-24

# అర్హతలేంటి..? అప్పీలేంటి..?

- జన సంబంధం లేని వ్యక్తులకూ ఎంపీ టిక్కెట్ కావాలట.!
- ఎన్నికలప్పుడే ఖమ్మంలో ఆయన రా"రాజు"
- కేసీఆర్ కాళ్ళు మొక్కిన గడలకూ కాంగ్రెస్‌లో టిక్కెట్ కావాలంట
- బెల్లం చుట్టూ ఈగలన్నట్లు పవర్ చుట్టు పరుగులు

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)

**బెల్లం చుట్టూ ఈగలు ముసరడం సర్వ సాధారణం.. బెల్లం ఎక్కడ దాచిపెట్టినా దాని చుట్టూ జోరీగలు చేరిపోతాయి.. ఇప్పుడు ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ కూడా ఒక టన్ను బరువున్న బెల్లంలా మారిపోయింది.. "ఖమ్మం కాంగ్రెస్ లో పోటీ చేస్తే సోనియా గాంధీ.. లేకపోతే నేనే.." అంటూ ప్రతి ఒక్కరూ వింత పల్లవి అందుకుంటున్నారు.. దరఖాస్తులకు సమయం ముగిసింది గానీ మరికొద్ది రోజులు ఉండి ఉంటే దారినపోయే దానయ్య కూడా కాంగ్రెస్ లో ఖమ్మం ఎంపీ టిక్కెట్ అడుగుతాడేమో అనిపిస్తుంది.. కనీసం అడిగే వారికి అర్హత ఉందా..? లేదా.? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.**

ఖమ్మం ఎంపీ టికెట్ అనగానే ఆయన పేరు తప్పకుండా వినిపిస్తుంది. అది కూడా ఆ సమయంలో అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ టికెట్ ఆయన కేనంటూ కొద్ది రోజులు చర్చ జరుగుతుంది. విచిత్రం ఏమిటంటే సరిగ్గా ఎన్నికల సమయంలోనే ఆయన పేరు తెర పైకి వస్తుంది. ఆ తర్వాత పాలపొంగులా పడిపోతుంది. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టికెట్ తనదేనంటూ కొత్త పల్లవి అందుకున్నాడాయన. నిన్న మొన్నటి వరకు గులాబీ మాజీతో అంట కాగిన ఆ బడా వ్యాపారి మరెవరో కాదు.. వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్. రాజకీయ ప్రస్థానం లేకపోగా.. ఏనాడూ పరులకు ఒక్క రూపాయి దానం చేసిన చేయి కూడా కాదు ఆయనది. అలాంటిది హాట్ కేకులా మారిన ఖమ్మం ఎంపీ టికెట్ ఆయనకు ఎలా ఇస్తారని కాంగ్రెస్ కార్యకర్తలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఖమ్మంలో లీడింగ్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎవరు అనగానే నేనే అంటూ ముందుకొచ్చే సదరు వ్యాపారి పేరు ఖమ్మంలో ఎంత మందికి తెలుసో అతగాడే ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది. ఖమ్మం ఎంపీ స్థానంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు మిళితమై ఉన్నాయి. కనీసం జిల్లా కేంద్రంలోని ఖమ్మం నియోజక వర్గంలోనే ఆయన పేరు సామాన్య ప్రజానీకానికి కూడా తెలియదు. ఓ బడా వ్యాపారవేత్తగా కొద్ది మందికే ఆయన పేరు పరిచయం ఉంది. అలాంటప్పుడు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఆయనకు ఎలా ఇస్తారు..? అనే ప్రశ్న సర్వత్రా వినిపిస్తోంది. నిన్న మొన్నటి వరకు ఖమ్మంలో మాజీ మంత్రి అయిన గులాబీ నేత పంచన తిరిగిన ఆ సో కాల్డ్ నాయకుడు ఇప్పుడు హఠాత్తుగా కాంగ్రెస్ నేత అయిపోయాడంట. ఇటీవల ఖమ్మానికి వచ్చిన ముగ్గురు (కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి) మంత్రులతో హెలికాప్టర్ లో దిగితే కాంగ్రెస్ నేత అయిపోతాడా..? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది.

## నాడు కేసీఆర్ కాళ్ళు మొక్కి.. నేడు కాంగ్రెస్ టిక్కెట్ కావాలట..

ఆయన ఒక రాష్ట్ర స్థాయి అధికారి. జిల్లాకు చెందిన వ్యక్తి అయినప్పటికీ ఆయన పని చేసే శాఖలో రాష్ట్ర స్థాయి రాబల్యం ఉన్న ఉన్నతాధికారి. ఆయనే వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారిగా నిన్న మొన్నటి వరకు పని చేసిన గడల శ్రీనివాసరావు. ఇప్పుడు ఈయనకీ ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టికెట్ కావాలట. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం స్థానం నుంచి టీఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం పాకులాడిన ఆయన ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జపం చేస్తున్నారు. కొత్తగూడెం అసెంబ్లీ టికెట్ కోసం కేసీఆర్ కాళ్లు మొక్కిన ఆ మాజీ అధికారి నేడు కాంగ్రెస్ లో ఖమ్మం ఎంపీ టికెట్ ఎలా ఆశిస్తున్నారో అంతుచిక్కడం లేదు. కేసిఆర్ నాకు దేవుడితో సమానం అని ప్రగల్భాలు పలికిన ఆ మాజీ ఉన్నతాధికారి నేడు నిసిగ్గుగా కాంగ్రెస్ జపం చేస్తున్నాడు. కెసిఆర్ ని పొగిడిన ఆ నోటితోనే అసలు ప్రజాస్వామ్యం కాంగ్రెస్లోనే ఉంటుందని కొత్త పల్లవి అందుకుంటున్నాడు. తాజాగా ఆయన కూడా ఖమ్మం ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడం విడ్డూరంగా కనిపిస్తోంది.

## ఆ నేతలు అడిగారంటే అందులో అర్థముంది..

కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని భారీ కార్ల ర్యాలీతో వెళ్లి దరఖాస్తు చేసుకున్నారు. వారిది మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబం. భట్టి విక్రమార్క తాత తండ్రుల నుంచి కాంగ్రెస్లోనే పని చేశారు. పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం కుంగిపోకుండా పార్టీ విధానాలకు కట్టుబడి ఉన్నారు. అలాంటి భట్టి విక్రమార్క సతీమణి నందిని ఎంపీ టికెట్ ఆశించడంలో ఎలాంటి తప్పు లేదని జిల్లా ప్రజలు భావిస్తున్నారు. అలాగే ఖమ్మం జిల్లాలో సీనియర్ నేతగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరి అమాత్యులుగా మారారు. అయినా ఆయనపై ఏ ఒక్కరు కామెంట్ చేయలేదు. ఎందుకంటే జిల్లాలో ఏ మూలన చూసినా ఆయన చేసిన అభివృద్ధి ఫలాలు మన కళ్ళకు కనిపిస్తాయి. తెలుగు దేశంలో పుట్టినా.. టీఆర్ఎస్ లో చేరినా ఇటీవల కాంగ్రెస్‌లోకి వెళ్లినా ఆయన మలినం అంటని నేతగానే కీర్తి గడించారు. అందుకే గడిచిన నాలుగు దశాబ్దాలుగా ఆయన ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చెక్కు చెదరకుండా మనగలుగుతున్నారు. అలాగే రాష్ట్ర మంత్రివర్గంలో మరో కీలక నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఆయన రాజకీయ అరంగేట్రం చేసి పదేళ్లే అయినప్పటికీ జిల్లాలో తనకంటూ ఒక మార్క్ వేసుకున్నారు. తన ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా జిల్లా ప్రజానీకాన్ని సైతం ఆహ్వానించిన గొప్ప మనస్తత్వం ఆయనది. ఓ పర్యాయం ఎంపీగా కొనసాగి తానేంటో నిరూపించుకున్నారు. మరో ఐదేళ్ల పాటు పదవి లేకపోయినా తన పరివారాన్ని కాపాడుకున్నాడు. చేతికి వెముకే లేనట్లు అడిగిన వారికల్లా సాయం చేశారు. ఖమ్మంలో పని చేసిన ఎంపీలు అనగానే ఇప్పటికీ టక్కున గుర్తొచ్చేది ఆయన పేరే. సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కే సవాల్ చేసి ఇప్పుడు కాంగ్రెస్ మంత్రివర్గంలో కొలువై ఉన్నారు. పొంగులేటి పార్టీ మారినా అందులో ఓ అర్థం, పరమార్థం దాగి ఉన్నాయి. వీళ్ళు ఇప్పుడు తమ అనుయాయులకు ఖమ్మం ఎంపీ టిక్కెట్ ఆశించడంలో తప్పేమీ లేదు.





## గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీకి నిధులివ్వండి

### సీఎం రేవంత్‌రెడ్డికి స్వామిగౌడ్ వినతి

**హైదరాబాద్ (జనం సాక్షి) :**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లీ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, మాజీ తెలంగాణ శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్, టీఎన్జీ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లీ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్), టీఎన్జీఎస్ యూనియన్, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీకి ప్రత్యేకంగా 20 కోట్లు మంజూరు చేయాలని, హౌసింగ్ సొసైటీ రెండో ఫేస్ రిజిస్ట్రేషన్ అనుమతి ఇవ్వాలని స్వామి గౌడ్ ముఖ్యమంత్రిని విన్నవించుకున్నారు. సానుకూలంగా స్పందించి, అతి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని ముఖ్యమంత్రి తెలియజేశారు.



## ఉర్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని షాషాబ్ గుట్టలో గల "సయ్యద్ మర్దాన్ అలిషా రహెమతుల్లా అలే దర్గా" ఉర్సులో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చాదర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్నాబ్ అబ్దుల్ రజాక్ షా ఖాద్రీ సాబ్, మోయిన్ అలి, సిరాజ్ ఖాద్రీ, ఆజ్మత్ అలి, జహీర్, మరియు అవేజ్ ముజీబ్, అఫ్రోషా ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలి

### కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :**

కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు అధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు, మేకల పెంపకంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రైతులకు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న మాట్లాడుతూ మాంసానికి అధిక డిమాండ్ ఉంది. కాబట్టి రైతు సోదరులు గొర్రెల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వారు అమలు చేస్తున్నటువంటి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కింద లోన్ సౌకర్యం ఉంది. రైతులు దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గొర్రెలు పెంపకం నుంచి లాభాలను పొందాలంటే రైతులు ముఖ్యంగా గొర్రె పిల్లలను పెంచే పద్ధతిలో మొదట అవగాహన కలిగి ఉండాలి ఎందుకని అంటే గొర్రె పిల్లలు మనకు భవిష్యత్తులో మంద పెరగడానికి ఉపయోగపడతాయి. అదేవిధంగా ఎక్కువ మొత్తంలో గొర్రెలను పెంచుకునేవారు నాణ్యమైనటువంటి పశుగ్రాసాలైనా హెడ్జ్ లూసర్న్ మరియు స్వీట్ పొటాటో అదేవిధంగా హైబ్రిడ్ నేపియం రకాలను పెంచుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి రైతులకు సర్టిఫికెట్స్ అందజేశారు. శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ సాయికిరణ్ జీవాల ఎంపికలో పాటించవలసిన జాగ్రత్తలు, జీవాల పోషణలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, జీవాలకు మేతగా ఎటువంటి పశుగ్రాసాలు అనువైనవి మరియు వాటి గృహ వసతి గురించి రైతులకు తెలియజేశారు. డాక్టర్ శశాంక్ జీవాలలో వచ్చే రోగాలు వాటి లక్షణాలు నివారణ, చికిత్స గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ జ్యోతి, డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ రాజు, డాక్టర్ గణేష్ పాల్గొన్నారు.




## తెలంగాణ ఇండస్ట్రీ ఆఫ్ ఫోక్స్ మొదటి వార్షికోత్సవం వేడుకలు



**రామగిరి (జనం సాక్షి):**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్లచర్ల గ్రామంలో ఐటిఎఫ్ పెద్దపల్లి శాఖ సభ్యులు మేకల మారుతి యాదవ్ అధ్వర్యంలో తెలంగాణ ఇండస్ట్రీ ఆఫ్ ఫోక్స్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. జానపద పాటల గొప్పతనాన్ని యూట్యూబ్ ద్వారా ప్రపంచానికి తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాకారుల కళా ప్రతిభను బయటకు తీస్తూ ఎంతోమందికి అవకాశాలను కల్పిస్తూ జీవనోపాధిగా మారిన యూట్యూబ్ ను గౌరవిస్తూ తెలంగాణలోని యూట్యూబ్ జానపద కళాకారులు అందరు కలిసి ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ అనే సంస్థను వేములవాడలో ప్రారంభించడం జరిగింది. త్వరలోనే సభ్యత కార్యక్రమాన్ని మొదలుపెట్టి జిల్లా వారిగా కమిటీలు వేసి మరింత మందికి చేరువయ్యేలా చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో యూట్యూబ్ ద్వారా తమ ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పే అవకాశాన్ని గ్రామాల్లో ఉండే కళాకారులు వినియోగించుకోవాలని కోరారు, భవిష్యత్తులో ఐటి ఎఫ్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్మురి శ్రీనివాస్, కల్వచర్ల మాజీ సర్పంచ్ గంట పద్మ, లైన్స్ క్లబ్ డైరెక్టర్ ఫోక్ యాక్టర్ డాక్టర్ శరణ్య,సీనియర్ కళాకారులు రచయిత రాజేశం, యూట్యూబ్ యాక్టర్స్ గొల్లపల్లి అభిలాష్, రాము, మద్ది రాజ్ కుమార్, అనవేన కుమార్, మామిడి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కొరకే ఆర్టీసీ బస్సుల్లో సీసీ కెమెరాలు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (జనం సాక్షి).**

మహిళల భద్రత కోసం ఆర్టీసీ బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అన్నారు. సోమవారము వేములవాడ బస్టాండ్ ఆవరణలో బస్సులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఏర్పాటును, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడలోని రెండు డిపోలో మొదటి, రెండో దఫాలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో అన్ని బస్సులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడంతో మహిళల రద్దీ పెరిగిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఆకతాయిల నుండి మహిళల రక్షణ కల్పించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేములవాడ బస్ డిపోకు నూతనంగా 9 బస్సులు మంజూరయ్యయని త్వరలో అవి డిపోకు చేరుకుంటాయన్నారు.



అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు డిపోల్లో 131 బస్సులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వేములవాడలో భక్తుల రద్దీ అధికంగా ఉన్న క్రమంలో అదనపు పోలీసులను కూడా వేములవాడలో డ్యూటీ వేయడం జరిగిందన్నారు. పట్టణంలోని పలు చోట్ల ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ఇప్పుడే ప్రభుత్వ విప్ తో మాట్లాడడం జరిగిందని, అతి త్వరలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డిపో మేనేజర్ మురళీకృష్ణ, ఏఎస్పి చంద్రయ్య, డిఎస్పి నాగేంద్ర చారి, పట్టణ సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

## మోడీ పాలనంతా రాజ్యాంగ హక్కులను హరించడమే..

- మోడీ హఠావ్ - దేశ్ బచావో నినాదంతో దేశమంతటా ప్రచారం నిర్వహిస్తాం
- ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్


**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (జనం సాక్షి) :**

మోడీ పాలనంతగా రాజ్యాంగ హక్కులను హరించడమేనని, మోడీ హఠావ్ – దేశ్ బచావో నినాదంతో దేశమంతటా ప్రచారం నిర్వహిస్తామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం హిమాయత్‌నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య నేతగా హాజరైన ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ మాట్లాడుతూ... యువతరం దేశానికి ఇంధనం, ప్రగతికి రథచక్రం లాంటిదన్నారు. చరిత్రలో ఏ మార్పు సంభవించినా అది ఉరకలెత్తే యువతవల్లే సాధ్యమని వారన్నారు. అలాంటి యువశక్తి నిర్వీర్యమౌతున్నదన్నదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 16 శాతం నిరుద్యోగం పెరిగిందని వారు ధ్వజమెత్తారు. యువతలో సామర్థ్యం ఉన్నప్పటికీ చదువుకు తగ్గ ఉద్యోగాలులేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. పెద్ద పెద్ద ప్యాకేజీల గురించి ఊదరగొడుతున్నా, నిజానికి అలాంటి వేతనాలు పొందుతున్నవారి సంఖ్య మూడు శాతానికి మించిలేదన్నారు. నిరుద్యోగ యువత రోజురోజుకు పెరుగుతోందని, ఉపాధి కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. కేంద్ర బి.జె.పి. ప్రభుత్వం యువతకు తీరని ద్రోహం చేసింది. మోదీ చెప్పిన సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్రలు సంయుక్తంగా దేశ ప్రధాని మోదీ విదేశాల్లోని నల్ల కుబేరుల నల్లధనం బయటకు తీసుకురాకపోగా, దేశ సంపదను, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయాలు, సైనిక్ స్కూల్స్ వంటి హామీలు అమలు కాలేదన్నారు. విభజన హామీల అమలుకు దిక్కేలేదు. కనీసం వీటినైనా నిర్మించి ఉంటే ఈపాటికి వేలాది మందికి ఉపాధి లభించి ఉండేది. ఉద్యోగాల గురించి అడిగితే బజ్జీలు, పకోడీలు అమ్ముకోండని అమిత్ షా యువతను హేళన చేస్తూ ఉచిత సలహాలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల హామీలను, రాజకీయ పార్టీల ప్రచారాలలోని వాస్తవాలను యువత అవగతం చేసుకోవాలని అన్నారు. 8 దశాబ్దాల స్వాతంత్ర్యంలో కేంద్ర ప్రభుత్వం యువత శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేశాయన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందని నేషనల్ సర్వే ఆర్గనైజేషన్లు లెక్కలు చెబుతున్నాయి. సి.ఎం.ఇ.ఇ చెబుతున్న లెక్కల ప్రకారం 5 కోట్లమందికి తక్షణమే ఉపాధి కల్పించాలన్నారు. అయినా నరమేధం మరిగిన నరేంద్ర మోడీ ప్రభుత్వంకు ఏమాత్రం నిరుద్యోగుల ఘోష చెవికెక్కడం లేదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు,రామకృష్ణ, మహేందర్, శ్రీమాన్, యుగంధర్ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లంకి మహేష్, ఉపేందర్, మహేష్, శ్రీనాథ్ రెడ్డి, రవి, శ్రీనివాస్, సుధీర్,రవి కుమార్, నయీమ్‌లతో పాటు 40మంది కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.




## వాసవి సేవా కేంద్రం ఆధ్వర్యంలో వృద్ధులకు పింఛన్ పంపిణీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (జనం సాక్షి) :**



హైదరాబాద్, ఖైరతాబాద్ నందు గల వాసవి సేవా కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి నెల వృద్ధులకు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్-ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, అంతర్జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని, వారి చేతుల మీదుగా పేద వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రతినెల 5న జరుగుతుంది. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది వృద్ధులకు పింఛన్ ఇస్తున్నారు. కార్యక్రమానికి హాజరై వృద్ధులకు 1200 రూపాయల పింఛన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ వాసవి సేవాకేంద్రం ప్రెసిడెంట్ రమేష్, కొండ్లే మల్లికార్జున్, జ్ఞాన చందర్ జనరల్ సెక్రెటరీ, ట్రెసరర్ నరేందర్ గుప్త, ఉప్పల రాజేశ్వర్ గుప్త వాసవి సేవా కేంద్రం కమిటీ సభ్యులు ప్రభాకర్ గుప్తా, సదనందు గుప్త, వనం యాదయ్య, రవీందర్ గుప్తా, సాంబయ్య, సభ్యులు, ట్రస్ట్ మేనేజ్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ లేని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టల్స్

**భువనగిరి (జనం సాక్షి)**

భువనగిరి హాస్టల్ లో 10వ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు భవ్య, వైష్ణవి ఆత్మహత్యపై అనుమానాలకు దారి తిస్తున్న తీరు పై బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి స్పందించారు. హాస్టల్ వార్డెన్ చెపుతున్న కారణాలు, విద్యార్థినుల తల్లితండ్రులు చెప్పే కారణాలు ఎక్కడ నమ్మశక్యంగా లేవు,విద్యార్థినుల వంటిపై ఉన్న గాయాలను చుస్తే అనుమానం కల్గడం, ఆ విద్యార్థినులది హత్యనా? ఆత్మహత్యనా? అనే అనుమానం కల్గుతుంది. కాబట్టి వెంటనే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ జరిపించి, వాళ్ళ చావుకి కారణం అయిన వారి పట్ల కఠినంగా చర్యలు తీసుకొని విద్యార్థినుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని చేయడం జరిగింది. లేని పక్షంలో మృతి చెందిన విద్యార్థినుల కుటుంబాల తరపున న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం అని, ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టల్స్‌కి రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు అని ప్రశ్నించారు.






## సీఎంగా ఉండి వ్యక్తిగత దూషణలు తగవు

### గుర్రాల నాగరాజు బీఆర్ఎస్ సౌత్ ఆఫ్రికా అధ్యక్షులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (జనం సాక్షి) :**

రాజకీయాలలో పక్షం, ప్రతిపక్షం మాటలు అనుకోవడం సహజం. గుర్రాల నాగరాజు బీఆర్ఎస్ సౌత్ ఆఫ్రికా అధ్యక్షులు మాట్లాడుతూ సీఎంలాంటి ఉన్నత పదవిలో ఉంటూ వ్యక్తిగతంగా దూషణలు చేయడం తగదు అన్నారు. ప్రస్తుత యువతరం రాజకీయ నాయకులను, వారి నడవడికను, మాట్లాడే మాట్లలను పరిశిలాన చేస్తూ వుంటారు. రాజకీయాలు చేస్తూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తూ మన్నన పొందాలి అంతే గని అదే పనిగా గల్లీ నాయకులూ మాట్లాడే విధంగా దిగజారొద్దని అన్నారు. గుర్రాల నాగరాజు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. ఉద్యమనేత, పదేండ్లపాటు రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన వ్యక్తి, సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న నేతపై నోటికొచ్చినట్టు మాట్లాడటం మంచిది కాదు అన్నారు ! ప్రజలకు ఉపోయోగ పడే పనులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు కేవలం స్పీడ్‌బ్రేకర్ లాంటివని ఢిల్లీలో తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడాలంటే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించాలని అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
06 ఫిబ్రవరి 2024

# జీవవ వైవిధ్యానికి పాతర పెడుతున్న తెలంగాణ

వికారాబాద్ జిల్లాలో దామగుండలో నేవీ రాడార్ స్టేషన్ ను నిర్మిస్తే తెలంగాణ జీవవైవిధ్యం ప్రమాదంలో పడుతుంది అని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తూ, ఆందోళన వ్యక్తం చేస్తున్న సందర్భంలో తెలంగాణలో కాంగ్రెస్ నూతన ప్రభుత్వం కళ్ళు తెరిచి వాస్తవాలు తెలుసుకోవాలి.

తెలంగాణ రాష్ట్రంలో అనంతగిరి, ఆదిలాబాద్, నల్లమలలో మాత్రమే జీవవైవిధ్యం సుసంపన్నంగా ఉన్నదని అక్కడ రాడారు స్టేషన్ కోసం 2,900 ఎకరాల అడవిని ధ్వంసం చేస్తే, మూసీ నది ఉనికికే ముప్పవాటిల్లుతుందని పర్యవరణ శాస్త్ర వేత్తలు హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దుచేయాలి. విజ్ఞతతో మూసీ నది పుట్టిన అనంతగిరి అడవులను పరిరక్షించాలి. ఇప్పటికే ఫార్మా, డిస్టలరీ, టెక్స్ టైల్ పరిశ్రమల వల్ల ముసినది విపరీతంగా కలుషిత మైంది. రాడారు ఏర్పాటుకు దేశంలో 12 ప్రాంతాలను పరిశీలించాలని ప్రతిపాదనలు ఉన్నాయి. అలాంటప్పుడు వాటిని అన్నింటిని వదిలేసి దామగుండంలోనే పర్యావరణాన్ని దెబ్బతీయటం సరికాదు.

గత చరిత్ర : ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు. దామగుండంలో నేవీ ప్రతిపాదించిన రాడార్ స్టేషన్ నిర్మాణం చేయాలని 2010లోనే కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు వచ్చాయి. గత 14 ఏళ్ళలో టెక్నాలజీలో ఎన్నో నూతన మార్పులు చోటు చేసుకున్నాయి. కనుక కాలం చెల్లిన నాటి సాంకేతిక పరికరాల కోసం ఇంత విస్తారమైన అటవీ భూములను కేంద్రానికి అప్పగించటం సరైనది కాదు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం తలపెట్టిన పర్యావరణానికిహాని కలిగించే 'ఫార్మాసిటీ' నిర్మాణాన్ని ఆందోళనలతో అడ్డుకుంది. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక.. మాటతప్పి ,పేరు మార్చి అమలు చేస్తుంది. ఈ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ఈ ద్వంధ విధానాలను ,రెండు నాలుకల ధోరణిని ప్రజలు,పర్యావరణ వేత్తలు,మీడియా వర్గాలు విమర్శిస్తున్నాయి.ఈనూతన ప్రభుత్వ నిర్ణయాలను వారు వెయ్యి కళ్ళతో నిఘా వేసి పరిశీలిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చీరాగానే, వెంటనే అనేక శ్వేత పత్రాలు విడుదల చేసింది.ఇప్పుడు అదే తరహాలో 'దామగుండం' పైన శ్వేతపత్రం విడుదల చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

డబ్బు కోసం ప్రజల భవిష్యత్తును బలి పెడతారా?

నేవీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే రూ.130 కోట్ల కోసం తెలంగాణ ప్రజల భవిష్యత్తును ధ్వంసం చేయటం న్యాయం కాదు.



ఈ సమస్య కేవలం 2900 ఎకరాల భూమికి సంబంధించిన విషయం మాత్రమే కాదు. అక్కడి గాలి, నీరు, జీవవైద్యం, ఇలా అనేక అంశాలు దీనిలో ఇమిడి ఉన్నాయి.కేవలం రూ.130 కోట్ల కోసం లక్షలాది చెట్లను నరికివేయడం వల్ల జంట జలాశయాలకు వరదల ముప్పు పొంచి ఉన్నదని ఒక వైపు పర్యావరణ శాస్త్ర వేత్తలు ఆందోళనతో హెచ్చరికలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం సరైంది కాదు. మరొకవైపు 'మూసీ నది పునరుజ్జీవం' గురించి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ...మరొక వైపు అదే 'మూసీ నది' జన్మ స్థానాన్ని ప్రమాదంలో పడవేయటం ఏమిటని పర్యావరణ వేత్తలు ప్రశ్నిస్తున్నారు.ఒక నదిని పునరుద్ధరించటం అంటే కొన్ని కిలోమీటర్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కాదని, నదీ పుట్టిన స్థానం నుంచి సముద్రంలో కలిసే ప్రాంతం వరకు దృష్టి పెట్టాల్సి ఉంటుందని శాస్త్ర వేత్తలు చెపుతున్నారు. అలాగే 'నదిని పునరుద్ధరించడం అంటే, కేవలం సుందరమైన పార్కులు నిర్మించడం మాత్రమే కాదు. స్వచ్ఛమైన నీరు, చేపలు, ఇతర జంతువులతో జల జీవ వైవిధ్యాన్ని కాపాడటం అని శాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఇదే ప్రభుత్వ పెద్దలు అటవీ భూముల అప్పగింతకు సంతకాలు చేసిన చేత్తోనే శుక్రవారం ' చిత్తడి నేలల దినాన్ని' నిర్వహించటం ఆశ్చర్యంగానూ, హస్యాస్పందంగానూ ఉంది. ఈ పొంతన లేని ద్వంధ ప్రమాణాలు అనుసరించటం రాష్ట్ర ప్రభుత జ్ఞన శూన్యతను లోకానికి చాటి చెప్పడమే అవుతుంది. అలాగే,కేంద్ర ప్రభుత్వం ఒడిశాలో ఒకవైపు 'సహజ జలపాతాల అభివృద్ధి'కి 350 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ప్రకటిస్తూ... అదే సమయంలో నదులు పుట్టిన దామగుండంలో అడవులను నరికి వేయటం ఏమిటి? మూర్ఖత్వం కాకపోతే. అలాగే ఒక వైపు గంగా, యమునా నదులు పుట్టిన ప్రాంతాల్లో పూజలు చేసి, పాపాలు కడుక్కుంటున్నప్పుడు... 'మూసినది పుట్టిన ప్రాంతాన్ని ఎందుకు పట్టించుకోవడంలేదని ? ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్. పురుషోత్తం రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే గంగానది పుట్టిన ప్రాంతం చుట్టూ 150 కిలోమీటర్ల వరకు 'ఎకో సెన్సిటీవ్ జోన్ గా ప్రకటించి,అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదని, అలాగే మన రాష్ట్రం కూడా అదే విధానాన్ని అనుసరించాలని ఆయన విలువైన సూచన చేశారు.

కాంగ్రెస్ 'పార్టీ పర్యావరణ పరిరక్షణ కమిటీని'(ఈపీఏ)ని ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. కానీ తీరా అధికారంలోకి వచ్చాక పర్యావరణాన్ని విధ్వంసం చేసే ఒప్పందాలపై సంతకాలు చేసిందని ఆయన విమర్శించారు.వెంటనే (ఈపీఏ)ను రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేయాలని, దామగుండం భూములను ఎందుకు నేవీకి అప్పగిస్తున్నారో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో జీవవైవిధ్యం' ఉన్న అరుదైన అడవులను మనం కాపాడు కోవాలి. అలాగే వెంటనే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ పర్యావరణ వేత్తలతో చర్చించి రాష్ట్ర ప్రజలకు మేలు చేసే చర్యలు చేపట్టడం అత్యవసరం. అవసరం ఐతే ఈ విషయంలో ప్రజలు, ప్రజా సంఘాలు అప్రమత్తమై ఐక్యంగా ఉద్యమించాలి.అలాగే చట్టపరంగా కోర్టులను సకాలంలో ఆశ్రయించక తప్పదు.

■ డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

# అధికారం ఉంటేనే నీ వెంట!



అధికారం ఉంటేనే నీ వెంట, లేకుంటే అధికారం ఉన్న వారి వెంట!అంతే, పవర్ పాలిటిక్స్ అలాగే ఉంటాయి. ప్రధానంగా పవర్ కోసమే జీవించే, వెంపర్లాడే పార్టీ ల పరిస్థితి ఎలా ఉంటుందో మనకు తెలంగాణ లోని బిఆర్ఎస్ ను చూస్తే స్పష్టం అవుతుంది. అధికారం పర్మనెంట్, తాము తప్ప తెలంగాణను ఎవరు పరిపాలించలేరు, పరిపాలన తమకు పేటెంట్ అనే విధంగా బిఆర్ఎస్ అధినేత అనుకున్నాడు! ఆయనకే సీఎం అయ్యే యోగ్యత ఉందని, అనుకున్నారు. అదికాస్త మొన్నటి ఎన్నికల్లో బెడిసి కొట్టింది. కాంగ్రెస్ పార్టీ ని రాష్ట్రంలో లేకుండా చేయాలని, ఆ పార్టీ మెజారిటీ సభ్యులను బిఆర్ఎస్ లో చేర్చుకుని, ప్రతి పక్ష హోదాను కూడ లాక్కున్న మాజీ సీఎం కెసిఆర్ కు మొన్నటి ఎన్నికల్లో ఓటర్లు, ఆ పార్టీ ని ఓడించి కర్రు కాల్చి వాత పెట్టారు. తెలంగాణ ప్రజలను తక్కువ అంచనా వేసి తప్పు చేశారు. ఆత్మ గౌరవం ముందు తల వంచక తప్పలేదు! ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నేత్రుత్వం లోని కాంగ్రెస్ పాలన లో ప్రజలకు లభిస్తున్న గౌరవం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది. జయ జయ హె తెలంగాణ రాష్ట్ర అధికార గీతంగా క్యాబినెట్ ఆమోదం పొందడం, త్వరలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేయడం, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు దిశన ప్రభుత్వం ముందుకు వెళ్లడం, ఇదే సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ బలహీన పడి పోతున్న దిశన పయనించడం, ఎమ్మెల్యే లు, ఎంపీ లు కాంగ్రెస్ లో చేరడానికి ఆసక్తి చూయించడం, లాంటి వి ఇప్పుడు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పరిస్థితి ఏమి అవుతుందో కూడ అంతు చిక్కని పరిస్థితి ఉన్నది, అంటే అతిషయోక్తి కాదు! మాజీ మంత్రి కేటీఆర్ అయినా గులాబీ బాస్ మాజీ సీఎం కేసీఆర్ అయినా పార్టీని కాపాడుకునే పరిస్థితి కనిపించడం లేదు!అధికారంలో ఉన్నప్పుడు వారి అహంకారం, తానాషాహీ గిరి, పార్టీలోని ఇతర నేతల పట్ల చులకన భావం ఫలితమే ఇప్పుడు వారికి ఒక శాపం అయిపోయింది. అసలుకే నిర్మాణం లేని పార్టీ, అధికారం కోల్పోయింది! చిత్రం ఏమంటే ఓటమి చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల వెంట పట్టుమని పదిమంది తిరగడం లేదు! పవర్లో ఉన్నపుడు కిటకిటలాడిన వారి ఇండ్లు, ఆఫీస్‌ల వద్ద నిర్మానుష్య వాతావరణం నెలకొని కనిపిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లలో ఫోటోలు మారిపోయాయి. గెలిచినోళ్ల ఫోటోలు వచ్చాయి. మాజీ సీఎం కెసిఆర్ ఫోటోల స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు వచ్చి చేరాయి. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు అటు ఉన్న కాంట్రాక్టర్లు, ప్రముఖులు, రాజకీయ నేతలు ఇప్పుడు గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, మంత్రుల వెంట కనిపిస్తున్నారు. అందుకే అన్నారు, పాలిటిక్స్ ఈస్ ది స్కాండ్రల్స్ గేమ్ అని!సీఎం రేవంత్ రెడ్డిజీ ఛాంపియన్స్ అఫ్ ది స్కాండ్రల్స్ తో జర పైలంగా ఉంటే మంచిది! ఆయా నియోజకవర్గంలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడ జర పైలం!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# మనం మరిచిన మరో గాంధీ ఖాన్ అబుల్ గఫార్ ఖాన



రెండు శతాబ్దాల బ్రిటిష్ వారి వలస పాలన నుండి భారతదేశాన్ని విముక్తి పరుచుటకై పోరాటం చేసిన ఎందరో మహనీయులు అఖండ భారతావనిలో కులంతో మతంతో ప్రాంతంతో పని లేకుండా యావత్ భారతశ స్వతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుడు ఖాన్ అబుల్ గఫర్ ఖాన్. అంతర్యుద్ధాల భూమిలో పుట్టి బుదిడిల అహింసను అనుసరించి గాంధీజీ సత్యాగ్రహ బాటలో ప్రయాణించిన మహనీయుడు మన గఫార్ ఖాన్. దేవుడి సేవకులను సృష్టించి, పార్టీ అధ్యక్ష పదవిని త్యజించి, ప్రజాసేవయే పరమార్ధంగా భావించి, ఐక్య భారత కోసం ఆంగ్లేయులను ఎదిరించిన భారతదేశ రెండవ గాంధీ, ఖాన్ అబుల్ గఫర్ ఖాన్. తమను పాకిస్తాన్లో కలుపుతుంటే తోడేళ్లకు మమ్మను వదిలేస్తున్నారు అంటూ ఆవేదన చెందిన వ్యక్తి ఆయన కన్నుమూసిన రోజున దేశాల మధ్య యుద్ధం ఆగిపోయింది సరిహద్దులు చెరిగిపోయాయి.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఖుదాయ్ ఖిద్మత్‌గార్ అని కూడా పిలుస్తారు, బ్రిటిష్ పాలన నుండి భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ప్రముఖ నాయకుడు. 1890 ఫిబ్రవరి 6న ఉస్మాన్ జాయీ పెషావర్ వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో జన్మించిన ఖాన్, గాంధీజీ అహింసాత్మక పోరాటాలకు ప్రేరణ పొంది, భారత జాతీయ కాంగ్రెస్ లో చేరారు. 1915- 1918 మధ్య 500 గ్రామాలను పర్యటించి విద్యా సామాజిక ఆవశ్యకతను తెలియజేశారు. 1929 లో ఖుదాయ్ ఖిద్మత్‌గార్ (దేవుని సేవకులు) అనే సంస్థను స్థాపించారు. ఈ సంస్థ హింసాత్మకతకు వ్యతిరేకంగా పోరాడటానికి మరియు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేయడానికి పనిచేసింది. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఖాన్ అరెస్ట్ అయ్యారు. అయినప్పటికీ దేశానికి స్వతంత్రం వచ్చేంతవరకు తన పోరాటం ఆగలేదు.1942 లో భారతదేశం విడిచిపెట్టండి ఉద్యమంలో పాల్గొన్నందుకు మళ్లీ అరెస్ట్ అయ్యారు. 1947 లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఖాన్ పాకిస్తాన్ లో ఉండి, పాకిస్తాన్ లో ప్రజాస్వామ్యం స్థాపన కోసం పోరాటం చేశారు.గఫార్ ఖాన్ సిద్ధాంతాలు. ఖాన్ హింసాత్మకతకు వ్యతిరేకంగా అహింసాత్మక పోరాటాలకు బలమైన మద్దతు ఇచ్చారు. ఖాన్ సామాజిక న్యాయం మరియుసమానత్వం కోసం పోరాటం చేశారు. ఖాన్ మత సామరస్యాన్ని బలంగా నమ్మిన వ్యక్తి.ఖాన్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన నాయకుడు.ఖాన్ హింసాత్మకతకు వ్యతిరేకంగా మరియు అహింసాత్మక పోరాటాలకు ఒక మార్గదర్శకుడుఖాన్ సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాటం చేసిన యోధుడు. ఖాన్ 1988లో పాకిస్తాన్‌లో మరణించారు.ఖాన్ భారతదేశం మరియు పాకిస్తాన్ లో ఒక గౌరవనీయ నాయకుడు.ఖాన్ యొక్క జీవితం మరియు సిద్ధాంతాలు ఈ రోజు కూడా ప్రజలకు స్ఫూర్తినిస్తాయి. అఖండ భారతను ప్రేమించిన నాయకుడు దేశ విభజనను వ్యతిరేకించి ఎర్ర చొక్కాల ఉద్యమాన్ని ప్రారంభించిన ప్రముఖుడు జాతీయవాది భారతరత్న పొందిన మొదటి భారతేతరుడు. గాంధీ నెహ్రూ లకు అత్యంత ప్రీతిపాత్రుడు సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జీవితము ఎందరికో ఆదర్శప్రాయం.

**"చరిత్రలో ఈరోజు ఫిబ్రవరి 6 కాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జయంతి సందర్భంగా"**



కవి సాహితీ విశ్లేషకులు
పూసపాటి వేదాద్రి
9912197694

# మేధావుల మదిలో ఇస్లాం

ఇస్లాం ఓ కారుణ్య ఛాయ, దైవం పంపిన అనుగ్రహాల ఊట. ఈ నీడలో కోట్లాదిమంది సేద తీరారు. దాని కరుణామృతాన్ని గ్రోలారు. నిజానికి ఇస్లాం అనేది ఒక మతం కాదు. ముహమ్మద్ (స) కేవలం ముస్లింల ప్రవక్త కాదు. సర్వమానవులను సన్మార్గం వైపుకు మళ్ళించడానికి వచ్చిన అంతిమ దైవ ప్రవక్త. పవిత్ర ఖుర్ఆన్ సర్వమానవులకు హితోపదేశం గరపటానికి వచ్చిన అంతిమ దైవ గ్రంథం.ముస్లిం అంటే ఒక జాతి పేరో, మతం పేరోకాదు. ముస్లిం అనే అరబ్బీ పదానికి 'దైవ విధేయుడు' అని అర్థం వస్తుంది. అంటే ఈ సృష్టిలో దైవానికి లొంగి దైవాజ్ఞను అనుసరించే సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, మనుషులు అందరూ ముస్లింలే. ఇస్లాం మనుషుల్ని జాతి పేరుతోనో, మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో, లింగం పేరుతోనో విభజించదు. మానవులంతా పరస్పరం సోదరులేనన్న విశ్వమానవ సౌభ్రాతృత్వ ప్రేమను బోధిస్తుంది. నిజమైన ముస్లిం సర్వమానవుల్ని ప్రేమిస్తాడు. ద్వేషాన్ని ప్రేమతో జయించమనే ప్రవక్త(స) బోధను అనుసరిస్తాడు. దైవ ప్రవక్త ముహమ్మద్(స) వ్యక్తిగతంగా తనపై జరిగిన హింసను చిరునవ్వుతో భరించారు. తన ప్రియతమ బాబాయినిచంపి ఆయన కాలేయాన్ని నమిలిన వారిని సైతం తనకు దొరికినపుడు క్షమించారు.ఇదే బాటను అనుసరిస్తూ ఆయన (స) అనుయాయులు అరేబియా మండుటెండల్లో మలమల మాడ్చబడ్డారు. కొరడాలతో కొట్టించుకున్నారు. ఇనుప రంపాలతో కోయించుకో బడ్డారు. తమభార్యా బిడ్డల్ని, సిరిసంపదల్ని, చివరికి తమ ప్రాణాల్ని సైతం ఇస్లాంకోసం తృణప్రాయంగా అర్పించారు. వీరి మహత్తర త్యాగాలతో ఇస్లాం నేల నాలుగుచెరుగులా వ్యాపించింది. అనేక రాజ్యాలు, సైనిక బలగాలు ముస్లింలపై దాడులు చేసి లక్షల మందిని హతమార్చగలిగాయి కానీ ఇస్లాంలో వున్న అపూర్వమైన ప్రేమైక శక్తి ముందు ఓడిపోయి ఇస్లామియా రాజ్యాలుగా మారిపోయాయి. ఇంతటి మహత్తర శక్తిగల ఇస్లాం అనేకమందిమేధావుల హృదయాల్ని జయించింది. తాము ఏ మతానికి చెందిన వారైనా ఇస్లాంపై తమకున్న అభిమానాన్ని, మమకారాన్ని పలు సందర్భాలలో వారు ప్రకటించుకున్నారు. ఇందులో పాలకులు, చరిత్రకారులు, సిద్ధాంతకర్తలు, కవులు, రచయితలు, వైజ్ఞానిక వేత్తలు ఇలా అన్ని రంగాలకు చెందిన మేధావులున్నారు. వీరిలో మచ్చుకు కొందరి అభిప్రాయాలను తెలుసుకుందాం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మేధావి జార్జిబెర్నార్డ్ షా ఇస్లాంను గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలు ఇలా..



కవి కరీముల్లా సామాజిక వ్యాసం

"నేను ఎల్లప్పుడు ముహమ్మద్ (స) ధర్మాన్ని దాని అద్భుత సచేతన చైతన్యం దృష్ట్యా అత్యున్నతంగా గౌరవిస్తాను. మారుతున్న జీవన స్థితిగతులను తనలో ఇముడ్చుకునే సామర్థ్యం కల ఏకైక ధర్మంగా అది మాత్రమే కనబడింది. ఇస్లాంకున్న ఈ గుణం దానిని అన్ని కాలాలకు అన్వయించేదిగా తయారు చేసింది. నేను ముహమ్మద్(స) గురించి అధ్యయనం చేశాను. ఆయనో అద్భుతం. నా దృష్టిలో ఆయన క్రీస్తు విరోధి ఎంత మాత్రమూ కాదు. ముహమ్మద్ (స) ను మానవాళి రక్షకుడు అని పిలవక తప్పదు. ఆయన బోధించిన ధర్మం గురించి నేను జోస్యం చెప్పాను. ఏ విధంగానైతే ఇస్లాం నేడు యూరప్కు అర్థమౌతూవుందో అదే విధంగా రేపు యూరప్కు స్వీకార యోగ్యమౌతుంది."

**-ది జెన్యూన్ ఇస్లాం, సంచిక 8, 1వ సంపుటి 1936.**

భారతదేశ స్వాతంత్ర్యానికై ఎన్నో మహత్తర త్యాగాలు చేసిన మన జాతి పిత గాంధీజీ సైతం ఇస్లాంను గురించి ఇలా వివరించారు. "నేడు లక్షలాది మానవుల హృదయాలను నిర్ద్వందంగా వశపర్చుకున్న ఆ ఉత్తమ ప్రవక్తను గురించి తెల్సుకోదలిచాను. జీవన రంగాన ఇస్లాంకు ఉన్నత స్థానం అందజేసింది కరవాలం కాదని నమ్ముతున్నాను. అది ప్రవక్తలోని ఖచ్చితమైన నిరాడంబరత, అనన్యమైన నిస్వార్థత, ఇచ్చిన మాటపై నిలబడే నిర్ద్వందమైన పట్టింపు, తన సన్నిహితులు, సహచరులపై ఆయన ప్రగాఢ ప్రేమభావం, నిర్భయత, కనబర్చిన అచంచలమైన దైవ విశ్వాసం, తన ధ్యేయం పట్ల కదలించినలవి కాని నిలకడ, నమ్మకం ఇవే వారిని ముందుకు తీసుకువెళ్ళింది. "ఒకసారి కాదు అనేక సార్లు నేను దివ్య ఖుర్ఆన్ చదివాను. సత్యము, అహింస పవిత్ర ఖుర్ఆన్లో బోధింపబడిందని తెల్సుకుని సంతోషంతో పరవశించి పోయాను."

**ఆధారం : యంగ్ ఇండియా 1924**

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఫ్రెంచి పాలకుడు నెపోలియన్ బోనా పార్టీ సైతం తన జీవితంలో తనని విశేషంగా ఆకర్షించిన ధర్మం ఇస్లాం అంటూ తన అభిప్రాయాన్ని తన జీవిత చరిత్రలో నిర్మొహమాటంగా ఇలా వ్యక్తీకరించారు. "అన్ని దేశాలలోని మేధావులు, విద్యావంతులు ఒకటిగా గుమికూడి దివ్య ఖుర్ఆన్లో నిర్వచించబడిన దాని కనుగుణంగా ఒకే విధమైన పరిపాలనా విధానాన్ని స్థాపించే కాలం ఎంతో దూరంలో లేదు. అది కనుచూపు మేరలోనే వుంది. దివ్యఖుర్ ఆన్లోని ప్రవచనాలు సత్య ప్రధానమైనవి. అవి మనిషి జీవితాన్ని సత్యపథంలో, ఉన్నత పథంలో నడిపించగలిగిన శక్తిని కలిగివున్నాయి. ఈ కారణం చేతనే దేవునిచే పంపబడినటువంటి దివ్య దూత అయిన ముహమ్మద్(స) ఔన్నత్యము, పవిత్ర గ్రంథమైన ఖుర్ఆన్ ఔన్నత్యము, అవి పొందుతున్న అపూర్వ స్థానం, గౌరవం ఎదుట నేను శిరస్సు వంచుతున్నాను."

**ఆధారం : హిస్టరీ ఆఫ్ నెపోలియన్ (పేజి నెం.218)**

ప్రసిద్ధిచెందిన చరిత్రకారుడైన ఎడ్వర్ట్ గిబ్బన్ తన పుస్తకంలో ఇలా వివరించారు. "ముహమ్మద్(స) జీవితం మనోన్నతంగా విజయవంతం కావడానికి ప్రభావం చూపింది. కేవలం నైతిక శక్తి మాత్రమే. అందులో కరవాలానికి ఎలాంటి పాత్రలేదు. సకల మతాలను కరవాల బలంతో అంతమొందించాలన్న విధిని, వినాశ కరమైన ఓ నమ్మకాన్ని ముస్లింలపై బలవంతంగా రుద్దారు. ఈ అజ్ఞానపు నింద, మోసపూరితమైన అపవాదు దివ్య ఖుర్ఆన్ ద్వారా, ముస్లిం విజేతల చరిత్ర ద్వారా, క్రైస్తవ ఆరాధకుల పట్ల వారు కనబరిచిన చట్టపరమైన, బహిరంగమైన సహనం ద్వారా ఖండించబడింది. ముహమ్మద్ (స) జీవితంలో ఎదురైన గొప్ప విషయం కేవలం నైతిక బలం ద్వారానే సాధ్యమైనది. కత్తి దెబ్బ ఒక్కటీ లేకుండా." "నేను దైవాన్ని నమ్ముతున్నాను. ముహమ్మద్(స)ను ఆయన ప్రవక్తగా విశ్వసిస్తున్నాను అన్నది అతి సాధారణమైన ఏకైక సూక్తి ఇస్లాం స్వీకరించడానికి బుద్ధి గ్రాహ్యమైన దైవ స్వరూపాన్ని సారూప్య విగ్రహం ద్వారా కించపర్చడమన్నది ఎన్నడూ జరుగదు. ప్రవక్తకు ఇచ్చే గౌరవాదరణలు ఉత్తమ మానవ ప్రమాణాలను ఎన్నడూ మించిపోలేదు. ఆయన జీవన విధానాలు, ఆయన అనుయాయుల కృతజ్ఞతా భావాన్ని హేతువును, ధర్మాన్ని ఎన్నడూ అతిక్రమించనివ్వలేదు. ఇదే ఇస్లాం గొప్పదనం".

**హిస్టరీ ఆఫ్ సారసిన్ అంపైర్, లండన్**

మనదేశానికి చెందిన ప్రముఖ కవయిత్రి సరోజిని నాయుడు ఇస్లాంను గురించి సవివరంగా వివరించారు. "న్యాయ భావన అన్నది ఇస్లాంలోని ఓ అత్యద్భుత ఆదర్శం. ఎందుకంటే నేను ఖుర్ఆన్ చదువుతున్నప్పుడు జీవితానికి సంబంధించిన గొప్ప సిద్ధాంతాలను కనుగొన్నాను. అవి కల్పితాలు కావు. నిత్య జీవితంలోని ఆచరణాత్మకమైన విలువలు, యావత్రపంచానికి పొసిగే విలువలు. ప్రజాస్వామ్యాన్ని ప్రబోధించి, ఆచరించి చూపిన ఏకైక ధర్మం ఇస్లాం. ఎందువల్లనంటే మస్జిదుల్లో నమాజ్ కై పిలుపు ఇచ్చినపుడు ఆరాధకులంతా ప్రోగయినప్పుడు ఇస్లాంప్రతిపాదించే ప్రజాస్వామ్యం ప్రతిదినం ఐదు పూటలా మూర్తీభవించి దర్శనమిస్తుంది.అక్కడ రాజు,రైతు పక్కపక్కనే కూర్చుని అల్లాహెూ అక్బర్ (దేవుడు గొప్పవాడు )అని పలుకుతారు. నేను పలుమార్లు ఇస్లాంలోని ఈ సమత్వం, ఏకత్వం మూలంగా ప్రభావితురాలినయ్యాను. ఇది మనిషిలోని అంతర్ ప్రేరణ ద్వారా సోదరభావాన్ని సృజిస్తుంది". **- ఐడియల్స్ ఆఫ్ ఇస్లాం,1918**


నేడు యూరప్లో ఇస్లాంపై దుష్ప్రచారం మీడియాలో ఒక పథకం ప్రకారం కొనసాగుతున్న దశలో ఓ సందర్భంలో బ్రిటీష్ యువరాజు ఛార్లెస్ అత్యంత ఆశ్చర్యకరమైన రీతిలో ఆక్స్ఫర్డ్ సెంటర్లో తన ప్రసంగంద్వారా మొత్తం బ్రిటీష్ ప్రజల్ని ఆశ్చర్యచకితుల్ని చేశారు. ఆ ప్రసంగంలోని కొంత భాగం ఏమంటే.. "మానవ జీవితానికి సంబంధించిన సమస్త రంగాలు సంక్షోభంలో పడికొట్టుకుంటున్న వర్తమాన దశలో ప్రపంచం యావత్తు నేడు ఇస్లాం వైపు చూడడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఇస్లాం భావజాలాన్ని పలక మీద అక్షరాల వలె సునాయాసంగా తుడిచి పెట్టగలమని భావించిన వారు ఘోరంగా విఫలమయ్యారు. వైఫల్యాన్ని అంగీకరించలేని వారు నిస్పృహతో నేడు ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సమాజం మీద హింసా దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైనం మనం పత్రికల్లో చూస్తున్నాం. ఇస్లామియా సంస్కృతిని, విజ్ఞానాన్ని చిన్న చూపు చూడటం మన సమాజం మానుకోవాలి. ఇస్లామియా సమాజం నుంచి ఇతర సమాజాలు ముఖ్యంగా మన పాశ్చాత్య సమాజం స్వీకరించవల్సింది. నేర్చుకోవాల్సింది చాలా వుంది."

**ఆధారం : స్పీచెస్ ఆఫ్ ఛార్లెస్, లండన్.**

ఇలా ఎంతోమంది మేధావులు ఇస్లాంపై తమ ప్రేమను ప్రకటించారు. భవిష్యత్తు ఇస్లాందేనన్న నమ్మకాన్ని ప్రకటించారు. ఇప్పుడు ముస్లింలు నిరాశ నిస్పృహలతో క్రుంగిపోవటం మానుకోవాలి. తమపై జరుగుతున్న హింసకు సమాధానంగా ప్రేమ, శాంతి అనే నిజమైన ఇస్లాం భావాలతో మమేకమై ప్రవక్త ముహమ్మద్ (స) మార్గంలో నడిస్తే ప్రపంచ ప్రజల హృదయాల విజేతలు ముస్లింలే కాగలరనటంలో అతిశయోక్తి లేదు.

# కార్మల్ స్కూల్ డైమండ్ జూబ్లీ!



మానవత్వం ఉన్న మంచి మనుషుల బడి అది! చదువు, సంస్కారం, అన్నింటికీ మించి మానవ సంబంధాల లకు గట్టి పునాదిని వేసిన క్యాతలిక్ స్కూల్ అది! కరికులం యాక్టివిటీ అంటే ఇలా ఉండాలి అని నేర్పిన బడి అది!డోమినిక్ సిస్టర్ / మదర్, ఫాదర్ థామస్ నేలియని లాంటి వారు ఎన్నో ఒడిదుడుకులను ఎదురుకుని నిలిపిన బడి అది అదే కార్మల్ హై స్కూల్! మా బచ్ పన్ బడి అది! ఈ సందర్బంగా కొందరు ప్రిన్సిపల్స్ కోసం!

1963లో మందమర్రి (ఇప్పుడు మందమర్రి పెద్ద టౌన్, మున్సిపాలిటీ) లాంటి చిన్న ఊరిలో ఒక కొత్త స్కూల్ ఫాథర్స్, సిస్టర్స్ సహకారంతో ప్రారంభించారు, అప్పుడు చదువు అనేది కేవలం ధనికుల మరియు దొరల పిల్లలకు మాత్రమే అనే ఆలోచన ఉండేది, తల్లితండ్రులు కూలీ పని చేయడం, పిల్లలు బర్రెలు కాపడం చేసేవాళ్ళు,ఇది వారి పూట గడవడానికి సరిపోయేది, ఇటువంటి పరిస్థితిలో ఈ స్కూల్ ఈ ప్రాంతంలో తెచ్చిన మార్పుని ఎవరు ఊహించలేదు, ప్రియతమ. ఫాదర్ జోసెఫ్ మంజలిని ఈ ప్రాంతంలో విద్య వెలుగులు నింపిన కృషి మరువలేనిది.

స్కూల్ ప్రారంభ దశలో విద్యార్థులు తక్కువ ఉండేవారు, అలాంటి సమయంలో భాష వేరైనా పట్టుదలతో, మదర్ కొచ్చుతెరిసా, మదర్ మిలాని, మదర్ డోమినిక్, విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారిని ప్రేరేపించేవారు, విద్య అనేది ఎంత అవసరమో తెలియజేసేవారు, నిండు మనసుతో కార్మల్ అకాడమీ ప్రథమ ప్రిన్సిపాల్ మదర్ డోమినిక్ ని చేతులు జోడించి నమస్కరించాలి! ఫాదర్ ఆల్బిన్ కుట్టికల్ ప్రారంభ దశ లో 6 సంవత్సరాలు స్కూల్ కి సేవలాందించారు, ఆయన మనతో లేకపోయినా ఆయన ఆశీసులు ఈ స్కూల్‌కి ఎల్లపుడు ఉంటాయి. ఫాదర్ జోసెఫ్ వేలంపారాంబిల్ అందరికీ చేరువై, అందరి హృదయం లో విద్య అనే జ్యోతిని నింపిన, కార్మల్ కి కీర్తి కిరీటం లాంటి వారు. ఫాదర్ జోసెఫ్ కున్నాథ్ మహా మేధావి విద్యావంతులు అయన తన 16 సంవత్సరాలు స్కూల్ కి అంకితం చేసి ఎనలేని సేవలందించారు, తను తీర్చిదిద్దిన విద్యారులను ఉన్నత శిఖరాలు అందుకోవడం అయన కళ్లారా చూసారు ఇలాంటి గొప్ప మనిషి!

ఫాదర్ సైమన్ చాలా చలాకి మనిషి తను వెళ్లిన ప్రతీ చోట ఆనందాలు పంచేవారు,ఆయన తనగురించి కాకుండా ఇతరుల కోసం పాటుపడే ఆయన సేవలని స్కూల్ ఎన్నటికీ మరువలేదు. ఈయన గురించి ఏమని చెప్పాలి. తన జీవితంలోని 23 యేండ్లు ప్రిన్సిపాల్ గా స్కూల్ కి అంకితం చేసిన మహా గొప్ప మనిషి, ఒక మేధావి,ఒక స్నేహితుడు, హితుడు, మన ఫాదర్ థామస్ నిలియని, అయన బాట లొ నడిచిన విద్యార్థులు ఎన్నో గొప్ప శిఖరాలు అందుకున్నారు. ఆయన అందించిన విలువలు వారిని మంచి మనిషి గా తీర్చి దిద్దాయి, ఆయన ఒక ప్రిన్సిపాల్ మాత్రమే కాదు, ఒక సోదరుడు, ఒక ఇంటి పెద్ద, ఆదర్శ పురుషుడు,ఒక గైడ్ అయన హయాంలో స్కూల్ మరింత ఎత్తుకు ఎదిగింది. అనడం తప్పు కాదేమో! అందరి ప్రియమైన ఫాదర్ థామస్ నిలియాని ని ఎవరు మరచిపోగలరు!

ఫాదర్ జోలి స్కూల్‌కి తన 9 సంవత్సరాల సేవలు అందించి ఇప్పుడు మన సమక్షంలో లేకపోయినా ఆయన ఆశీసులు, అయన నేర్పిన సిద్ధాంతాలు ఎల్లపుడు మనతో ఉంటాయి వీ మిస్ యు ఫాదర్ జోలి అయన ఆత్మకి శాంతి కలగాలని కోరుకుందాం. ఫాదర్ జోస్ ఒక్క ఏడాదిలో ఎన్నో నేర్పారు. స్కూల్‌కి అయన సేవలందించారు. ఫాదర్ సెబేస్టియన్ అందరిని తన ఆప్తులు గా కలుపుకొని పోయేవారు అయన గడిపిన 3సంవత్సరాలు స్కూల్ లో చాలా మంచి మార్పులు తెచ్చారు. ప్రియమైన సిస్టర్ టిస్సీ, విధార్థులనే కాదు వారి కుటుంబాలను సైతం కలుపుకొని స్కూల్ లోని పిల్లలను ఆదర్శ పౌరులుగా తీర్చి దిద్దిన చరిత్ర ఉన్నది.

ఫాదర్ బైజు జాన్..

ఫాదర్ యూ. జోసెఫ్ పట్టువదలని మనస్తత్వం మీ జీవిత విధానం ఎందరికో ఆదర్శం! ఫాదర్ వినోద్ అందరికి ఒక మంచి మనిషి అంటే ఎవరు అని నేర్పిన వారు ఇదే స్కూల్‌లో పని చేశారు. ఫాదర్ డాక్టర్ ఎంక్సవియర్ - రెక్స్ 2018 నుండి స్కూల్‌కి ఎనలేని సేవలందిస్తున్నారు. ఆయన విద్యార్థుల జీవితాలలో కొత్త రంగులు నింపుతున్నారు. హైస్కూల్ నుంచి జూనియర్ కాలేజీ అయ్యింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి డిగ్రీ కాలేజ్ కానున్నది కార్మల్ స్కూల్! ఈ సందర్భంగా డైమండ్ జూబిలి జరుపుకుంటున్న కార్మల్ స్కూల్‌కు ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి మన తెలంగాణ ముద్దు బిడ్డ పోరాటాల ఆరాటాల మనందరి సీతక్క, మన పిలిస్తే పలికే నేనున్నాననే ఆపన్నహస్తం గడ్డం వివేక్ వెంకట స్వామి తదితరులకు అభినందనలు!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్టు,
9951865223

# అసెంబ్లీలో ఇక జలయుద్ధం



### సిద్ధం అవుతున్న అధికార విపక్షాలు
### కాంగ్రెస్ సవాళ్లపై ఘాటుగానే స్పందించిన బిఆర్ఎస్
### తగు విధంగా సమాధానం ఇస్తామన్న హరీష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** తెలంగాణలో రాజకీయాలు క్రమంగా వెక్కనున్నాయి. అధికార, విపక్షాల మధ్య జల జగడం రాజుకునే అవకాశం ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జల యుద్ధం జరిగేలా ఉంది. సిఎం రేంవత్ రెడ్డి జల దోపిడీపై సవాళ్లు విసిరారు. చర్చకు సిద్ధం అని ప్రకటించారు. ఇందుకుమాజీమంత్రి హరీష్‌రావు కూడా సై అన్నారు. అసెంబ్లీలో కడిగి పారేస్తామని హెచ్చరించారు. మొత్తంమీద ఈ అంశం రానున్న అసెంబ్లీలో వాడీవేడీ చర్చలకు, వాగ్వాదాలకు దారి తీసే అవకాశం ఉంది. ఈ క్రమంలో కృష్ణా జలాలపై సై అంటే సై అంటున్నాయి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు. ప్రాజెక్టుల అప్పగింత, నీళ్ల కేటాయింపులపై అసెంబ్లీ వేదికగా బిగ్ ఫైట్‌కు సిద్ధం అయ్యాయి. ఈ రకంగా వచ్చే అసెంబ్లీ వేదికగా తెలంగాణలో మరోసారి జలయుద్ధానికి సిద్ధం అయ్యాయి అధికార, విపక్షాలు. కృష్ణా జలాలపై కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య వార్ ఆఫ్ వర్డ్స్ జరిగాయి. కేంద్రంతో లాలూచీ పడి ప్రాజెక్టులు అప్పగించారని బీఆర్ఎస్ విమర్శిస్తే.. అందుకు బీజం వేసిందే మీరంటూ.. స్వయంగా సీఎం రేవంతే కౌంటర్ ఇచ్చారు. 60 ఏళ్లలో జరగని అన్యాయం.. తెలంగాణకు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలోనే.. ఏపీలో కొత్త ప్రాజెక్టులు వచ్చాయన్నారు సీఎం రేవంత్. పోతిరెడ్డి పాడు, మచ్చుమర్రి.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటివి కడుతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కృష్ణా నీళ్లు శ్రీశైలం చేరకముందే.. తోడుకు పోయేలా ఏపీ సీఎం జగన్ ఎత్తులు వేస్తే.. ఇంటికి పిలిచి పంచభక్ష పరమాన్నాలతో భోజనాలు పెట్టారన్నారు రేవంత్. కేసీఆర్ ఇంట్లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో తయారైందని ఆరోపించారు. ప్రాజెక్టుల అప్పగింతకు, 299 టీఎంసీల వాటాకు కేసీఆర్ అంగీకరించారని.. వీటిపై అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని సవాల్ విసిరారు. రేవంత్ సవాల్‌కు స్పందించిన హరీష్‌రావు.. అసెంబ్లీలో దిమ్మతిరిగే సమాధానం ఇస్తామన్నారు. చర్చకు తాము సిద్ధమని.. కాంగ్రెస్ బండారం అసెంబ్లీలోనే బయట పెడతామన్నారు హరీష్. మామ అల్లుళ్లు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని కేసీఆర్, హరీష్‌రావుపై రేవంత్ విమర్శలు చేస్తే.. తెలంగాణకు అన్యాయం చేసే బిల్లు పెట్టిందే.. మీ మామ అంటూ హరీష్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ముందు కృష్ణా జలాల వివాదం తెలంగాణలోని అధికార-విపక్షాల అస్త్రంగా మారింది. తప్పు మీదంటే మీదని ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. అసెంబ్లీలోనే తేల్చుకుందాం అంటూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సవాళ్లు చేసుకున్నాయి. ఈ నెల 8 నుంచి జరిగే బ్జడెట్ సమావేశాల్లో.. కృష్ణా నీళ్లపై హాట్ హాట్ డిస్కషన్ జరిగే అవకాశం ఉంది.మరోవైపు కృష్ణా ప్రాజెక్టుల వివాదం, సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కృష్ణా నదీ జలాలపై రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిని కేసీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు తప్పుబట్టారు. అలాగే తెలంగాణ కేబినెట్ తీసుకున్న పలు నిర్ణయాలను ఖండించారు.

# విద్యార్థినుల ఆత్మహత్యపై అనుమానాలు

### మృతదేహాలపై గాయాల మరకలు
### హాస్టల్ ఎదుట బంజదువుల ఆందోళన
### వార్డెన్ సహా పలువురి అరెస్ట్



**భువనగిరి, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** భువనగిరి జిల్లా కేంద్రంలోని హాస్టల్ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల భవ్య (15), వైష్ణవి (15)ల ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాలపై గాయాలు, పంటిగాట్లు ఉన్నట్లు ఇరువురి బాలికల కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికల హాస్టల్ లోకి వచ్చిన కొందరు ఆటో డ్రైవర్లు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు తమకు తెలిసిందని వారు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సూసైడ్ నోట్ పైనా వారు అనుమానాలు వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ హాస్టల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా.. పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోళనకారులకు సద్దిచెప్పారు. మరోవైపు, ఈ కేసులో వార్డెన్ శైలజతో పాటు వంట మనుషులు, పీఈటీ, ట్యూషన్ టీచర్, ఓ ఆటో డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేసి వారిని విచారిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థినులు హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. హైదరాబాద్ లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) హాస్టల్ లో ఉంటూ పట్టణంలోని రెడ్డివాడ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. రోజూ మాదిరిగానే శనివారం స్కూలుకు వెళ్లిన విద్యార్థినులు సాయంత్రం హాస్టల్ కు వచ్చారు. తర్వాత వసతి గృహంలో నిర్వహించే ట్యూషన్ కు హాజరు కాలేదు. టీచర్ పిలిచినా.. తాము రాత్రి భోజనం చేసి వస్తామని చెప్పి గదిలోనే ఉండిపోయారు. భోజనానికి కూడా రాకపోవడంతో ఓ విద్యార్థిని వారి గది వద్దకు వెళ్లి చూడగా..



ఇద్దరు విద్యార్థినులు రెండు ఫ్యాన్లకు ఉరి వేసుకుని కనిపించారు. ఈ విషయాన్ని సిబ్బందికి తెలియజేయగా.. వారు వెంటనే అంబులెన్సును రప్పించి ఇద్దరినీ జిల్లా కేంద్రా సుపత్రికి తరలించారు. విద్యార్థినులను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. సంఘటనా స్థలంలో ఓ సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. స్నేహితులైన ఇద్దరు బాలికలు తమను వేధింపులకు గురి చేశారంటూ కొందరు 7వ తరగతి విద్యార్థినులు పీఈటీకి ఫిర్యాదు చేశారు. ఆమె వసతి గృహం వా÷-డ్గ÷న్ శైలజకు సమాచారం ఇవ్వగా.. ఆమె ఇద్దరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విషయాన్ని బాలికల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో తమపై ఫిర్యాదు చేశారనే మనస్తాపంతో, అవమానంగా భావించిన ఇద్దరు బాలికలు ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలంలో పోలీసులకు ఓ సూసైడ్ నోట్ లభ్యమైంది. 'మేము వెళ్లిపోతున్నం దుకు అందరూ మమ్మల్ని క్షమించండి. మేం తప్పు చేయకపోయినా అందరూ మమ్మల్ని మాటలు అంటుంటే వాటిని తీసుకోలేకపోతున్నాం. మమ్మల్ని శైలజ మేడం తప్ప ఎవ్వరూ నమ్మడం లేదు. మా బాధ ఎవరికీ చెప్పుకోలేక ఇలా వెళ్లిపోతున్నాం. మా ఇద్దరినీ ఒకే చోట సమాధి చెయ్యండి.' అని సూసైడ్ నోట్ లో రాసి ఉంది. అయితే, తమ పిల్లలది ఆత్మహత్య కాదని.. హత్య అని విచారించి తమకు న్యాయం చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): మహిళలు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్యోతిపద్మ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం వారు ఏర్పాటు చేసిన బ్యూటిషియన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.శిక్షణ శిబిరాన్ని ప్రతి సద్వినియోగం చేసుకోవాలని అ న్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య, బ్యూటిషియన్ శిక్షకురాలు కవిత, జెండర్ స్పెషలిస్ట్ రేవతి, వినోద్, ఫైనాన్సియల్ లీటరసీ తేజస్విని, భవ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్సీని పకడ్బందీగా నిర్వహించాలి

### ఈ నెల 14 వరకు నిర్వహణ
### జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్సీని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్సీని అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, ఏ.వెంకటరెడ్డితో కలిసి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 13 మంది ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో ఈ నెల 14వరకు ఓటింగ్ యంత్రాలైన 1867 వీవీ ఫ్యాట్స్ , 2811 బియులు, 1747 సియుల ఎఫ్ఎల్సీ చేపడుతున్నట్లు తెలిపారు.ఈ నిర్వహణ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనాలని, రెవెన్యూ శాఖ నుండి 150 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు కృష్ణయ్య, సూర్యనారాయణ, జగదీశ్వర్ రెడ్డి,ఆయా నియోజక వర్గాల తహశీల్దార్లు,రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపండి

### కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ ఎంపి వినోద్ సవాల్



**కరీంనగర్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కానీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హోదా వరమని, ప్రతిపక్షంలో ఉంటే ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకుని ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజా సమస్యలపై గళమెత్తే వీలుంటుందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వినోద్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ అసత్యాలు ప్రచారం చేసిందని.. ప్రజలను మభ్యపెట్టి మసిపూసి మారెడుకాయ చేసి ఆగం చేసిందన్నారు. 14 ఏళ్ళు సుదీర్ఘ పోరాటం చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా కరీంనగర్‌లో ఉంటూ నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉన్నానని వినోద్ కుమార్ గుర్తు చేశారు. బండి సంజయ్ ఎంపీగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కే పరిమితమయ్యాడని.. ఐదేళ్లలో బండి సంజయ్ కొత్తగా ఐదు నిధులు కూడా తేలేదని.. ఈ ఐదేళ్లలో ఎన్ని ఊర్లు తిరిగాడో బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతోనే బండి సంజయ్ లోకల్.. నాన్ లోకల్ ఫీలింగ్ తెస్తున్నాడని? తాను కూడా కరీంనగర్ గడ్డపైనే పుట్టినవాడనని పేర్కొన్నారు. రాజకీయాల్లో లోకల్.. నాల్ లోకల్ అనేది ఉండదని ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చన్నారు. మరి ప్రధాని నరేంద్రమోదీది గుజరాత్ రాష్ట్రం అయితే ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి ఎందుకు పోటీ చేశారని.. బీజేపీలో సుమారు 50 మంది వేర్వేరు ప్రాంతాల్లో పోటీ చేసిన వారే ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి కానీ శత్రువులుగా ఉండొద్దనారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

# ప్రత్యేక అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### విధులు, బాధ్యతలపై సమావేశం నిర్వహణ
### జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): గ్రామాల అభివృద్దే లక్ష్యంగా జిపిలలో నియమించిన ప్రత్యేక అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని జిపి లలో నియమించిన ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ సభల తీర్మానం ద్వారా పనులు చేపట్టాలని, ప్రాధాన్యత క్రమంలో అత్యవసర పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పిఆర్ చట్టం 2018 సెక్షన్ 136(3) ద్వారా సర్పంచ్ కి సంక్రయించబడిన విధులు, బాధ్యతలు ప్రత్యేక అధికారులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిపిల స్థిర, చర ఆస్తులకు నష్టం వాటిల్లకుండా పరిరక్షించాలని తెలిపారు.గ్రామాల్లో పారి శుద్ధ్యం, హరితహారం, ఇంటి పన్ను వసూలు, లైటింగ్, ఉపాధి పనులు, జాబ్ కార్డుల జారీ, పచ్చదనం మెరుగుదల, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో డిపిఓ యాదయ్య, డి ఆర్ డి ఏ పిడి కిరణ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారులు సాంబిరెడ్డి, శ్రీరాములు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతి స్థాయిలో గాయనిగా గుర్తింపు పొందిన కొమ్మురమను

### అభినందించి సన్మానించిన మంత్రి తుమ్మల




**ఖమ్మం ఆర్సి, జనవరి 5 (జనంసాక్షి):** ఖమ్మంలో జరిగిన మైనారిటీ గ్రామీణ వైద్యుల మహాసభలో సింగర్ కొమ్ము రమను ఆహ్వానించారు. పాటలు పాడి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా సుబ్బులేడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో చిన్నతనం నుండే జానపద పాటలు పాడుతూ, ఇటీవల హైదరాబాదు లో జరిగిన దూరదర్శన్ టీవీ ఛానల్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి జానపద పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి అలాగే బొంబాయి లో జరిగిన జాతీస్థాయి జానపద పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని తన పాటతో చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మల్టిపుల్ గాయకుడు మూసా, రైటర్ సింగర్ ఫక్రుద్దీన్, గ్రామీణ వైద్యుల వ్యవస్థాపక అధ్యక్షులు నజీరుద్దీన్ , జిల్లా అధ్యక్షులు హసన్ , గౌరవ అధ్యక్షులు నేరేడ హసన్ , సెక్రటరీ జాన్ మియా, కోశాధికారి బాబు సాహెబ్ ల ఆధ్వర్యంలో కొమ్ము రమ ను తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. జాతి స్థాయిలో గాయనిగా గుర్తింపు పొందినందుకు ఖమ్మం జిల్లా వాసులు హర్ష వ్యక్తం చేశారు.

# కేటీ రామారావు నోరు అదుపులో పెట్టుకో

●మైనంపల్లిని విమర్శించే స్థాయి నీది కాదు.. ● మల్కాజిగిరి ని అభివృద్ధి చేసింది మైనంపల్లి..



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 (జనంసాక్షి)** కేటీ రామారావు నోరు అదుపులో పెట్టుకో మైనంపల్లి హనుమంతరావు ను విమర్శించి మాట్లాడే స్థాయి నీది కాదని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కేటీఆర్ పై మండిపడ్డారు.సోమవారం ఆనంద్ భాగ్ లోని మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఆదివారం మల్కాజిగిరిలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కల్వకుంట్ల తారక రామారావు,మైనంపల్లి హనుమంతరావుపై చేసిన ఆరోపణలపై మండిపడ్డారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.మల్కాజిగిరి నియోజకవర్గం లో మంచికి డబ్బుకు జరిగిన ఎన్నికలలో డబ్బు ప్రలోభం గెలిచింది.అలా అని మంచి చేసిన వ్యక్తిని ఎవరూ మర్చిపోరు.కేటీఆర్ అధికారంలోకి రాలేక పిచ్చి పట్టినట్టుగా ప్రవర్తిస్తున్నా దని,ఆయన మాటలు దయ్యాలు వేదాలు వల్లించడం అంటే ఇదే అన్న తీరుగా ఉన్నాయని విమర్శించారు. మైనంపల్లి హనుమంతరావు 80 శాతం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశాడని ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యే అభివృద్ధి చేయడానికి ఏమీ లేదని అన్నారు. ఉద్యమకారుల తో సాధించిన తెలంగాణ మా కుటుంబమే సాధించిందని గొప్పలు చెప్పుకొని ఉద్యమ కారుల పేరుపై గద్దెనెక్కడం తప్ప మీరు చేసింది ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల ఎకరాలు ఉన్న వారిని రైతు అనరు భూస్వామి అంటారు. రెండెకరాల్లో ఉన్నవారికి రైతుబంధు ఆల్రెడీ వేసాము.ముఖ్యంగా మైనంపల్లి గురించి మాట్లాడే స్థాయి నీది కాదు. ముందు మీ పార్టీలో ఆయన ఏ స్థాయిలో ఉన్నారో గుర్తు తెచ్చుకో, గ్రేటర్ హైదరాబాద్ ని ముందుండి నడిపించింది ఎవరు నీకు తెలియదా అని ప్రశ్నించారు.మల్కాజిగిరి లో అభివృద్ధి చేసింది ఎవరంటే మైనంపల్లి అని ప్రతి ఒక్క వ్యక్తి చెప్తారు.అలాంటి వ్యక్తిపై అబండాలు వేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఖబర్దార్ కేటీఆర్ అని హెచ్చరించారు. డబ్బులకు అమ్ముడుపోయిన కార్పొరేటర్లతో కరప్షన్ చేయిస్తూ డబ్బులు దండుకుంటున్నది మీరు. మైనంపల్లి హనుమంతరావు గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఇతవు పలికారు.ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,బికే శ్రీనివాస్,చంద్ర శేఖర్,సతీష్ కుమార్,పిట్ల శ్రీనివాస్,సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్,సనాది శంకర్,కొండ గౌడ్,నరేందర్ గౌడ్, చరణ్ జిత్ గౌడ్,బాల రాజ్ యాదవ్, సంతోష్ రాందాస్, సంజయ్, అశోక్ కుమార్,సాయి బాబా, తదితరులు పాల్గొన్నారు.



# ట్రంకు లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయక నగర్ నందు జరుగుతున్న ట్రంక్ లైన్ పనులను ఈ రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే . దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులచే కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి ట్రంక్ లైన్ ఈ కాలనీ గుండా మదర్ డైరీ నుంచి కుంట్లూరు వరకు కలపడం జరుగుతుంది అని తెలిపారు.అయితే మదర్ డైరీ వారు అట్టి ట్రంక్ లైన్ లోపలనుండి తీసుకెళ్లడానికి అనుమతి ఇవ్వడం లేదు.మరోదారి గుండా తీసుకెళ్లడానికి అవకాశం లేదని లెవెల్స్ కూడా కలవవు అని అన్నారు. ఎలాంటి పరిస్థితులో నైనా మదర్ డైరీ లో నుంచి ట్రంక్ లైన్ తీసుకెళ్లడం జరుగుతుంది అని తెలిపారు.అనంతరం మదర్ డైరీ సభ్యులచే మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం ఇట్టి ట్రంక్ లైన్ నిర్మించడం జరుగుతుంది అని ఇందులో తప్పు ఏమి ఉందని సుధీర్ రెడ్డి అన్నారు. మీరు అనుమతి ఇవ్వాలని సుధీర్ రెడ్డి కోరడం జరిగింది. ఇ కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,వాటర్ వర్క్స్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లక్ష్మణ్,ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..

### వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం..





**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** సోమవారం ప్రేమ్ నగర్ లోని మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులను నాలుగు జిల్లాల మెడికల్ కళాశా లల ప్రిన్సిపల్స్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మెడికల్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. అనంతరం వారితో కళాశాల అంశంపై చర్చించి ప్రేమ్ నగర్ నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభం అవుతాయని విద్యార్థులకు అవసరమయ్యే తరగతి గదులను వసతి గృహాలను వాటి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాకు వచ్చిన వివిధ కళాశాల ప్రిన్సిపల్స్ బృందం జిల్లా విద్యార్థుల వసతి కోసం బిసి హాస్టల్ ను, సామాజిక ఆరోగ్య ఆసుపత్రిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మెడికల్ కళాశాల డీన్ విమల థామస్,కెఎంసి వరంగల్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ,ములుగు సామాజిక ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారితే అధికారుల తీరు మారుతుందా..?

- కలెక్టర్,ఎమ్మెల్యేలను గైరావ్ చేసిన జర్నలిస్టులు
- అర్ధరాత్రి జర్నలిస్టు కాలనీ ప్లాట్‌ల హద్దు రాళ్లు తొలగించి తరలించిన దుండగులు
- ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్టు ప్లాట్ పట్టాలు చెల్లవన్న కలెక్టర్
- విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని హామీ

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 05 (జనం సాక్షి)**

జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్ స్థలాలలో ఆదివారం కొందరు దుండగులు అర్ధరాత్రి హద్దురాళ్ళను తొలగించి తరలించి,లక్ష్మి కుంటలో వేశారు.విషయం తెలుకున్న జర్నలిస్టు పోలీసులకు సమాచారం ఇచ్చి ఘటన స్థలం చేరుకొని,హద్దురాళ్ళను తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆపే ప్రయత్నం చేయగా తప్పించుకొని పారిపోయారు.అక్కడే ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాల ను పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు.సోమవారం జర్నలిస్టు సంఘాల నాయకులు,జర్నలిస్టులు కలెక్టర్ కు,రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు.జర్నలిస్టులు ప్లాట్ లను నిబంధనలు పాటించకుండా ఇచ్చారాని కలెక్టర్ సమాధానం ఇవ్వడం తో జర్నలిస్టులు కలెక్టర్ ఛాంబర్ ఎదుట



కలెక్టర్, ఎమ్మెల్యేలను గైరవ్ చేసి,బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.జర్నలిస్టు కాలనీ ప్లాట్ లలో హద్దురాళ్లను తొలగించిన వారి పై చట్టపరంగా కేసులు నమోదు చేసి,చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.వనపర్తి సీఐ పూరషోత్తం రావు,ఎస్సై జలంధర్ రెడ్డి ఘటన స్థలం ను పరిశీలించారు.న్యూ జర్నలిస్టు కాలనీలో పెరికేసిన రాళ్ల ను మళ్ళీ యధావిధిగా పాతించి ఇవ్వాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

### రాజకీయ శక్తులకు,రియల్టర్‌లకు అధికారులు దాసోహమా?

ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి 8, 9 వార్డులలో పర్యటన చేసి, ప్రజలకు మౌళిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చిన మాట విధితమే. మంత్రి హోదాలో, జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్ పట్టా స్థలంలో ఎమ్మెల్యే పర్యటించిన రాత్రే న్యూ జర్నలిస్ట్ కాలనీలోనీ హద్దురాళ్లను దుండగులు తొలగించడం పై పలు అనుమానాలకు తావిస్తుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు,స్థానిక మాజీ జెడ్పిటిసి సభ్యులు,ప్రస్తుత కౌన్సిలర్ హస్తం లేకపోలేదని సంఘటన స్థలంలో తరసపడ్డ వాహనలు తాలూకు ఆధారాలు చూపుతున్నాయి. సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు చేరవేసే జర్నలిస్టులకు సైతం మాఫియా, రాజకీయం రియల్టర్ ల దౌర్జన్యం తప్పడం లేదు. సాక్షాలు, ఆధారాలు ఉన్న విచారణ చేసి చర్యలు తీకుంటామని పోలీసులు చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటో? ప్రభుత్వాలు మారితే అధికారుల తీరు మారుతుందా..?రాజకీయ శక్తులకు, రియల్టర్ లకు అధికారులు దాసోహమా? అన్నా ప్రశ్నలకు సమాధానం ఎవరు ఇవ్వాలి!



## ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు. ఇదేవిధంగా మండల, గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదుదారుల ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిస్తే ఫిర్యాదు దారులకు ఆలస్యం లేకుండా పనులవుతాయని అన్నారు. ఈ సోమవారం సైతం ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగం, ఉపాధి, భూ సంబంధిత సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్యోతి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి తీసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్ర కుమర్

**చేర్యాల ఫిబ్రవరి 05 (జనం సాక్షి):**



చేర్యాల పట్టణంలోని వ్యాపారాలు నడిపే వ్యాపార సంస్థలు, షాపు యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని చేర్యాల మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్ సూచించారు. సోమవారం ఆయన ఓప్రకటనలో తెలిపారు. ముందుగా ట్రేడ్ లైసెన్స్ పొందకుండా లేదా పొందిన లైసెన్స్ రెన్యూవల్ చేయకు ండా ఎటువంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించరాదని, ఇప్పటివరకు ట్రేడ్ లైసెన్స్ లు పొందని వారు వెంటనే సంబంధిత పత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో గాని, ఆన్ లైన్ ద్వారా గాని తగు లైసెన్స్ ఫీజు చెల్లించి ట్రేడ్ లైసెన్స్ లు పొందవచ్చన్నారు. హెచ్చరికగా పరిగణించి ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ పొందగలరని పేర్కొన్నారు. లేనియెడల వారిపై తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 మరియు తదనుగుణంగా రూపొందించిన నియమాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.



## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

### ప్రజావాణి' ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5(జనం సాక్షి):**

ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 80 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు నమ్మకంతో ఎంతో దూరం నుంచి వచ్చి ఫిర్యాదులు చేస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. నేడు వచ్చిన 80 ఫిర్యాదుల్లో 60 ఫిర్యాదులు భూ సమస్యలపై వచ్చినవే కాగా 20 ఫిర్యాదులు వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పిడి డిఆర్డిఏ నర్సింగ్ రావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంల మొదటి స్థాయి తనిఖీలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి



### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5(జనం సాక్షి):**

జిల్లాలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ(ఎ.ఫ్.ఎల్.సీ) ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేటి నుండి ఈనెల 14వ తేదీ వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకప్‌ను అత్యంత పారదర్శకంగా పకడ్బందిగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సూచించారు. సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నియమించిన నోడల్ అధికారి( అదనపు కలెక్టర్ రెవిన్యూ) కె. సీతారామారావు పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని వివిధ పార్టీల నాయకుల సమక్షాన చేపడుతున్న ఈ.వి.ఎం తనిఖీ కార్యక్రమాల వివరాలను అదనపు కలెక్టర్‌తో తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. భద్రత, తదితర అంశాల ఏర్పాటుపై సూచనలు చేశారు. కేవలం ఈవిఎంల తనిఖీల విధుల కోసం నిర్వహించిన అధికారులను మాత్రమే, అది కూడా ప్రత్యేక పాసులు జారీ చేసిన వారిని మాత్రమే లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టాలని, ఏ ఒక్కరి సెల్ ఫోన్లను అనుమతించొద్దని కలెక్టర్ భద్రత సిబ్బందిని ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిన 1300 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలను రానున్న పది రోజుల్లో బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్‌ల పూర్తిస్థాయి పనితీరు తనిఖీలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ.వి.ఎం ల పనితీరు, మాక్ పోలింగ్ తదితర అంశాల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద భద్రపరిచిన వివి ప్యాట్ల గోదామును కలెక్టర్ తనిఖీ చేసి రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఈ.వి.ఎం ల ప్రత్యేక ఇంజనీర్ అధికారులు అమోద్ కుమార్, జావిద్ అత్తర్, అనీష్ యాదవ్, ఆర్ శీను వారి బృందం, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు జాకిర్ ఆలీ, కార్తీక్ కుమార్, డీటీలు రఘు, బాలరాజ్, ఈడియం నరేష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ అర్షద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలకృష్ణ, కురుమయ్య, హుస్సేనయ్య పాల్గొన్నారు.

## నిలువురాళ్లు విద్యామాస పత్రిక విడుదల



### విద్యాశాఖ కృషి అభినందనీయం

### జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

విద్యాశాఖ ప్రగతి స్ఫూర్తిదాయక కథనాల మాస పత్రిక నిలువురాల్లు మాసపత్రిక ను సోమవారంనారాయణపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్ విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము పాఠశాలలో కనబరచిన విద్యార్థుల సృజనాత్మకత, ఉత్తమ కార్యక్రమాల అంశాలను పేర్కొంటూ రూపొందుతున్న ఈ పత్రిక అభినందనీయమని, ఈ మాస పత్రికలో జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులందరూ స్పందించి తమ రచనలను, అమూల్యమైన సూచనలను అందజేస్తూ మాసపత్రికను ప్రతినెల విజయవంతం చేయాలని కోరారు.అదే విధంగా మాసపత్రిక రచనకు కృషి చేసిన డిఆర్పి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా విద్యాశాఖ నుండి నిలువురాళుపేరుతో వెలువ దుతున్న ఈ విద్యా ప్రగతి సంచిక జిల్లాలో ఉన్నటువంటి ప్రతి పాఠశాలకు దాతల సహకారంతో ఉచితంగా అందించబడుతుంది. ఈ నెలకు గాను కోస్గి మండల చంద్రవంచ వాస్తవ్యులు శ్రీ. రఘు వర్ధన్ (ప్రజా ప్రతినిధులు) అందించారు. వారు అందించిన ఉదాత్త సహాయానికి జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సంచికలో పాఠశాల యొక్క అభివృద్ధి, బాల బాలికల యొక్క మానసిక వికాసం కొరకు అంశాలు, పాఠశాలలో జరుగుతున్నటువంటి ముఖ్యమైన దినోత్సవాలు, సులభతరమైన టువంటి బోధన వ్యూహాలు, ఉత్తమ ఫలితాల పాఠశాల వివరాలు, పిల్లల సృజనాత్మక అంశాలు, సూక్తులు క్విజ్ తదితర అంశాలను పొందుపరిచి ప్రతినెల ఈ మాసపత్రికను పాఠశాలలకు చేరవేస్తామని డిఈఓ అబ్దుల్ ఘని, సంపాదకులు ఏఎంఓ విద్యాసాగర్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని, ఏఎమ్ఓ విద్యాసాగర్, ఎస్ఓలు శ్రీనివాసులు, నాగార్జున రెడ్డి, సీఎమ్ఓ రాజేందర్, సూపరిడెంట్ నరసింహారెడ్డి మరియు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు నర్సింహారెడ్డి జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింలు, లక్ష్మారెడ్డి, బాలాజీ,శ్రీనివాసులు జిల్లా రిసోర్స్ పర్సన్స్ భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ వీరుమల్లేష్ నరేందర్, రాఘవేంద్ర, శ్రీనివాస్ రాజు నాయక్, అపర్ణ లక్ష్మణ్, జానకిరామ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హక్కులు బాల్య వివాహాలపై పోలీసుల అవగాహన

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

మహిళా హక్కులు,బాల్య వివాహాల పై నారాయణపేట పోలీసులు సోమవారం ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు.విమెన్ సేఫ్టీ వింగ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షి టీమ్ ఇంచార్జి ఏ ఎస్సై శ్రీ దేవీ ఆధ్వర్యంలో నారాయణపేట మండలం, కొల్లం పల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహలు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏ ఎస్సై శ్రీ దేవీ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహలకు ప్రోత్సహించే తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. అమ్మాయిలకు బాల్య వివాహలు చేయరాదని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్



పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బల్ రాజ్, సమిన, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## కాళ్లు లేవు కనుకరించండి సార్



### ట్రై సైకిల్ ఇప్పించండి

### వికలాంగులు పి అశోక్ ప్రజావాణిధుల్లో దరఖాస్తు

సంగారెడ్డి టౌన్ జనం సాక్షి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కుమ్మరి అశోక్, కుమ్మరి నర్సింలు వీరిద్దరూ వికలాంగులు కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామం చెందిన వ్యక్తులు పూర్తిగా అంగవైకల్యంతో వికలాంగులుగా జీవిస్తున్నారు వీరు గత ఆరు నెలల నుండి ట్రై సైకిల్ కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో దరఖాస్తు చేస్తున్నాం.. మాకు ఇప్పుడైనా కలెక్టర్ స్పందించి సైకిలు ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు. సిర్గాపూర్ మండలంలోని గోర్ గన్ గ్రామం ప్రజలకు గత ప్రభుత్వం 75 గజాల ఇంటి స్థలం 30 మందికి కేటాయించారు ప్రభుత్వ భూమి కొందరు వ్యక్తులు వచ్చి ఈ భూమి మాదిని మాకు కబ్జాలకు రానివ్వడం లేదని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ దరఖాస్తు చేశారు. వచ్చిన 75 ఫిర్యాదులలో 25 రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 50 ఇతర శాఖలకు సంబంధించినవని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. జాప్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నగేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### కలిసి ఉంటే కలదు సుఖమన్న

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కలిసి ఉంటే కలదు సుఖమన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన ఉద్యోగుల సేవా సంఘం నేతలు ఎమ్మెల్యే ను కలిసి వారి సమస్యలపైన, సద్గురు సేవలాల్ జయంతి ఫిబ్రవరి 15 నాడు రాష్ట్ర వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ కలిసి ఒకే సంఘంగా ఏర్పాటు కావాలని, సమస్య ఎంతటిదైనా సులభంగా పరిష్కరించుకోవచ్చని ఆయన చెప్పారు. సంఘాలు అధికం కావడం చేత మీ సమస్యలు మరుగున పడతాయని ఆయన తెలిపారు. మీకు అండగా నిలిచేందుకు నేను సిద్దంగా ఉన్నానని, పార్టీలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఏ సమస్య అయిన నా దృష్టి కి తీసుకురావాలని ఆయన తెలిపారు. వీలైనంత త్వరగా గిరిజన భవన్ కు శంకుస్థాపన చేసేందుకు కృషి చేస్తానని, మీరు కూడా చాలా మంది ఆర్థికంగా స్థిరపడి ఉన్నారని, అలాంటి వారు అందరూ ముందుకు వచ్చి ఒక అడుగు వేస్తే, నేను పది అడుగులు ముందుకు వేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్ గంగారాం నాయక్ రఘునాయక్ తులసి రామ్ నాయక్ వెంకటేష్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, శ్రీనివాస్ నాయక్, విజయ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయండి

### గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**మల్దకల్ ఫిబ్రవరి 5 (జనం సాక్షి)**

దేశ రాజధాని ఢిల్లీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,ఎంపీ రాములుతోకలిసి సోమవారం సెంట్రల్ స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ సంజయ్ కుమార్ గద్వాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం,జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గంలో విద్యభివృద్ధికి జాతీయ విద్యా సంస్థలైన కేంద్రీయ విద్యాలయంను మల్దకల్ మండలంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని కేటీ దొడ్డి మండలంలో ఏర్పాటు చేయాలని గద్వాల తాలూకా విద్యాభివృద్ధిలో వెనుకబడి ఉందని వెనుకబడడానికి కారణం సరైన విద్యా సంస్థలు అందుబాటులో లేనందున సరైన విద్యా ప్రమాణాలను మా నియోజకవర్గ విద్యార్థులు అందుకోలేక పోతున్నారని అందుచేత జాతీయ స్థాయిలో రాణించలేకపోతున్నారని కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేసి విద్యభివృద్ధికి తొడ్పాటును అందించాలని కోరారు. ఇందుకుగాను సెక్రటరీ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**మక్తల్ ఫిబ్రవరి 05 (జనం సాక్షి)**

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈనెల 4న నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14 ,17 సంవత్సరాలు లోపు బాల బాలికలకు జిల్లా స్థాయి రోడ్డు స్పీడ్ సైకిల్ రేస్ 2 కి.మీ పోటీలు నిర్వహించారు. అనంతరం సైక్లింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు మక్తల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ జి. చంద్రశేఖర్, ఎస్సై వైబి భాగ్య లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతి, మెడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం మక్తల్ సీఐ జి . చంద్రశేఖర్‌ను బి.గోపాలం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కావలి ఆంజనేయులు, పిఈటిలు అమ్రేష్, రమేష్ కుమార్, రాఘవేందర్, రాకేష్ శర్మ, జగదీష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను
# తక్షణమే పరిష్కరించాలి..
### జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 05,జనంసాక్షి:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పాలనాధికారి. ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణిలో 47 దరఖాస్తులు వచ్చాయని, జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు దర ఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో భుసంబంధిత సమస్యలు, ఉపాధి, పెన్షన్ల పై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది
### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ ఫిబ్రవరి 5 (జనంసాక్షి)**
గ్రామీణ క్రీడా పోటీలు వలన స్నేహ సంబంధాలు మెరుగు పడతాయని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. సోమవారం రోజున మండలం లోని వాగ్ధరి గ్రామ బంజారా ఉషోదయ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతు క్రీడలతో మానసికోల్లాసం మెరుగు పడుతుందని, క్రీడా కారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ఇటువంటి టోర్నమెంట్ లు దోహద పడతాయని అన్నారు. యువకులు క్రీడల్లో రాణిస్తూనే సమాజాన్ని కాపాడాలని కోరారు. అనంతరం బోథ్ ఎక్స్ రోడ్ సమీపంలో వెలసి ఉన్న పుట్టాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నెరడిగొండ మండల ఎంపీపీలు తుల శ్రీనివాస్ రాథోడ్ సజన్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు క్రీడాకారులు యువకులు హాజరయ్యారు.

# గట్టమ్మ ఎదురు పిల్ల పండగ వాల్ పోస్టర్ ఆవిష్కరణ
### వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,దనసరి అనసూయ (సీతక్క)



ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 05 (జనంసాక్షి): సోమవారం రోజున ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ ప్రధాన పూజారుల ఆధ్వర్యంలో ఘట్టమ్మ దేవాలయం వద్ద ఘట్టమ్మ ఎదురు పిల్ల పండగ జాతర వాల్ పోస్టర్ని రిలీజ్ చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి వర్యులు ధనసరి సీతక్క,రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పున్నం ప్రభాకర్ గారి చేతుల మీద ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మంత్రి వర్యులు మాట్లాడుతూ మొదటి మొక్కుల తల్లి గట్టమ్మ తల్లిని దర్శించుకున్న తర్వాత మాత్రమే శ్రీమేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. గట్టమ్మ తల్లి పూజారిలో కొనసాగిస్తున్న ఆదివాసి నాయక పోడు పూజారులకు ఎల్లవేళలో రాష్ట్ర ప్రభుత్వం అండదండగా ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 14 2024 రోజున ఆదివాసి నాయక పోడ్‌ల పూజారుల ఆధ్వర్యంలో చేస్తున్న ఎదురు పిల్ల పండగకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా జిల్లా యంత్రాంగం చూసుకుంటుందని అన్నారు. గట్టమ్మ దేవాలయంని మినీ మేడారం జాతర లాగా కొనసాగుతుందని దానికి కావల సిన మౌలిక వసతులను భక్తులకు ఆటంకం కలుగచేయకుండా అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వంతోడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గత్తమ్మ తల్లి ప్రధాన పూజారులు కొత్త సదయ్య కొత్త లక్ష్మయ్య,కొత్త సురేందర్, చిర్రా రాజేందర్,కొత్త రాజేష్,అరిగెల సుమతి, మోట్లపల్లి సరోజనం,కొత్త నిర్మల, తదితరులు గట్టమ్మ తల్లి పూజారులు పాల్గొనడం జరిగింది.

### ఈవియం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ
# పారదర్శకంగా నిర్వహణ
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ (ఎఫ్ఎల్సి) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కలెక్టరెట్ లోని ఈ వి ఎం గోడౌన్ లో ఈవిఎం మెషిన్ల లెవెల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,లోకసభ 2024 సాదారణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం,న్యూడిల్లి సూచనలు మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి,హైదరాబాద్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 636 బియు లు,484 సియూ లు,489 వివి పాట్ లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఈ ప్రక్రియను లైవ్ వెబ్‌కాస్టింగ్ ద్వారా చూసేలా ఏర్పాట్లు చేశామన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.వేణు గోపాల్ పర్యవేక్షణలో ఎఫ్ఎల్‌సీ నిర్వహణ జరుగు తున్నదని అన్నారు. ఈవీఎంలలో సాంకేతిక లోపాలను నిపుణులు పరిశీలి స్తారన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డి.వేణు గోపాల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు
# పరిష్కారం చూపాలి..
### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ చాంబర్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 42 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని, ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు కూడా ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి, డిఆర్ డిఓ పురుషోత్తం, డిపిఓ ఆశాలత, జడ్పీసీఈఓ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఎమ్మెల్యే గండ్ర..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**
భూపాలపల్లి మున్సిపల్ ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం మున్సిపల్ కమిషనర్, పలువురు కౌన్సిలర్ల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. మున్సిపల్ యాక్ట్ - 2019 ప్రకారం కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు మున్సిపల్ ఎక్స్ అఫిషియో మెంబర్‌గా కొనసాగుతారు. ఈ మేరకు భూపాలపల్లి పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అనిల్, అధికారులు, పలువురు కౌన్సిలర్ల సమక్షంలో ఎమ్మెల్యే గండ్ర సత్య నారా యణ రావు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యేను పలువురు నేతలు పూలబొకే ఇచ్చి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.

## త్రిబుల్ ఐటీ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్





**భైంసా ఫిబ్రవరి 05 జనంసాక్షి:** నిర్మల్ జిల్లా ,బాసర త్రిబుల్ ఐటీ (IIIT) కళాశాలను స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాలేజీలో అందిస్తున్న సౌకర్యాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు..విద్య, వైద్యం,సమస్యలపై తాను ప్రత్యేక దృష్టి సారించానన్నారు. విద్యార్థుల సమస్యలు తీర్చేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి, విజిలెన్స్ అధికారులతో ఎంక్వయిరీ చేయిస్తానని సరస్వతీ మాత సాక్షిగా శపథం చేశారు. అత్యవసర సమయాల్లో తన నెంబర్,ను సంప్రదించాలని తెలిపారు.

## ముస్లీం పట్ట భద్రులు దరఖాస్తు చేసుకోండి
- భద్రాద్రి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా
- నేటితో ముగియనున్న గడువు

**చంద్రుగొండ ఫిబ్రవరి 05 (జనంసాక్షి):**
ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల శాసన మండలికి జరుగనున్న ఎన్నికలలో ముస్లీం పట్ట భద్రులు తమ ఓటు కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో కోరారు. 2020 నవంబర్ కు ముందు డిగ్రీ , తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవటానికి అర్హులని అన్నారు. ఫిబ్రవరి 6 సాయత్రం వరకు తమ డిగ్రీ సర్టిఫికెట్, ఓటర్ కార్డు ,ఆదార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో సంబంధిత వెబ్ సైట్ నందు ఆన్లైన్ చేసుకుని, సంబంధిత జిరాక్స్ పత్రాలపై గెజిటెడ్ అధికారి చేత అటెస్ట్ చేయించి తహశీల్దార్ లేదా ఆర్.డి.ఓ కార్యాలయంలో సమర్పించాలని, కోరారు. గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు కూడా ఈ సారి తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు.

### ప్రత్యేక అధికారులు జవాబుదారీ తనంతో
# పారదర్శకంగా పని చేయాలి..
### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
### జిల్లా పరిషత్ లో ప్రత్యేక అధికారులకు శిక్షణ కార్యక్రమం..



**వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** జిల్లాలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబు దారీతనంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారులకు పంచాయతీ పాలనపై జరిగిన శిక్షణా కార్యక్రమనికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై సమర్ధవంతంగా విధుల నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ప్రత్యేక అధికారికి. మూడు గ్రామ పంచాయతీలు పరిశీలించే బాధ్యత ఉందని, ప్రతిరోజు ఒక గ్రామ పంచాయతీ పరిశీలన చేస్తూ రోజూ చేయవలసిన కార్యక్రమాలపై ప్రణాళిక బద్ధకం వ్యవహరించాలన్నారు. గ్రామ పంచాయతీ లలో పంచాయతీ కార్యదర్శులను సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేయాలని తెలిపారు. వేసవిలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా 'మిషన్ భగీరథ'తో తాగునీటి సరఫరా చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, పారిశుధ్యం, నర్సరీల నిర్వహణ, మొక్కల సంరక్షణ, డంపింగ్ యార్డు నిర్వహణ, వైకుంఠ ధామాల అభివృద్ధిపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. రాబోవు వేసవిని దృష్టిలో పెట్టుకుని నర్సరీలలో మొక్కలకు నీటి సౌకర్యం, పంచాయతీ ట్రాక్టర్స్ వాటర్ ట్యాంకర్ లని చేసేలా చూడాలన్నారు. 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం సర్కులర్ రిలీజ్ చేసిందని ప్రతిరోజు చేపట్టిపోయే కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులకు వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరిగిందని ప్రతిరోజు చేసే కార్యక్రమాలను గ్రూప్ లో పోస్ట్ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల పాలన సమర్ధవంతంగా నిర్వహించి ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కల్పన. డిఆర్డిఏ పిడి సంపత్ రావు మిషన్ భగీరథ ఎస్సి రాములు సంబంధిత ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో (ఈవీఎం)ల ఫస్ట్ లెవెల్ చెకింగ్
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



**జనగామ బ్యూరో, ఫిబ్రవరి 5 (జనంసాక్షి ):**
కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో (ఈవీఎం)ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్ సి) అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గోదాములలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను ఓపెన్ చేసి ఈవీఎం గోడలకు తరలించడం జరిగిందని, ఇక్కడ ఎన్నికల సిబ్బంది రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్, ఎఫ్ ఎల్ సి నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ఫస్ట్ లెవెల్ చెకింగ్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో రామ్మూర్తి, బీఆర్ఎస్ పార్టీ నుండి రావేల రవి కాంగ్రెస్ పార్టీ నుండి ఉడుతా రవి, బిజెపి నుండి ఎ .విజయభాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రవీందర్, సిపిఎం పార్టీ నుండి జోగు ప్రకాష్, బిఎస్పీ నుండి జె.కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# ఆగ్రంపాడ్ సమ్మక్క జాతర ఏర్పాట్లు ముమ్మరం..
- ప్రస్తుతం టెంపుల్ వద్ద కలర్లు వేస్తున్న పరిస్థితి
- వి వి ఐ పి స్టీల్ రేలింగ్ నిర్మాణ పనులు
- మరో 15 రోజుల్లో సమ్మక్క సారలమ్మ జాతర



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):**
హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపాడులో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మేడారం సమ్మక్క సారక్క జాతర తర్వాత అత్యంత గొప్పగా జరిగే అగ్రంపాడు జాతర లో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కలిగించే విధంగా సంబంధిత అధికారులు తగిన విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రధానంగా జాతరలో ఆర్డబ్ల్యూఎస్, పిఆర్ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ గద్దల ప్రాంగణంలో పరిసర ప్రాంతాలలో ఒక దాత బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో స్టీల్ రైలింగ్ నిర్మాణం జరుగుతుంది. అలాగే స్థానిక ఎస్సీ కాలనీ యూత్ వారితో కలర్లు వేయించడం జరుగుతుంది. ఈ జాతరలో కొబ్బరికాయల టెండర్ కు రూ.3.1 లక్షలు, తలనీలాలకు, రూ. 1.35 లక్షలు, లడ్డు పులిహోరకు రూ.65 వేలు, కొబ్బరికాయల ముక్కల కోసం రూ.78216, సైకిల్, స్కూటర్ స్టాండ్ కోసం రూ.1.71 లక్షలు, ప్యాలాలు పుట్నాల కోసం రూ.5500 టెండర్ల ద్వారా టెంపుల్ కు ఆదాయం సమకూరనున్నట్లు ఈవో శేషగిరిరావు తెలిపారు. గత ఏడాది జాతరకు రూపాయలు ఆరు లక్షల 6.41 లక్షలఆదాయం టెండర్ల ద్వారా సమకూరిందని, ఈసారి రూ .7 లక్షల55 వేల 716 రూపాయలు ఆదాయం సమకూరనున్నట్లు తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే జాతరకు సుమారు 20 నుంచి 30 లక్షల మంది సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుని వెళ్తారని ఈవో శేషగిరిరావు రావు తెలిపారు. అంతేకాకుండా జాతర ఏర్పాట్లు బాగా జరగాలని ఉద్దేశంతోటి, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో పాటు సంబంధిత అధికారులు, ఇటు జాతర చైర్మన్గా ఇటీవల నియమింపబడ్డ శీలం రమేష్ మరో 13 మంది డైరెక్టర్లు కూడా కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా జాతర కోసం విధులు నిర్వర్తించే వివిధ శాఖల సిబ్బందికి కావలసిన అకామిడేషన్ ఇవ్వడంలో కాళీ ప్లాట్ యజమానుల కు లక్షల్లో డబ్బులు ఇవ్వడం, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ జాతరన్ని రోజులు ఒక ఫంక్షన్ హాలును ఇస్తూ కావలసినంత సౌకర్యాన్ని అందిస్తున్న వాళ్లకి 20 నుంచి 25 వేల వరకు ఇవ్వడంపై సంబంధిత యాజమాన్యం నారాజుగా ఉన్నట్లు సమాచారం. గత జాతరలో ఇంకా సంబంధిత ఫంక్షన్ హాలు యాజమాన్యానికి ఇవ్వాల్సిన కరెంట్ బిల్లు మొదలైన డబ్బులు కూడా కొన్ని ఇవ్వలేదన్నట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా సంబంధిత అధికారులు ఈ విషయమై సానుకూలంగా స్పందించి జాతరకు చక్కని సేవలందిస్తున్న వారి పట్ల ఆలోచించాల్సిన అవసరం ఉంది.

# జనంసాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**వేమనపల్లి,ఫిబ్రవరి 5,(జనంసాక్షి):**
వేమనపల్లి మండలం చామనపల్లి గ్రామపంచాయతీలో జనంసాక్షి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి,వేమనపల్లి మండల జడ్పీటీసీ రుద్రభట్ల స్వర్ణలత సంతోష్ కుమార్, నీల్వాయి ఎంపీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జనంసాక్షి తెలుగు దినపత్రిక ప్రజాసమస్యల పరిష్కారం చూపే దిశగా కథనాలు రాయాలని,మంచి కథనాలు రాస్తూ ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసేందుకు జర్నలిస్టులు ఎల్లప్పుడు ముందుండాలని అన్నారు. నిజమైన,నిఖార్సయినా జర్నలిజం విలువలతో కూడిన కథనాలను ప్రజలకు అందించాలని కోరారు. ఎప్పటికప్పుడు ప్రజలకు మంచి వార్తలు అందిస్తూ ప్రముఖ పత్రికల్లో ఒకటిగా జనంసాక్షి తెలుగు దిన పత్రిక తనదైన శైలిలో గుర్తింపు సాధించి,జనంసాక్షి తెలుగు దిన పత్రిక అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గాలి మధు,ఆవులమారి దుర్గక్క,కో ఆప్షన్ సభ్యులు జావేద్ అలీ,మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి,ఒడిలా రాజన్న,శంకర్ గౌడ్,సీనియర్ నాయకులు పూర్ణచంద్రారెడ్డి, రమేష్ గౌడ్,పున్నం,రాజేందర్ రెడ్డి,విష్ణు,మహేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**ప్రజావాణికి 55 దరఖాస్తులు**

**త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి**

**ఎంపీడీఓలు అభివృద్ధి పనులను పరిశీలించాలి**

**జిల్లా కలెక్టర్ వెంకట్రావు**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, ఏ.వెంకటరెడ్డితో కలిసి పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు.మొత్తం 55 దరఖాస్తులు అందజేశారని, దానిలో తహశీల్దార్ కార్యాలయాలకు 26, ఆర్డీవో కార్యాలయానికి 4, వివిధ శాఖలకు చెందినవి 25 దరఖాస్తులు అందజేశారని తెలిపారు.పంచాయతీలలో స్పెషల్ అధికారులు మంచినీటి కొరత రాకుండా తమ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జిల్లాకు రూ.10 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు.అత్యవసర పనులకు కోటి రూపాయల వరకు వాడుకోవచ్చని తెలిపారు.మిషన్ భగీరథ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని పేర్కొన్నారు.వర్షాభావం వల్ల నీటి సమస్య తలెత్తే అవకాశం ఉందని, ప్రత్యేక ప్రణాళికతో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, గ్రామాలలోని చిన్నచిన్న పనులను గ్రామపంచాయతీ నిధుల నుండి వాడుకోవాలని తెలిపారు.ఎంజిఎన్ఆర్జిఎస్ కింద చేపట్టిన పనులు ఈ నెల చివరి నాటికి ఎఫ్టిఓ %ఎ%లు జనరేట్ అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో అన్ని పనులు మొదలు పెట్టాలని అధికారులకు ఆదేశించారు.మండలాల్లో జరిగే అభివృద్ధి పనులను ఎంపీడీఓ లు పరివేక్షిస్తూ ఉండాలని తెలిపారు.అధికారులు జిల్లా పరిషత్, మండల పరిషత్ సమావేశాలు జరిగినప్పుడు అన్ని శాఖలకు చెందిన అధికారులు తప్పక హాజరుకావాలని, సమావేశాలకు రాని అధికారుల వివరాలను ఎంపీడీఓలు తెలపాలని, అట్టి వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు వివరాలను శాఖల వారిగా తెలిపారు.వీటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఇండస్ట్రీస్ జీఎం తిరుపతయ్య పిఎం విశ్వకర్మ యోజన పథకం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పీడీ కిరణ్ కుమార్, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యూఓ జ్యోతిపద్మ, డిఎస్సిడిఓ దయానందరాణి ,కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి ,డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా సర్వేధికారి నాగేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, ఇండస్ట్రీస్ జీఎం తిరుపతయ్య, ఉపాధి కల్పన అధికారి ఎస్.మాధవరెడ్డి, జిల్లా పశువైద్యాధికారి డి.శ్రీనివాస్, జిల్లా కోశాధికారి రవికుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం

**తగన బలం లేకపోవడంతో వీగిన తీర్మానం**



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఈ మేరకు ఎన్నికల అధికారి కొత్తగూడెం ఆర్డిఓ శిరీష ప్రకటించారు. దీంతో మున్సిపల్ చైర్మన్ గా డివి తిరిగి కొనసాగనున్నారు. మునిసిపల్ చైర్మన్ డివి పై అవిశ్వాసం కోరుతూ కొందరు కౌన్సిలర్లు వినతితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఇల్లందు పురపాలక పాలకవర్గంలో చైర్మన్ తో సహా మొత్తం 24 మంది సభ్యులు ఉన్నారు. కౌన్సిల్ లో తగినంత మంది సభ్యులు లేకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ డివి, నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మరో ఇద్దరు మంత్రులకు ఇల్లందు మున్సిపల్ ప్రత్యేక సమావేశం సవాల్ గా తీసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ డివితో సహా బిఆర్ఎస్ నుంచి గెలిచిన 19 మంది సభ్యులకు బిఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ విప్ జారీ చేశారు. ప్రత్యేక సమావేశం నేపథ్యంలో ఇల్లందులో 144 సెక్షన్ విధించారు. ఈ క్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుపై అవిశ్వాసం పెట్టడం జరిగింది. అవిశ్వాసం నెగ్గే మ్యాజిక్ ఫిగర్ లేకపోవడంతో అవిశ్వాసం వీగింది. అవిశ్వాసం వీగినట్లు ప్రిసైడింగ్ అధికారి ఆర్డీవో శిరీష ప్రకటించారు. దీంతో దమ్మాలపాటి తిరిగి చైర్మన్‌గా కొనసాగనున్నారు. కొద్ది రోజుల క్రితం మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటిపై అవిశ్వాసం కోరుతూ కొందరు కౌన్సిలర్లు వినతిపత్రం సమర్పించడంతో జిల్లా కలెక్టర్ అవిశ్వాస తీర్మానానికి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇల్లందు పుర పాలకంలో చైర్మన్ సహా 24 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో కోరం ప్రకారం 17 మంది సభ్యులు హాజరవ్వాలి. ఒక్కరు తగ్గినా అవిశ్వాసం వీగుతుంది. కాగా.. అవిశ్వాస తీర్మాన సమావేశానికి 15 మంది మాత్రమే బీఆర్ఎస్ సభ్యులు ఉండటంతో అవిశ్వాసం వీగిపోయింది. అవిశ్వాస తీర్మానానికి ముందు.. పెద్ద రచ్చే జరిగింది. మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆందోళన నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తమ కౌన్సిలర్లను బలవంతంగా తీసుకెళ్లారంటూ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆందోళనకు దిగారు. అవిశ్వాస తీర్మానం ఓటింగ్ ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలన్నారు. అధికార బలంతో తమ పార్టీ కౌన్సిలర్స్‌ని కిడ్నాప్ చేశారని.. అవిశ్వాస పరీక్షకు మరో తేదీని ప్రకటించాలంటూ ఆందోళన నిర్వహించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్స్ 15 మంది ఉండటంతో అధికారులు ఆ పార్టీకి అరగంట సమయం ఇచ్చారు. అయినా కూడా వారు రాలేదు. దీంతో అవిశ్వాసం వీగిపోయింది. భద్రాద్రి కొత్తగూడెం జల్లా ఇల్లందుమున్సిపల్ ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం కోసం పాలకవర్గం ప్రత్యేకంగా సమావేశమైంది. చైర్మన్ దుమ్మాలపాటి వెంకటేశ్వరారావుపై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయడానికి 17 మంది కౌన్సిలర్లు అక్కడికి చేరుకున్నారు. మరో ఇద్దరు కౌన్సిలర్లు మద్దతు తెలిపితే అవిశ్వాసం వీగిపోనుంది. ఈ నేపథ్యంలో కౌన్సిలర్ నాగేశ్వరరావును కాంగ్రెస్ ఎమ్మెల్యే కోరం కనకయ్య బలవంతంగా తీసుకెళ్లగా, సీపీఐ కౌన్సిలర్‌ను ఆ పార్టీ నాయిలు తమవెంట తీసుకెళ్లారు. మున్సిపల్ కార్యాలయానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యాకర్తలు భారీగా చేరుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రక్తత ఏర్పడింది.అయితే హైకోర్టు ఆదేశాలను లెక్క చేయకుండా పోలీసులు ఓవరాక్షన్ చేస్తున్నారని నేతలు మండిపడుతున్నారు. అధికారిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు 144 సెక్షన్ వర్తించినట్లు పోలీసులు ప్రవర్తిస్తుండటంపై బీఆర్ఎస్ కార్యకర్తలు ౧÷ర్ అయ్యారు. సీపీఐ, కాంగ్రెస్ కౌన్సిలర్లను తీసుకెళ్తుంగా అడ్డుకోవడంతో.. రెచ్చిపోయిన హస్తం పార్టీ కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయంపై దాడి చేశారు. అద్దాలను ధ్వంసం చేశారు. ఇరు వర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై తొలగుతున్న భ్రమలు

**ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చతికిల**

**బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కడియం**

**యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వంపై భ్రమలు తొలగిపోయాయని, హామీలు అమలు చేయలేక చతికల పడుతున్నారని బిఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం. ప్రజల తీర్పే శిరోధార్యమని కడియం శ్రీహరి అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ క్యాడర్‌కు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, పార్టీ, ప్రభుత్వానికి సమన్వయం లోపించడం, ఆన్ లైన్ పథకాల వల్లే ఓడిపోవాల్సి వచ్చిందని రివ్యూలో తెలిసిందన్నారు. అలాగే ఎమ్మెల్యేలకే పూర్తి అధికారం ఇవ్వడంతో క్యాడర్‌ను కొందరు ఎమ్మెల్యేలు పట్టించుకోలేకపోవడం వల్లే ఓడినట్లు చెప్పారు. ఓటమితో కుంగిపోవాల్సిన అవసరం లేదు. ఎన్నికల్లో గెలుపు, ఓటమి సహజం అన్నారు. కేసీఆర్ పథకాలు ప్రజల్లో ఇంకా మెదులుతున్నాయి. కాంగ్రెస్ గ్యారంటీలకు ఆశపడి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. ప్రజల్లో ఉన్న భ్రమలు మెల్లమెల్లగా తొలగిపోతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామీలను ఇచ్చింది. 420 అంటేనే మోసానికి మారుపేరని గుర్తు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవం బీఆర్ఎస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, తెలంగాణకు నష్టం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊర్కోదన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా యస్.పి. చందనా దీప్తి**



**నల్గొండటౌన్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

**బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి**



**నల్గొండటౌన్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి, 05 (జనంసాక్షి):** నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 12వ తేదీన చేపట్టే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డివార్మింగ్ డే) పై సోమవారం వైద్య ఆరోగ్య, విద్య, సాంఘిక సంక్షేమం, మున్సిపల్, మహిళ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 01- నుంచి 19 సంవత్సరాల లోపు బాల బాలికలకు నులిపురుగుల నివారణ మందు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని అన్నారు. చిన్నారులలో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12వ తేదీన నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించనుందన్నారు. ప్రతి సంవత్సరం రెండు విడతలుగా, ఫిబ్రవరి, ఆగస్టు మాసాల్లో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి చిన్నారికి నులిపురుగుల నివారణ అల్బెండజోల్ మాత్రను తప్పక వేయించాలన్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల 80 వేల 579 మంది 01-19 సంవత్సరాల వారు ఉన్నట్లు, వీరందరికి నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన మాత్రలను చిన్నారులకు అందజేసేందుకు ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, జూనియర్ కళాశాల, ఐటిఐ, పాలిటెక్నిక్, కళాశాలల్లోని విద్యార్థులతోపాటు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి అక్కడ విద్యార్థులందరకు అల్బెండజోల్ మాత్రలు అందంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అల్బెండజోల్ మాత్ర మూలంగా నులిపురుగుల నుండి ఏవిధమైన రక్షణ కలుగుతుంది, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ, పోషకాల గ్రాహ్యతను మెరుగుపరచే ప్రయోజనాలు కలుగుతాయన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 1 నుండి 2 సంవత్సరాల చిన్నారు లకు సగం మాత్ర ను పొడిచేసి సులభంగా మింగగలిగేలా సురక్షితమైన నీరు కలిపి ఇవ్వాలన్నారు. 2 నుండి 19 సంవత్సరాల వయస్సు వారికి ఒక మాత్ర చొప్పున పంపిణీ చేసి వినియోగించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. మాత్ర వేసుకొనని వారిని గుర్తించి ఈనెల 19వ తేదీన మాప్ అప్ రోజున వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య వాహనాలు, టాం టాం ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. గ్రామసభల్లో ఎజెండాగా నులిపురుగుల నివారణ గురించి అవగాహన కల్పించాలన్నారు. బడి బయట పిల్లలు, వలస కార్మికుల కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, కార్యక్రమ నిర్వహణలో భాగస్వామ్యం చేయాలన్నారు. వంద శాతం పిల్లలకు మాత్రలు అందజేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి. రాములు నాయక్, డిసిహెచ్ఎస్ డా. వెంకటేశ్వర్లు, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, డిఐఓ డా. ప్రమీల, మైనారిటీ శాఖ ఆర్సీఓ ఎం.జె. అరుణకుమారి, బిసి సంక్షేమ శాఖ ఆర్సీఓ టి. అంజలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత




**కల్లూరు, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కల్లూరు పోలీస్ శాఖ అధికారులు ప్రజలను కోరారు. స్థానిక ఎస్సై షేక్ షాకీర్ ఆదేశాల మేరకు సోమవారం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం లో భాగంగా కల్లూరు పట్టణం లోని చంద్రుపట్ల క్రాస్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనదారులు ,బాటసారులు, చిరు వ్యాపారులకు, పోలీస్ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ హెడ్ కానిస్టేబుల్ రామారావు మాట్లాడారు . ద్విచక్ర వాహనదారులు,ఆటో డ్రైవర్లకు, చిరు వ్యాపారులకు, బాటసారులకు రోడ్డు ప్రమాదాల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఎక్కువగా సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం,, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, హెల్మెట్ ధరించకపోవటం , ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం,తదితర వాటి వలన ఎక్కువగా ప్రమాదాల బారినపడి ప్రజలుప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. వాహనదారులు రోడ్డు మూలమలుపు వద్ద ఇండికేటర్ ఉపయోగించి జాగ్రత్తగా క్రాసింగ్ చేయాలని సూచించారు. రోడ్డు నిబంధనలు పాటించకుండా వేగంగా ,నిర్లక్ష్యంగా ,అజాగ్రత్తగా వాహనాలు నడపడం వలన రెప్పపాటులో రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. .ప్రతి ఒక్కరూ తమ ప్రాణ రక్షణ కోసం రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ,సైబర్ నేరాలు, పెండింగ్ చలానాల చెల్లింపులు, గంజాయి మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలు, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రామారావు, కానిస్టేబుళ్లు విజయకాంత్ , నరసింహారావు, రవి, హోంగార్డు పుల్లారావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన చింతపల్లి ఎస్సై



**చింతపల్లి ఫిబ్రవరి 05 (జనంసాక్షి):** చింతపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి యాదయ్య సోమవారం జనం సాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం జనం సాక్షి రిపోర్టర్ సతీష్ వారిని శాలుతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వాస్తవాలు వెతికి తీసి కథనాలతో నిజాన్ని నిర్భయంగా రాసే వారు జర్నలిస్టులు , ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జర్నలిస్టులు ముందు ఉంటారని ఎస్ఐ అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో దశాబ్దాల కల నెరవేరింది..

**ఐదు లక్షల మందికి అందనున్న వైద్య సేవలు..**

**నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తా..**

**మండలంలో పలు ప్రధాన రహదారులను పునర్ నిర్మిస్తాం**

**ఎమ్మెల్యే మందుల సామేలు..**





**తుంగతుర్తి ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** నియోజకవర్గంలో సరైన వైద్య సేవలు లేక ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ప్రస్తుతం వంద పడకల ఆస్పత్రి ఏర్పాటుతో దశాబ్దాల కల నెరవేరిందని స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం నియోజకవర్గం కేంద్రమైన తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 40 కోట్లకు పైగా నిధులతో నిర్మాణం కానున్న 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ విద్య. వైద్యం. సాగునీరు. రవాణా తదితర సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం ప్రధాన పాత్ర వహిస్తుం దని అన్నారు. ఈ ఐదు రంగాలు సక్రమంగా పనిచేస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవని అన్నారు. తమ ముఖ్యమంత్రి పేద ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తూ ప్రభుత్వం ఏర్పడిన 60 రోజుల్లో గతంలో మంజూరైన వంద పడకల ఆసుపత్రి కి నిధులు మంజూరు చేసిన ఘనత దక్కింద న్నారు. ఈ నిర్మాణం 18 నెలల లోపే భవన నిర్మాణం పూర్తయి ఈ ప్రాం త ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి అన్నారు, వంద పడకల ఆసుపత్రిలో సుమారు 30 పైగా డాక్టర్లు పదిమంది స్పెషలిస్టులు పని చేస్తారని దీంతో తుంగతుర్తి నియోజకవర్గంలోని మండలాలతో పాటు సరిహద్దు ఉన్న ఇతర జిల్లాల గ్రామాలకు కూడా వైద్య సేవలు అందు తాయి అన్నారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు ఈ ప్రజల చిరకాల వాంఛ అని నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు పాల్పడకుండా పటిష్టంగా నాణ్యతతో పనులు చేసి వినియోగంలోకి తెచ్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లా సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ధర వంతు కృషి చేస్తానని అన్నారు. గతంలో ఈ ప్రాంతం ప్రజలకు మెరుగైన వైద్యం కావాలంటే సుదూర ప్రాంతమైన సూర్యాపేటకు వెళ్ళవలసి వచ్చేదని ఈ భవన నిర్మాణం పూర్తయితే దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. ప్రభుత్వ విధులను సక్రమంగా వినియోగిస్తూ అధికారులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కూడా నిర్మాణం సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. మండలంలో ని రహదారులు అద్వానంగా ఉన్నాయని వాటికి త్వరలోనే నిధులు మంజూరు చేసి రోడ్లను ఆధునికరించనున్నట్లు తెలిపారు. 365 నేషనల్ హైవే నుండివెలుగు పెళ్లి రోడ్డు అదేవిధంగా సంఘం కోడూరు రోడ్లను మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రవాణా సౌకర్యం మెరుగుపడేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గం పై తనకు పూర్తిగా అవగాహన ఉందని తాను ఉద్యమకాలం నాడు ఈ ప్రాంతంలో విరివిగా పర్యటించానని ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అంతకుముందు ఆసుపత్రి నిర్మాణ స్థలంలో ఎమ్మెల్యే పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యేను వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం . వైద్య విధాన పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు .ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ .తాసిల్దార్ వెంకటరెడ్డి. ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్. ఎంపీపీ గుండె గాని కవిత రాములు గౌడ్ .జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్. మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ .పెద్ద బోయిన అజయ్ కుమార్ .ఓరుగంటి సత్యనారాయణ. ముత్యాల వెంకన్న. దీప్లా నాయక్. వీరబోయిన రాంబాబు. కొండరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో శ్రమకోర్చి జనవరి వేతనాలు చెల్లించాం

## బైజూ రవీంద్రన్




**బెంగళూరు జనం సాక్షి:**

ఆర్థిక కష్టాలతో సతమతమవుతున్న ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ తమ ఉద్యోగుల జనవరి నెల వేతనాలు చెల్లించింది. రుణాలు, వడ్డీల చెల్లింపులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సంస్థ.. ఎంతో శ్రమకోర్చి వేతనాలు ఇచ్చినట్లు స్వయంగా సీఈఓ రవీంద్రన్ వెల్లడించారు. "సోమవారం వరకు వేతనాలు అందుతాయని మీకు సమాచారం ఉందని తెలుసు. మీలో చాలా మంది నా పరిస్థితిని అర్థం చేసుకొని మరికొంత కాలమైనా వేచి ఉంటామని లేఖ రాశారు. కానీ, సోమవారం వరకు ఎదురుచూడాల్సిన అవసరం లేదు. వేతనాలు చెల్లించడానికి గత కొన్ని నెలలుగా నేను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. చట్టబద్ధంగా అర్హత కలిగిన వేతనాన్ని మీరు పొందేలా చూసుకోవడానికి ఈసారి మరింత పోరాడాల్సి వచ్చింది. ప్రతి ఒక్కరూ త్యాగాలు చేశారు. ఊహించని నిర్ణయాలు తీసుకున్నారు. ఈ యుద్ధంలో అందరూ ఎంతోకొంత అలసిపోయారు. కానీ, ఎవరూ మధ్యలో నిష్క్రమించలేదు. మనం నిర్మించుకున్న దానిపై మనకున్న నమ్మకమే దీనికి కారణం. ఆత్మగౌరవం ఉంటే.. అన్నీ ఉన్నట్లే" అని ఉద్యోగులకు రాసిన లేఖలో రవీంద్రన్ పేర్కొన్నారు. జనవరి వేతనాలు చెల్లించడంలో బైజూస్ ఆలస్యం చేయనుందని మీడియాలో ఇటీవల కథనాలు వచ్చిన విషయం తెలిసిందే. ఉద్యోగుల జీతాల కోసం కంపెనీ నెలకు దాదాపు రూ.70 కోట్ల వరకు ఖర్చు చేస్తోంది. మరోవైపు సీఈఓ రవీంద్రన్‌ను తొలగించేందుకు ఇన్వెస్టర్లంతా ఏకమయ్యారంటూ ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన బైజూ.. ఇన్వెస్టర్లకు అలాంటి హక్కు లేదని తెలిపింది.

# ఆర్‌బీఐ ఆంక్షలు.. పేటీఎం షేర్లలో కొనసాగుతున్న అమ్మకాలు

**దిల్లీ జనం సాక్షి:**




పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో సోమవారం కూడా కంపెనీ షేర్లు లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. బీఎస్ఈలో కంపెనీ షేరు 10 శాతం నష్టంతో రూ.438.35 వద్ద ట్రేడవుతుండగా.. ఎన్ఎస్ఈలో 9.99 శాతం నష్టంతో రూ.438.50 వద్ద లోయర్ సర్క్యూట్‌ను తాకింది. ఆర్‌బీఐ నిర్ణయం కారణంగా వరుసగా మూడు రోజుల్లో కంపెనీ మార్కెట్ విలువ రూ.20471 కోట్ల మేర క్షీణించింది.

### పేటీఎంకు ఏమైంది?

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 29 తర్వాత నుంచి డిపాజిట్లను స్వీకరించకూడదని స్పష్టంచేసింది. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సీఎంసీ) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు చేయకూడదని ఆర్‌బీఐ తెలిపింది. ఈ ఆంక్షల నేపథ్యంలో వాలెట్లు, ఫాస్టాగ్ సర్వీసులను అందించేందుకు ఓ వైపు ఇతర వెండర్లు సిద్ధమవుతుండగా.. తమ వ్యాపారాన్ని కొనసాగించేందుకు ఆర్‌బీఐతో సంప్రదింపులు జరుపుతున్నామని పేటీఎం యాజమాన్యం చెబుతోంది.

# ముడి చమురులో అమ్మకాలు..!

### పసిడి

పసిడి ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం రూ.62,389 కంటే దిగువన ముగిస్తే మరింతగా దిద్దుబాటు అయ్యే అవకాశం ఉంది. రూ.62,108 కంటే దిగువకు వెళ్తే రూ.61,619బీ రూ.61,058 వరకు పడిపోవచ్చు. ఒకవేళ రూ.62,914 ఎగువన ముగిస్తే సానుకూల ధోరణిలో చలిస్తుందని భావించవచ్చు. అయితే రూ.63,158 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.63,719బీ రూ.64,208 వరకు రాణించే అవకాశం ఉంటుంది.

### వెండి

వెండి మార్చి కాంట్రాక్టు ఈవారం సానుకూల ధోరణిలో కదలాడితే రూ.72,563 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. దీనిని అధిగమిస్తే రూ.73,331బీ రూ.74,467 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ప్రతికూలంగా చలిస్తే రూ.70,689 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.69,583బీ రూ.68,815 వరకు దిగిరావొచ్చు.

### ప్రాథమిక లోహాలు

రాగి ఫిబ్రవరి కాంట్రాక్టు ఈవారం రూ.726 కంటే పైన కదలాడకుంటే కొనుగోళ్ల మద్దతు లభిస్తుందని అనుకోవచ్చు. అయితే రూ.729.45 వద్ద నిరోధం ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.736.35బీ రూ.740.55 వరకు రాణించవచ్చు. సీసం ఫిబ్రవరి కాంట్రాక్టుకు ఈవారం రూ.181 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకొని కొనుగోళ్లకు మొగ్గు చూపొచ్చు. జింక్ ఫిబ్రవరి కాంట్రాక్టు ఈవారం రూ.218 కంటే దిగువన కదలాడితే మరింతగా పడిపోయే అవకాశం ఉంటుంది. అల్యూమినియం ఫిబ్రవరి కాంట్రాక్టుకు ఈవారం రూ.199.80 వద్ద స్టాప్‌లాస్‌ను పరిగణిస్తూ లాంగ్ పొజిషన్లు అట్టేపెట్టుకోవడం మంచిదే.



### ఇంధన రంగం

ముడి చమురు ఫిబ్రవరి కాంట్రాక్టును ఈవారం రూ.5,833 లక్ష్యంతో రూ.6,383 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకొని రూ.6,282 సమీపంలో షార్ట్‌సెల్ చేయడం మంచిదే. సహజవాయువు ఫిబ్రవరి కాంట్రాక్టు ఈవారం రూ.158 కంటే దిగువన ట్రేడ్‌కాకుంటే.. ధర తగ్గినప్పుడల్లా లాంగ్ పొజిషన్లు జతచేసుకోవచ్చు.

### వ్యవసాయ ఉత్పత్తులు

పసుపు ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం ప్రతికూల ధోరణిలో చలిస్తే రూ.14,697 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.14,179బీ రూ.12,916కు దిగివచ్చే అవకాశం ఉంది. ఒకవేళ సానుకూల ధోరణిలో కదలాడితే రూ.15,846 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయినీ అధిగమిస్తే రూ.16,477బీ రూ.17,512 వరకు పెరిగే అవకాశం ఉంది. పత్తి క్యాండీ జనవరి కాంట్రాక్టుకు ఈవారం రూ.56,413 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.55,826కు పడిపోయే అవకాశం ఉంది. ఒకవేళ రూ.58,793 స్థాయి కంటే పైన కదలాడితే రూ.59,586 వరకు రాణిస్తుందని భావించవచ్చు.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు




**ముంబయి జనం సాక్షి:**

అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:20 గంటల సమయంలో సెన్సెక్స్ 58 పాయింట్లు నష్టపోయి 72,026 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 6 పాయింట్లు కుంగి 21,847 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.03 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో టాటా మోటార్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఐటీసీ, ఎన్‌టీపీసీ, టీసీఎస్, పవర్‌గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతీ, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టైటన్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు శుక్రవారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా పసిఫిక్ ప్రధాన సూచీలు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. ఈ నెల 6- 8 తేదీల్లో జరగనున్న ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమావేశం కీలకం కానుంది. ఈసారి కూడా కీలక రేట్లను యథాతథంగా ఉంచొచ్చని అంచనాలు ఉన్నాయి. ద్రవ్యోల్బణం, వృద్ధిపై ఆర్‌బీఐ చేసే వ్యాఖ్యలపై దృష్టి పెట్టొచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర గత 24 గంటల్లో 0.31 శాతం పెరిగి 77.57 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు' శుక్రవారం రూ.70.69 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు' సైతం రూ.2,463.16 కోట్ల విలువ చేసే షేర్లను కొన్నారు. భారతీ ఎయిర్‌టెల్, అశోక్ లేలాండ్, టాటా కెమికల్స్, సువెన్ ఫార్మా, విజయా డయగ్నోస్టిక్, అవంతీ ఫీడ్స్, సీసీఎల్ ప్రోడక్ట్స్, తాజ్ జీవీకే, బజాజ్ ఎలక్ట్రికల్స్, బార్బెక్యూ నేషన్, ఐడియాఫోర్జ్, సన్‌ఫార్మా అడ్వాన్స్‌డ్, వరుణ్ బెవరేజెస్, వీఆర్ఎల్ లాజిస్టిక్స్ త్రైమాసిక ఫలితాలు ఈరోజు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా కంపెనీల షేర్లపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంది.

# ట్యాక్సీ సర్వీస్‌లకు ఫిక్స్‌డ్ ఛార్జీలు

## కర్ణాటక ప్రభుత్వం ప్రకటన

**బెంగళూరు జనం సాక్షి:**




ట్యాక్సీ సర్వీస్ ధరలకు సంబంధించి కర్ణాటక సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఓలా, ఉబర్ వంటి యాప్ ఆధారిత సంస్థలతో పాటు, నాన్-యాప్ బేస్డ్ ట్యాక్సీ సర్వీస్‌లకు స్థిరమైన ఛార్జీలను అమలుచేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందు కోసం 'ఫిక్స్‌డ్ ఫేర్ రూల్' పేరుతో కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. క్యాబ్ అగ్రిగేటర్ సంస్థలు వినియోగదారుల నుంచి ఇష్టానుసారంగా ధరలను వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్ణాటక రవాణా మంత్రిత్వశాఖ తెలిపింది. తక్షణం ఈ ధరలు అమల్లోకి వస్తాయని వెల్లడించింది. తాజా నిబంధనల ప్రకారం వాహనం ఖరీదు ఆధారంగా క్యాబ్ సర్వీస్‌లను మూడు భాగాలుగా విభజించింది. వాహనం ధర రూ.10 లక్షల కంటే తక్కువైతే.. మొదటి నాలుగు కిలోమీటర్లకు కనీస ఛార్జీ రూ.100. తర్వాత ప్రతి అదనపు కి.మీ. రూ.24 చెల్లించాలి. కారు ఖరీదు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల మధ్య ఉంటే, కనీస ఛార్జీ రూ.115 కాగా, అదనపు కి.మీ రూ.28గా నిర్ణయించారు. వాహనం ధర రూ.15 లక్షలు దాటితే తొలి నాలుగు కి.మీ. కనీస ఛార్జీ రూ.130. తర్వాత ప్రతి కి.మీ.రూ.32 చెల్లించాలి. క్యాబ్ బుక్ చేసిన తర్వాత మొదటి ఐదు నిమిషాల వెయిటింగ్ ఉచితం. తర్వాత ప్రతి నిమిషానికి ఒక రూపాయి ఛార్జీ వర్తిస్తుంది. యాప్ ఆధారిత ట్యాక్సీ సర్వీస్‌ను అందించే సంస్థలు ఐదు శాతం జీఎస్టీతోపాటు, టోల్ ఛార్జీలు వసూలుచేసేందుకు అనుమతించారు. రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య క్యాబ్ సర్వీస్‌లను అందించే సంస్థలు సాధారణ ధరలకు అదనంగా పది శాతం వసూలుచేసుకోవచ్చని తెలిపింది.


# జాతీయం అంతర్జాతీయం

# రాజ్యసభ ఎంపీగా ప్రమాణం చేయలేకపోయిన ఆప్ నేత

**దిల్లీ జనం సాక్షి:**

జైలులో ఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ సోమవారం రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆయన ప్రమాణానికి నిరాకరించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రివిలెజ్ కమిటీ ఆయనపై విచారణ జరుపుతోందని ఈ సందర్భంగా ధన్‌ఖడ్ వెల్లడించారు. దిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో సంజయ్ సింగ్ అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే ఆయన్ను ఆప్ మరోసారి రాజ్యసభ ఎంపీగా నామినేట్ చేసింది. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసేందుకు, పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యేందుకు తనకు ఏడురోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఫిబ్రవరి ఒకటిన సంజయ్.. దిల్లీ కోర్టును ఆశ్రయించారు. తర్వాత తన పిటిషన్‌ను వెనక్కి తీసుకొని. ప్రమాణ స్వీకారానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అందుకు కోర్టు అంగీకరించింది. జైలు అధికారులు పార్లమెంట్‌కు తీసుకువెళ్లాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రమాణ స్వీకారం కోసం వచ్చిన ఆయనకు నిరాకరణ ఎదురైంది. సంజయ్‌తో పాటు దిల్లీ మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్, నారాయణ్ దాస్ గుప్తా ఆప్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. వారి ప్రమాణస్వీకారం ఇప్పటికే పూర్తయింది.





# పూనమ్ పాండే వివాదాస్పద ప్రచారం


## డిజిటల్ ఏజెన్సీ క్షమాపణలు

**దిల్లీ జనం సాక్షి:**

సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకే చనిపోయినట్లు పోస్ట్ పెట్టించానంటూ నటి పూనమ్ పాండే చేసిన వివాదాస్పద ప్రచారం తీవ్ర విమర్శలకు దారితీసింది. దీనిలో భాగమైన డిజిటల్ ఏజెన్సీ క్షమాపణలు చెప్పింది. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేసింది. 'సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కోసం పూనమ్ పాండే చేసిన ప్రచారంలో మేం భాగమయ్యాం. దీనిపై మేం క్షమాపణలు తెలియజేయాలనుకుంటున్నాం. అవగాహన కోసమే మేం అలా వ్యవహరించాం. 2022లో భారత్‌లో 1,23,907 సర్వైకల్ క్యాన్సర్ కేసులు .. 77,348 మరణాలు నమోదయ్యాయి. పూనమ్ తల్లి కూడా క్యాన్సర్‌తో పోరాడి మృతి చెందారని చాలామంది తెలియకపోవచ్చు. తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న విషాదం కారణంగా దీనిని అరికట్టాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఆమె చర్య వల్లే ఆన్‌లైన్‌లో దీని గురించి అత్యధికులు శోధించారు' అంటూ ఏజెన్సీ తన ప్రకటనలో వివరణ ఇచ్చింది. సర్వైకల్ క్యాన్సర్ వల్ల పూనమ్ మృతి చెందారంటూ ఆమె వ్యక్తిగత ఖాతాలో సిబ్బంది పోస్టు చేయడం ఇండస్ట్రీని షాక్‌కు గురిచేసింది. ఆ మరుసటి రోజే తాను చనిపోలేందంటూ నటి వీడియో షేర్ చేశారు. దీనిపై నెటిజన్లు మండిపడ్డారు. ఇలాంటి ప్రచారం సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దిగ్భ్రాంతికర ఘటన..

## ఆకలి బాధతో పిల్లి మాంసాన్ని పీక్కుతిన్నాడు



**మలప్పురం జనం సాక్షి:**

కేరళలో దిగ్భ్రాంతికర ఘటన వెలుగుచూసింది. కొన్నిరోజులుగా తిండిలేక అలమటిస్తున్న ఓ యువకుడు క్షుద్బాధ తీర్చుకోవడానికి చనిపోయిన పిల్లిని పీక్కుతింటూ కనిపించాడు. మలప్పురం జిల్లా కుట్టిపురం బస్టాండులో ఈ హృదయ విదారక దృశ్యం కనిపించింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకొని ఆ యువకుడికి ఆహారం అందించి వివరాలు రాబట్టారు. ఆ వివరాల ప్రకారం.. అస్సాంలోని ధుబరీ జిల్లాకు చెందిన ఆ 27 ఏళ్ల యువకుడు అక్కడే ఓ కళాశాలలో చదువుతుండేవాడు. గత డిసెంబరులో ఇంట్లోవారికి చెప్పకుండా రైల్లో కేరళకు వచ్చాడు. డబ్బు లేకపోవడంతో అయిదురోజులుగా భోజనం చేయలేదు. దీంతో ఆకలి బాధ తట్టుకోలేకపోయాడు. ఈ క్రమంలో చనిపోయిన ఓ పిల్లి కనిపించడంతో, దాని మాంసాన్ని పచ్చిగానే తింటూ స్థానికులకు కనిపించాడు. పోలీసులు అతడి కుటుంబ సభ్యులను ఫోన్‌లో సంప్రదించి సమాచారం అందించారు. ఆ యువకుణ్ని ఆసుపత్రిలో చేర్పించారు.

# జప్తు నగదు భారీగా పెరిగింది

## ఎన్నికల్లో స్వాధీనాలపై సీబీడీటీ

**దిల్లీ జనం సాక్షి:**

శాసనసభల ఎన్నికలప్పుడు ఆదాయపు పన్ను శాఖ జప్తు చేస్తున్న నగదు, ఉచిత తాయిలాల విలువ గతంతో పోలిస్తే గణనీయంగా పెరుగుతోందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) ఛైర్మన్ నితిన్ గుప్తా తెలిపారు. సోదాల్లో పెద్దమొత్తంలో పట్టుబడిన నగదు, ఆభరణాలకు సంబంధించిన కేసులను సీబీడీటీ దర్యాప్తు చేస్తోందన్నారు. మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణ అసెంబ్లీల ఎన్నికల సమయంలో రూ.1,760 కోట్లకు పైగా విలువైన నగదు, ఆభరణాలు, మద్యం, మత్తు పదార్థాలు తదితరాలు పట్టుబడ్డాయని, 2018 ఎన్నికలతో పోలిస్తే అవి ఏడు రెట్లు ఎక్కువని ఎన్నికల సంఘం గత నవంబరులో పేర్కొంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలప్పుడు స్వాధీనం చేసుకున్న నగదు 2018తో సరిచూస్తే రెండు రెట్లు అధికమని ఆదాయపు పన్ను శాఖ వర్గాలు తెలిపాయి.

# మాస్కోలోని భారత ఎంబసీ ఉద్యోగి నుంచి పాకిస్థాన్‌కు రహస్యాలు

**లఖ్‌నవూ జనం సాక్షి:**

రష్యాలోని భారత దౌత్య కార్యాలయంలో పనిచేస్తూ పాకిస్థాన్ తరఫున గూఢచర్యానికి పాల్పడుతున్న భారతీయుడిని ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అరెస్టుచేశారు. ఈ మేరకు మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో 2021 నుంచి ఇండియా బేస్డ్ సెక్యూరిటీ అసిస్టెంట్‌గా (ఐబీఎస్ఏ)గా పనిచేస్తున్న సతేంద్ర సివాల్‌ను ఉత్తర్‌ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) మేరఠ్ ఫీల్డ్ యూనిట్ దర్యాప్తు నిమిత్తం పిలిపించింది. హాపుఢ్ జిల్లా షా మొహియుద్దీన్‌పుర్‌కు చెందిన సివాల్ విచారణలో అడిగిన ప్రశ్నలకు పొంతన లేని సమాధానాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో అతడిని అరెస్టు చేసి లఖ్‌నవూ ఏటీఎస్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదుచేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ నిర్వాహకులతో కలిసి సతేంద్ర భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు ఏటీఎస్ అధికారులు గుర్తించారు. రక్షణ, విదేశీ వ్యవహారాల శాఖల వ్యూహాత్మక కార్యకలాపాల సమాచారం, భారత సైనిక సంస్థల సమాచారాన్ని నిందితుడు డబ్బుల కోసం పాకిస్థాన్‌కు చేరవేస్తున్నట్లు తెలిపారు. పాక్ గూఢచర్య నెట్‌వర్క్‌లో అతడు కీలక సభ్యుడని అధికారులు చెబుతున్నారు. మరోవైపు, తాను పాక్ తరఫున గూఢచర్యం చేసినట్లు నిందితుడు విచారణలో అంగీకరించాడని తెలిసింది.



## బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజక వర్గం పరిధిలోని కాటారం మండలం కొత్తపల్లి శివారులో గల పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల కోసం 3 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మంత్రి శ్రీధర్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, శాఖల అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాన్ని సందర్శించిన జీఎం



**గోదావరిఖని, ఫిబ్రవరి 5, (జనంసాక్షి):** సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే.11వ గని ఆవరణలో జరుగుతున్న గుండెవ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా జీఎంకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఉద్యోగులు ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఈ శిబిరంలో అందరు వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు. జీఎం రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ రామ్మూర్తి, ఏజీఎం (పర్సనల్) లక్ష్మీనారాయణ, ఏజీఎం ఐఈడి ఆంజనేయులు, ఇంజనీరు రాజన్న, గని ఏజెంట్ చిలక శ్రీనివాస్, మేనేజర్ నెహ్రూ, డాక్టర్లు సుమన్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని(జనంసాక్షి):** పద్మ విభూషణ్ పురస్కారం పొందిన తెలుగు చలన చిత్ర ప్రముఖ నటుడు చిరంజీవి కి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. అవార్డు ప్రకటన సందర్భంగా హైదరా బాదులో మెగాస్టార్ చిరంజీవి ఏర్పాటు చేసిన విందులో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. చిరంజీవి కి పద్మ విభూషణ్ అవార్డు రావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు.

# ముఖ్యమంత్రి జోలికి వస్తే ఊరుకునేది లేదు

**బీఆర్ఎస్ నాయకుల్లారా ..ఖబర్దార్ • నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 05 (జనంసాక్షి)** బిఆర్ఎస్ పాలన నుండి విముక్తి కలిగి కాంగ్రెస్ ప్రజా పాలన నడుస్తూ ఉంటే జీర్ణించుకోలేని వారు ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దగ్ధం చేశారని దగ్ధం చేసిన వారి పై పోలీసులు చర్య తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి ఇందిరా చౌక్ వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకుల మీద చర్య తీసుకోవాలని కాంగ్రెస్ ప్రజా పాలనను చూసి తట్టుకోలేక పోతున్నారని కాంగ్రెస్ నాయకులం కన్నెర్ర చేస్తే భస్మమై పోతారని ఖబర్దార్ అని హెచ్చరించారు. కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్,



అబ్దుల్ రెహమాన్, సయ్యద్ అఖిల్, కుర్ర పోచయ్య, దన్న సింగ్, దండి రవీందర్, లాయక్, పొరండ్ల రమేష్, మెతుకు కాంతయ్య, అస్తపురం రమేష్, పెద్దిగారి తిరుపతి, షేహెన్హ, బషీర్, ముల్కల కవిత, మహాలక్ష్మి, దీకొండ శేఖర్, అజయ్, సిరాజొద్దీన్, మాసుంఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా ఈవియం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ

**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 05 (జనం సాక్షి) :** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ (ఎఫ్ ఎల్ సి) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ఈవియం గోడౌన్ లో ఈవిఎం మెషిన్ల లెవెల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ 2024 సాధారణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం, న్యూడిల్లి సూచనలు మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 2172 బియు లు, 1781 సియూ లు, 2124 వివి పాట్ లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఇంచార్జీ డిఆర్ఓ పవన్ కుమార్, తహసీల్దార్ రమేష్, సూపరింటెండెంట్ చరణ్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనీల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిది సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిది తిరుమల్ రెడ్డి, ఎంఐఎం అమీన్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య పాల్గొన్నారు.

## విశిష్ట ప్రతిభ అవార్డు అందుకున్న 'నాగండ్ల'

**రవికుమార్‌ను సన్మానించిన లెక్చరర్లు..విద్యార్థులు..**

**గోదావరిఖని(జనంసాక్షి):**జేసీఐ (జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్) విశిష్ట ప్రతిభ అవార్డ్స్-2024 అందుకున్న కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్‌ను లెక్చరర్స్, విద్యార్థులు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఆదివారం జరిగిన జేసీఐ స్వచ్ఛంద సంస్థ 3వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలలో చేసిన సేవలకుగాను నాగండ్ల రవికుమార్‌ను విశిష్ట ప్రతిభ అవార్డుతో సత్కరించారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్ విశిష్ట విద్యారత్న అవార్డును అందుకున్నారు. నాగండ్ల రవికుమార్ 2013లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలను స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించి వారిని డాక్టర్స్‌గా, ఇంజనీర్లుగా, లాయర్లుగా తీర్చిదిద్దడమే కాకుండా ఈ సంవత్సరం కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తీసుకువచ్చి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి వన్నె తెచ్చారు. అంతేకాకుండా శ్రీజ ఇన్ఫ్రా సెక్యూరిటీ సర్వీసెస్ ద్వారా సింగరేణిలో సెక్యూరిటీ గార్డ్స్, హైదరాబాదులోని కార్పొరేట్ సంస్థలలో యువకులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. కళాశాలలో ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో రవికుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం.వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపాల్ ఎస్.తిరుపతిరెడ్డి, లెక్చరర్లు, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## క్యాంపుకు తరలిన కౌన్సిలర్లు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** వేములవాడ మున్సిపల్ పరిధిలో వైస్ చైర్మన్ మధు రాజేందర్ తన పదవికి రాజీనామా చేయడంతో మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి ఈనెల 12 న ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ మారం కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లను తీసుకొని అతను క్యాంపుకి వెళ్ళారు. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన బింగి మహేష్ ఎమ్మెల్యే ఎన్నికల ముందు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బింగి మహేష్ కూడా వైస్ చైర్మన్ పదవి కోసం పోటీ పడుతున్నారు. ఇద్దరు పోటీ పడడంతో మారం కుమార్ బిఆర్ఎస్ కౌన్సిలర్లతో పాటు బిజెపి కౌన్సిలర్లను తీసుకొని క్యాంపుకు వెళ్ళాడు. ఇద్దరు కౌన్సిలర్లు వైస్ చైర్మన్ పదవికి పోటీ పోవడంతో కౌన్సిలర్లకు తాయిలాలు ప్రకటిస్తున్నారు. ఈనెల 12 న జరగనున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ పదవి కైవసం చేసుకుంటుందా ,బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందా 12 వరకు వేచి చూడాల్సిందే మరి..

## కొనసాగుతున్న ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్‌లు



**కరీంనగర్ బ్యూరో, (జనం సాక్షి) :**కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల భద్రత దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు వరుస స్పెషల్ డ్రైవ్ లు , వాహ న తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సర్వర్ మాట్లాడుతూ... సోమవారం రోజు కరీంనగర్ కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించమన్నారు. ఈ డ్రైవ్ లో కిటికీ అద్దాలపై బ్లాక్ ఫిల్మ్ కవర్ వాడుతున్న కార్లు, వాహనాలపై దృష్టి పెట్టామన్నారు. అవి వాడే కార్లను గుర్తించి పట్టుకుని అప్పటికప్పుడు వాటిని తొలగించామన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా వాహన యజమానులు కార్ల కిటికీ అద్దాలకు ఎటువంటి బ్లాక్ ఫిల్మ్ లు ఉంచరాదని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు దాదాపు 50 వాహనాలను ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో గుర్తించామన్నారు. పట్టుబడిన కార్లకు ఈ చలాన్ ద్వారా జరిమానాలు విధించామని వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినటువంటి వాహనదారులని గుర్తించడమే కాకుండా వారికి ఈ చలాన్ ద్వారా జరిమాన విధిస్తామన్నారు. కరీంనగర్ లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు పాటించ కుండా పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రమేష్, ఖరీముల్లాఖాన్ తో పాటుగా సబ్ ఇన్స్పెక్టర్ ఇషాక్, శనిగల శ్రీకాంత్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబద్ధత గల కార్యకర్తలకు గుర్తింపు కరువు

**భజనపరులకే పెద్దపీట •ఎమ్మెల్యేలను మేమే గెలిపించుకోవాలి**
**మాకేదైనా అవసరం ఉంటే వారిని బతిమాలుకోవాలా?**
**బీఆరెస్ సమావేశంలో కార్యకర్త శ్యామ్ ఆవేదన**



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**కరీంనగర్ బిఆరెఎస్ పార్టీలో నిబద్ధతగా పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు లేదని చెంచాగాళ్ళకే విలువ ఇచ్చారని అందుకే పార్టీ ఇట్ల పాడైందని అంటూ పార్టీ కార్యకర్త శ్యామ్ నాయకత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కరీంనగర్‌లో బీఆరెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పై పార్టీ కార్యకర్త కామారపు శ్యామ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో ఊహించని రీతిలో పార్టీ కార్యకర్త స్థానిక నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడడంతో నేతలు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొన్నారు. ఆయనను సముదాయించేందుకు అటు పార్టీ నేతలు, ఇటు ఇతర కార్యకర్తలు ప్రయత్నించారు. బీఆరెస్‌లో కార్యకర్తలకు విలువలేదని వారిని పట్టించుకున్న నాయకుడే లేడని కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం వల్లే పార్టీ ఈ పరిస్థితికి దాపురించింది అంటూ శ్యామ్ మండిపడ్డారు.

## ఝార్ఖండ్‌లో వీడిన ఉత్కంఠ

ఆయనకు మద్దతిచ్చారు. ఈ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన అనంతరం సీఎం చంపయీ సోరెన్, మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భాజపాపై విమర్శలు గుప్పించారు. 'ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు భాజపా యత్నించింది. హేమంత్ సోరెన్‌పై తప్పుడు కేసు పెట్టారు. కేంద్రం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోంది. నేను ఆయనకు పార్ట్-2' అని చంపయీ వ్యాఖ్యానించారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తమ కస్టడీలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అసెంబ్లీకి తీసుకువచ్చారు. బలపరీక్షలో ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. 'జనవరి 31 రాత్రి.. దేశంలో మొదటిసారి ఒక ముఖ్యమంత్రి అరెస్టయ్యారు. దాని వెనక రాజ్‌భవన్ జోక్యం ఉందని నేను నమ్ముతున్నాను' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాము ఓటమిని అంగీకరించడం లేదన్నారు. తనపై ఉన్న ఆరోపణలను ఈడీ నిరూపిస్తే.. తాను రాజకీయాల నుంచి వైదొలుగుతానంటూ సవాలు విసిరారు. చంపయీ సోరెన్‌కు అధికార సంకీర్ణ ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉందని వెల్లడించారు. వాస్తవంగా రాజీనామా సమర్పించిన తర్వాతే హేమంత్ అరెస్టయ్యారు.

## ఎన్నికల ప్రచారానికి చిన్నారులను వాడొద్దు

**- రాజకీయ పార్టీలకు ఈసీ హుకుం**

న్యూఢిల్లీ(జనంసాక్షి): కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. పొలిటికల్ పార్టీలకు ఈసీ వార్నింగ్ ఇచ్చింది. మైనర్ బాలురు,బాలికలతో ఎన్నికల ప్రచారం చేసే రాజకీయ పార్టీలు గానీ, వాటి తరఫున పోటీ చేసే అభ్యర్థులపై గానీ కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపింది. ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్ షో, ఇంటింటికీ తిరగడం, తమకు అనుకూలంగా నినాదాలు చేయడం, పోస్టర్లు, పాంప్లెట్లను పంచడం.. వంటి ప్రచారాలు లేదా దానికి సంబంధించిన కార్యక్రమాల్లో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని సూచించింది. తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థులు పిల్లలను ఎత్తుకోవడం, తమ వాహనాల్లో తిప్పడాన్ని కూడా నిషేధించినట్లు ఈసీ తెలిపింది. బాల కార్మికుల నిషేధ సవరణ చట్టం 2016 కిందికి.. ఆయా చర్యలన్నీ శిక్షార్హమైనవని వివరించింది.



# అల్ఫోర్స్ విద్యార్థులకు ఇండోర్ నేపాల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాలు

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 05 (జనంసాక్షి)** :క్రీడలలో కరాటేకు ప్రత్యేకత ఉన్నదని అంతర్జాతీయ ఖ్యాతి పొందిన క్రీడగా పిలువబడినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో కరాటేలో బంగారు పతకాలు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విశ్వ క్రీడ అయిన కరాటేలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఆత్మవిశ్వాసం, పోరాట పటిమను పెంపొందించే విధానాలను తెలుసుకుంటామని తెలిపారు. కరాటేలో చాలా రకాల విభాగాలు ఉంటాయని ప్రతి ఒక్కదానికి ప్రత్యేకత ఉన్నదని గుర్తుచేశారు. నేటి కాలంలో మహిళలు వారి ఆత్మరక్షణకై కరాటే నేర్చుకోవడమే కాకుండా వాటిలోని విభాగాలను తెలుసుకొని పట్టు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రపంచంలో చాలా మంది కరాటేను ఇష్టపడతారని ఆ రంగంలో రాణించడానికై ప్రత్యేక శిక్షణ తీసుకుంటారని అభివర్ణించారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభ కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు తెలిపారు. ఈ క్రమంలో 2024 ఫిబ్రవరి 3న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఫిట్ ఇండియా లక్ష్యసాధనలో భాగంగా గోజు రోజు కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడినటువంటి ఇండో నేపాల్ కరాటే చాంపియన్షిప్లో పాఠశాలకు చెందినటువంటి ఓ.వంశవర్ధన్, 8వ తరగతి అండర్ 12 బాలుర విభాగంలో వెపన్లో బంగారు పతకం, కటాలో కాంస పతకం, ప్రణవి గౌతమ్, 3వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో వెపన్లో రజతం, కటాలో కాంస్యం, సుధీక్ష, 7వ తరగతి అండర్ 12 బాలికల విభాగంలో కటాలో రజతం, కుమిటేలో రజత పతకాలు సాధించడం చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు పుష్ప గుచ్ఛాలతో పాటు ప్రశంస పత్రాలను అందజేసి రాబోయే రోజుల్లో మరిన్ని టోర్నమెంట్లలో పాల్గొని అంతర్జాతీయ ఖ్యాతిని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పీఠంపై పండిత్ వినిత పవన్

**మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల విజయ సంకేతం.**
**క్షత్రియ సమాజ్, వివిధ సంఘాలు చైర్మన్ కు సన్మానం.**

**ఆర్మూర్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** రాష్ట్రం వ్యాప్తంగా ఉత్కంఠకు దారి తీసిన ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ పీఠం అవిశ్వాసం పై తెర వీడింది. తెలంగాణ మున్సిపాలిటీ శాఖ ఆదేశాల మేరకు మళ్లీ యద స్థానంలో మున్సిపల్ చైర్మన్ పీఠంపై పండిత్ వినీత పవన్ సోమవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఆర్మూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సహచర కౌన్సిలర్లతో కలిసి విజయ సంకేతం చూపారు. వారి అభిమానులు, కార్యకర్తలు, కుల సంఘాలు పెద్ద యెత్తున బాణసంచా పేలుస్తూ సాదర స్వాగతం పలికారు. ఆర్మూర్ క్షత్రియ సమాజ్ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై మున్సిపల్ చైర్మన్ కు శాలువా పూలమాలతో ఘనంగా సత్కారం చేశారు. మున్సిపల్ చైర్మన్ వెంట కౌన్సిలర్లు మురళీధర్ రెడ్డి, బాదం రాజ్ కుమార్, తలారి చందు మీనా, ఎస్ అర్ సుజాత రమేష్, తాటి హోన్మండ్లు, లింగంపల్లి భాగ్య శివ, కొంతం మంజుల మురళి, జనార్ధన్ రాజు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ కార్యదర్శి బారడ గంగా మోహన్, ఉపాధ్యక్షులు రెడ్డి ప్రకాష్,గట్టడి ప్రకాష్,గట్టడి కిషన్, కోశాధికారి వైద్య సంజయ్, సంయుక్త కార్యదర్శి షికారి శ్రీనివాస్, రూపాజి రమేష్, సంతని విజయ్,కర్తన్ దినేష్, అంతాజి సతీష్,సా శ్రీనివాస్ ,ఖందేష్ రాజేశ్వర్, రాంజనే, దొండి సుబ్బు, లక్కీ, తదితరులు పాల్గొన్నారు.



# గతాన్ని గుర్తుచేసుకుంటూ వర్తమానంలో సరిదిద్దుకోవాలి

**కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (జనంసాక్షి)**

ప్రతి వ్యక్తి గతాన్ని గుర్తుచేసుకుంటూ వర్తమానంలో సరిదిద్దుకుంటూ భవిష్యత్తు గురించి ఆలోచించి నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని, ఆ స్థాయిలో మీరు రాణించాలని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి విద్యార్థినులకు సూచించారు. సోమవారం సదాశివనగర్ మండలం మార్కళ్ లోని సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండు రోజుల రాష్ట్ర స్థాయి వైబ్రేషన్ ప్రోగ్రాం కల్చరల్ ఫెస్టివెల్ కు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి వారిలో ఆత్మా విశ్వాసాన్ని పెంపొందించడం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నలుమూల ఉన్న గురుకులాల నుండి ప్రధానాచార్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో పేరుకు ఉన్న విలువ ;డబ్బుకు రాదని, ప్రజలు గుర్తించినప్పుడే మనకు విలువ ఉంటుందని ఆ దిశగా సమాజ సేవకు పాటుపడాలని హితవు పలికారు. సమాజంలో మన ఎదుగుదలకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వాన్నీ ప్రతి రోజు మననం చేస్తుకుంటూ మన వంతు సాయం చేయాలని అన్నారు. గురుకులాలలో చదువుకొని ఉన్నత స్థానాలలో ఉన్న ప్రతి ఒక్కరు మూలలను పరిచిపోవద్దని సమాజానికి తమవంతు సయాం చేయాలని అన్నారు.




పేద విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణం కోసం అన్నిగురుకులాలు నెలకొల్పిన అన్ని సీట్లు భర్తీ కాకపోవడం భాద వ్యక్తం చేస్తూ వచ్చే విద్యాసంవత్సరంలో అన్ని సీట్లు నిండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని బాలికలు చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బాలికలు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందాలని, .చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని అన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున, వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. పట్టుదల ఉంటే కానిదేది లేదని ప్రణాళిక బద్దంగా చదివి సమాజంలో మంచి గుర్తింపు ఉన్న ఉద్యోగాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రన్సిపా ల్ రాధిక, వివిధ గురుకులాల ప్రధానాచర్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి పెంపుతో సంస్థ పురోభివృద్ధి

**భూగర్భ గనుల్లో యంత్రాల వినియోగ సమయం పెంచాలి**
**ఉత్పత్తి వ్యయం తగ్గించాలి: ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్**

**గోదావరిఖని(జనంసాక్షి):**సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే.11వ గని ఆవరణలో 'మల్టిడిపార్ట్‌మెంటల్' సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం జరిగిన సమావేశానికి ఆర్జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఉత్పత్తి పెంపుతో సంస్థ పురోభివృద్ధి చెందుతుందన్నారు. తద్వారా సంక్షేమానికి పెద్దపీట వేయవచ్చన్నారు. భూగర్భ గనుల్లో యంత్రాల వినియోగ సమయం పెంచాల్సిన అవసరముందన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గించి..ఉత్పాదకత పెంచాలని శ్రీనివాస్ సూచించారు. మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే 'మల్టిడిపార్ట్‌మెంటల్ సమావేశం' నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ హాజరయ్యారు.



సమావేశం కమిటి అధికారులు, అన్ని షిఫ్టుల సూపర్‌వైజర్లు,ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులపై 'మల్టిడిపార్ట్‌మెంటల్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఆర్జీ-1 ఏరియా సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలిపారు. 'మన సంస్థ', 'మన గని', 'మన భాధ్యత'లను వివరించే మల్టిడిపార్ట్‌మెంటల్ సమావేశం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు వివిధ సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంకితభావం, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచటానికి సంస్థను ముందుకుతీసుకుపోదాం అనే నినాదంతో కంపెనీ వ్యాప్తంగా సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు .ప్రధానంగా ప్రతి ఒక్కరు అంకితబావం, సమిష్టి కృషితో నాణ్యత, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను ప్రణాళికల ద్వారా సాధిస్తే సంస్థ లాభాల బాటలో పయనిస్తుందని తెలిపారు. సంస్థ పురోభివృద్ధిలో దూసుకపోయినపుడు సంక్షేమాభివృద్ధి కూడా సాధ్యపడుతుందని తెలిపారు. భూగర్భ గనులలో యంత్రాల వినియోగ సమయం పెంపొందించినప్పుడే కంపెనీకి వ్యయం తగ్గి లాభాలు చేకూరుతాయని సూచించారు. ప్రస్తుతం ఉత్పాదకత వ్యయం కన్నా ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉన్నందున యంత్రాలను సరైన సమయంలో వినియోగించి ఉత్పత్తి శాతం పెంచుకోవాలని సూచించారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు వాటి పనితీరు గురించి వివరించారు. ఉత్పత్తి ఉత్పాదకత, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు, నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించడానికి ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్ జీ-1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. కంపెనీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు,రాబోయే రోజులలో కంపెని చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు తదితర విషయాలు అధికార ప్రతినిధి వివరించారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ప్రమాద రహిత సింగరేణిగా 'జీరో హార్మ్'సంస్థగా రక్షాణ సూత్రాలు పాటించాలని, ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. కమిటి అధికారులు ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, ఏరియా ఇంజనీరు రాం మూర్తి,ఏజీఎం (పర్సనల్) లక్ష్మినారాయణ, ఏజీఎం (ఐఈడి) ఆంజనేయులు, డిజిఎం (క్వాలిటి) అమరెందర్‌రెడ్డి, ఏజంట్ చిలుక శ్రీనివాస్, మేనేజర్ నెహ్రూ, ఏఐటియుసి గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, గ్రూప్ ఇంజనీరు రాందాస్, పిట్ సెక్రెటరి సంపత్, సిఎంఓఎఐ ప్రెసిడెంట్ మల్లేష్, అకౌంట్స్ ఆఫీసర్ క్రాంతి, ఇంజనీరు రాజన్న, సంక్షేమాధికారి రవీందర్,అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.


# 16 నెలల తర్వాత ఎంట్రీ..

### తొలి టోర్నీలోనే గోల్డ్ కొట్టిన వినేశ్ ఫొగట్



భారత స్టార్ రెజ్లర్, రెండు సార్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో కాంస్య విజేత వినేశ్ ఫొగట్.. రీఎంట్రీలో అదరగొట్టింది. రాజస్తాన్‌లోని జైపూర్ వేదికగా అడ్‌హక్ కమిటీ నిర్వహిస్తున్న సీనియర్ నేషనల్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో గోల్డ్ కొట్టింది. ఇటీవలే మొదలైన ఈ టోర్నీలో భాగంగా మహిళల 55 కిలోల విభాగంలో ఆమె 4-0 తేడాతో మధ్యప్రదేశ్‌కు చెందిన రెజ్లర్ జ్యోతిని ఓడించింది. 9 ఏండ్ల వినేశ్.. రైల్వే స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్ (ఆర్ఎస్‌పీబీ) తరఫున ప్రాతినిథ్యం వహిస్తున్నది. ఆమె 16 నెలల పాటు రెజ్లింగ్‌కు దూరంగా ఉంది. గతేడాది భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక ఆరోపణలతో ఆయనను ఆ పదవి నుంచి తప్పించాలని రాజీ లేని పోరాటం చేసిన రెజ్లర్లకు వినేశ్ నాయకత్వం వహించిన విషయం తెలిసిందే.

## మూడో టెస్టుకు విరాట్ కోహ్లీ దూరం!



వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు దూరమైన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. సిరీస్ మొత్తానికి దూరమవుతాడనే వార్తలు సోషల్ మీడియాలో వినిపిస్తు న్నాయి. ప్రస్తుతం విశాఖలో రెండో టెస్ట్ జరుగు తుండగా.. ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్‌లో మూడో మ్యాచ్ ఆరంభం కానుంది. రాజ్‌కోట్ టెస్టుకు కూడా విరాట్ దూరమవుతాడని సమాచారం తెలుస్తోంది. అయితే ఇందులో ఎంత వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది. తాజా నివేదికల ప్రకారం.. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ)కు విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదట. మూడో టెస్టుకు తాను అందుబాటులో ఉంటానో లేదో ఇంకా చెప్పలేదట. విరాట్ మళ్లీ తండ్రి కాబోతున్నాడని, ప్రస్తుతం అతను విదేశాల్లో ఉన్నాడని ఓ స్పోర్ట్స్ ఛానెల్ పేర్కొంది. దాంతో విరాట్ రాజ్‌కోట్ టెస్టు ఆడతాడా? లేదా? అనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే రాజ్‌కోట్ వేదికగా మూడో టెస్టుకు విరాట్ అందుబాటులో ఉండే అవకాశం ఉందని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ విషయంపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనుష్క శర్మ గర్భవతిగా ఉన్న కారణంగానే ఇంగ్లండ్ సిరీస్‌కు విరాట్ కోహ్లీ అందుబాటులో లేనట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు, ఆర్సీబీ మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ ధృవీకరించాడు. విరాట్ మాత్రం ఈ విషయాన్ని ఎక్కడా చెప్పలేదు. ఇక ఇంగ్లండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు భారత జట్టును బీసీసీఐ వచ్చే 3-4 రోజుల్లో ప్రకటించే ఛాన్స్ ఉంది. విరాట్ స్థానంలో రజత్ పాటిదార్ ఎంపికయిన విషయం తెలిసిందే.

## రచిన్ రవీంద్ర తన తొలి డబుల్ సెంచరీ

దక్షిణాఫ్రికాతో న్యూజిలాండ్‌లోని మౌంట్ మౌంగానుయ్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో యువ ఎడమచేతివాటం బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్ర తన తొలి డబుల్ సెంచరీతో మెరిశాడు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్లు టామ్ లాథమ్ (20), డెవాన్ కాన్వే (1) ఆరంభంలోనే వికెట్లను లొంగిపోయారు. ఈ దశలో కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర కలిసి న్యూజిలాండ్‌ను తొలి షాక్ నుంచి కాపాడారు. ఆరంభం నుంచి జాగ్రత్తగా బ్యాటింగ్ చేసిన రచిన్ రవీంద్ర.. కేన్ విలియమ్స్‌కు మంచి సహకారం అందించాడు. ఫలితంగా 241 బంతుల్లో విలియమ్సన్ తన 30వ టెస్టు సెంచరీని పూర్తి చేసుకున్నాడు. మరోవైపు ఆకర్షణీయమైన షాట్లతో పరుగులు రాబట్టిన రచిన్ రవీంద్ర 189 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో తొలి టెస్టు సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీని ద్వారా టెస్టు క్రికెట్‌లోనూ సత్తా చాటడంలో రచిన్ రవీంద్ర సఫలమయ్యాడు. ఈ అజేయ సెంచరీలతో రచిన్ రవీంద్ర (118), కేన్ విలియమ్సన్ (112) మూడో వికెట్‌కు 219 పరుగులు జోడించారు. దీంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 2 వికెట్లు కోల్పోయి 258 పరుగులు చేసింది. అనంతరం రెండో రోజు ఆట కొనసాగించిన కివీస్ జట్టు 511 పరుగులకు ఆలౌట్ అయింది. రచిన్ రవీంద్ర 240 పరుగులు చేశాక పెవిలియన్ చేరాడు. ఇందులో 26 ఫోర్లు, 3 సిక్సులు ఉన్నాయి. 24 ఏళ్ల రచిన్ రవీంద్రకు ఇది 3 అంతర్జాతీయ సెంచరీలు చేశాడు. ఇక టెస్ట్ క్రికెట్‌లో తన తొలి సెంచరీని డబుల్ సెంచరీగా మార్చేశాడు.



# భారత్ ఘనవిజయం

**○ రెండో టెస్టులో ఇంగ్లండ్‌పై రాణించిన టీమిండియా ○ 106 రన్స్‌తో ఇంగ్లండ్ ఓటమి**

- విశాఖలో టీమిండియా, ఇంగ్లండ్ రెండో టెస్టు
- మూడున్నర రోజుల్లోనే ముగిసిన మ్యాచ్
- రెండో ఇన్నింగ్స్ లో ఇంగ్లండ్ 292 ఆలౌట్
- బుమ్రా 3, అశ్విన్ 3 వికెట్లతో రాణించిన వైనం
- విశాఖ టెస్టులో 3 వికెట్లు తీసిన అశ్విన్
- ఇప్పటివరకు ఓవరాల్ గా ఇంగ్లండ్ పై 96 వికెట్లు తీసిన వైనం
- బీఎస్ చంద్రశేఖర్ 95 వికెట్ల రికార్డు తెరమరుగు


వైజాగ్ టెస్టులో టీమిండియా అదరగొట్టింది. హైదరాబాద్‌లో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. ఇంగ్లండ్‌పై 106 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది. 399 పరుగుల లక్ష్య ఛేదనలోనాలుగో రోజు ఇంగ్లండ్ 292 పరుగులక ఆలౌటైంది. జస్ ప్రీత్ బుమ్రా, రవి చంద్రన్ చెరో మూడు వికెట్లు తీసి ఇంగ్లండ్ నడ్డి విరిచారు. దీంతో ఐదు టెస్టుల సిరీస్ 1-1తో సమమైంది. మూడో టెస్టు ఫిబ్రవరి 15న రాజ్‌కోట్‌లో జరగనుంది. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. యశస్వి జైస్వాల్ డబుల్ సెంచరీ ఆధారంగా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేసింది. జైస్వాల్ కెరీర్‌లో ఇదే తొలి డబుల్ సెంచరీ. అనంతరం ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 253 పరుగులు మాత్రమే చేయగలిగింది. జస్ప్రీత్ బుమ్రా 6 వికెట్లు తీసి ఇంగ్లండ్ ను కుప్పకూల్చాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 255 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ సెంచరీ మినహా మరే బ్యాటర్ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ లో బాగానే ఆడింది. అయితే భారత స్పిన్నర్ల ముందు నిలవలేకపోయింది. బెన్ డకెట్‌ను అశ్విన్ అవుట్ చేయగా, ఆ తర్వాత రెండో రోజు రెహాన్ అహ్మద్‌ను ఔట్ చేయడం ద్వారా అక్షర్ ఇంగ్లండ్ ను రెండో దెబ్బ కొట్టాడు. ఓలీ పోప్ అశ్విన్, జో రూట్ అశ్విన్ స్పిన్ మాయాజాలానికి చిక్కారు. ఇక ఇంగ్లండ్ తరుపున అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్న జాక్ క్రాలీ హాఫ్ సెంచరీ పూర్తి చేసినా కుల్దీప్ యాదవ్ దెబ్బకు బలి అయ్యాడు. ఇక ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన వికెట్ ను టీమిండియాకు బహుమతిగా ఇచ్చాడు. శ్రేయాస్ అయ్యర్ వేసిన డైరెక్ట్ త్రోతో అతను రనౌట్ అయ్యాడు. చివర్లో బెయిర్‌స్టో, హార్ట్లీ, షోయబ్ బషీర్‌లను అవుట్ చేయడం ద్వారా బుమ్రా ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. టీమిండియా బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ బ్యాట్‌తో విఫలమైనా.. ఫీల్డింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. వైజాగ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఇప్పటికే సూపర్ రన్నింగ్ క్యాచ్ పట్టిన శ్రేయాస్.. అద్భుత త్రోతో కీలక ఆటగాడిని రనౌట్ చేశాడు. ఆర్ అశ్విన్ వేసిన 53వ ఓవర్ 4వ బంతి బెన్ ఫోక్స్ బ్యాట్ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని స్క్వేర్ లెగ్ వైపు వెళ్లింది. నాన్ స్ట్రైకర్ బెన్ స్టోక్స్ సింగిల్ కోసం ప్రయత్నించగా.. మిడ్ వికెట్ నుంచి పరుగెత్తుకుంటూ వచ్చిన శ్రేయాస్ డైరెక్ట్ హిట్‌తో రనౌట్ చేశాడు. దాంతో స్టోక్స్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో ప్రమాదకరంగా మారుతున్న ఓపెనర్ జాక్ క్రాలే (76)ను అద్భుత క్యాచ్‌తో శ్రేయాస్ అయ్యర్ పెవిలియన్ చేర్చాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో క్రాలే షాట్ ఆడగా.. బంతి గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న శ్రేయాస్.. వెనక్కి పరిగెత్తి డైవ్ చేసి మరీ బంతిని అందుకున్నాడు. విశాఖ టెస్ట్ మ్యాచ్‌లోశ్రేయాస్ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 56 (27, 29) పరుగులు మాత్రమే చేసిన విషయం తెలిసిందే.

## గాయంతో 3వ టెస్ట్‌కు శుభ్‌మన్ గిల్ దూరం!

విశాఖపట్నం టెస్టులో నాలుగో రోజు టీమ్ ఇండియాకు మరో బ్యాడ్ న్యూస్ వినిపించింది. ఈ వార్త టీమ్ ఇండియాలో ఆందోళనను మరింత పెంచింది. విషయం శుభ్‌మన్ గిల్‌కి సంబంధించినది కావడంతో ఉద్రిక్తత కూడా నెలకొంది. రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ సెంచరీ చేయడంతో భారత జట్టు ఇంగ్లండ్‌కు 399 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ, ఈ స్కోరును కాపాడుకునేందుకు నాలుగో రోజు టీమ్ ఇండియా మైదానంలోకి వచ్చేసరికి ఆటగాళ్లందరిలో శుభ్‌మన్ గిల్ కనిపించలేదు. అతను గాయపడినట్లు తేలింది. దీని కారణంగా అతను ఫీల్డింగ్ చేసేందుకు రాలేదు. దీంతో సబ్‌స్టిట్యూట్ ప్లేయర్‌గా సర్ఫరాజ్ ఖాన్ వచ్చాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే శుభ్‌మన్ గిల్ ఎప్పుడు గాయపడ్డాడు? అసలు గాయమెలా అయ్యింది అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

## దిగ్గజాలను అధిగమించిన రవిచంద్రన్ అశ్విన్!

టీమిండియా వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అరుదైన ఘనత సాధించాడు. ఇంగ్లండ్‌పై టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా యాష్ రికార్డులకెక్కాడు. వైజాగ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఓలీ పోప్‌ను ఔట్ చేసిన అశ్విన్.. ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఇప్పటివరకు ఇంగ్లండ్‌పై అశ్విన్ 96 వికెట్లు పడగొట్టాడు. అంతకముందు ఈ రికార్డు భారత మాజీ లెగ్ స్పిన్నర్ భగవత్ చంద్రశేఖర్ పేరిట ఉంది. భగవత్ చంద్రశేఖర్ 1964-79 మధ్య ఇంగ్లండ్‌పై టెస్టుల్లో 95 వికెట్లు పడగొట్టాడు. 45 ఏళ్ల పాటు ఈ రికార్డు చంద్రశేఖర్ పేరుపై ఉండగా.. తాజాగా రవిచంద్రన్ అశ్విన్ బ్రేక్ చేశాడు. ఈ జాబితాలో అనిల్ కుంబ్లే (92), బిషన్ సింగ్ బేడీ (85), కపిల్ దేవ్ (85), ఇషాంత్ శర్మ (67) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో అశ్విన్ మరో వికెట్ పడగొడితే.. టెస్టు క్రికెట్‌లో 500 వికెట్లు సాధించిన క్లబ్‌లో చేరుతాడు.



# నటి శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు

### యూట్యూబర్‌పై సిబిఐ ఛార్జిషీటు

అలనాటి అందాల తార శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు సృష్టించిన ఓ యూట్యూబర్‌పై ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు సీబీఐ అధికారులు తాజాగా వెల్లడించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌కు చెందిన దీప్తి అనే మహిళ తాను సోషల్ మీడియాలో ప్రమోట్ అయ్యేందుకు శ్రీదేవి మృతి అంశాన్ని వాడుకున్నట్లు తెలిపారు. శ్రీదేవి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ దీప్తి.. సామాజిక మాధ్యమాల్లో అనేక చర్చలు జరిపింది. ఆ సందర్భంగా ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. శ్రీదేవి మరణంపై తాను సొతంగా విచారణ జరిపినట్లు తెలిపింది. అందులో యూఏఈ, భారత్ ప్రభుత్వాలు నిజాలను దాచి పెట్టాయని ఆరోపించింది. తన వాదనలకు బలం చేకూర్చేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లేఖలతోపాటు, సుప్రీంకోర్టు, యూఏఈ ప్రభుత్వ డాక్యుమెంట్లను చూపించింది. దీంతో దీప్తిపై ముంబైకి చెందని న్యాయవాది చాందినీ షా.. సీబీఐకి ఫిర్యాదు చేశారు. ఆమె చూపిన పత్రాలన్నీ నకిలీవని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులో దీప్తి లాయర్ భరత్ సురేశ్ కుమార్ పేరును కూడా చేర్చారు. దీంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో దీప్తి చూపిన ప్రధాని, రక్షణ మంత్రి లేఖలు నకిలీవని నిర్ధారించారు. ఈ మేరకు ఆమెపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. మరోవైపు సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై దీప్తి స్పందించారు. తన వాంగ్మూలం నమోదు చేయకుండా సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా తనపై మోపిన అభియోగాలకు సంబంధించిన సాక్ష్యాలను కోర్టుకు అందజేస్తానని చెప్పారు. కాగా, ఈ అంశంలో దీప్తిపై గతేడాది సీబీఐ అధికారులు కేసు నమోదుచేశారు. డిసెంబరు 2న భువనేశ్వర్‌లోని ఆమె నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. దీప్తి ఫోన్, ల్యాప్‌టాప్ సహా పలు డిజిటల్ పరికరాలను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నటి శ్రీదేవి మరణంపై దీప్తి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, నకిలీ పత్రాలు సృష్టించారని కోర్టుకు సమర్పించిన నివేదికలో సీబీఐ పేర్కొంది. 2018 ఫిబ్రవరిలో శ్రీదేవి దుబాయ్‌లో మృతి చెందిన సంగతి తెలిసిందే.

## బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చుకున్న రకుల్



తన అందం, అభినయంతో టాలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది రకుల్ ప్రీత్ సింగ్. టాలీవుడ్‌లో అగ్రహీరోలతో నటించిన ఈ ఢిల్లీ భామ ప్రస్తుతం తన దృష్టిని అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. అయితే ఈ భామ త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీతో రకుల్ ఈ నెల 21న గోవాలో పెళ్లి చేసుకోబోతుంది. ఈ క్రమంలో రకుల్ ప్రీత్ సింగ్ తన స్నేహితులకు బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది. థాయ్‌లాండ్ వేడుకగా ఈ బ్యాచిలర్ పార్టీ జరుగగా.. ఈ పార్టీకి టాలీవుడ్ హీరోయిన్స్ ప్రగ్యా జైస్వాల్, సీరత్ కపూర్, మంచు లక్ష్మి తదితరులు హాజరయ్యారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి 21న గోవాలోని ఓ రిసార్ట్‌లో కుటుంబసభ్యులు, స్నేహితులు, సన్నిహితుల సమక్షంలో రకుల్ పెళ్లి గ్రాండ్‌గా జరుగనుంది.



## ఎఫ్-2 కాంబోతో... అనిల్ రావిపూడి

దర్శకుడు అనిల్ రావిపూడి మరోమారు తన పాత కాంబోనో రాబోతున్నాడు. బాలకృష్ణ తో 'భగవంత్ కేసరి' అనే విజయవంతమైన సినిమా చేసాడు. తరువాత అనిల్ రావిపూడి ఎవరితో చేస్తున్నాడనే విషయంపై ఇప్పుడు ఒక క్లారిటీ వచ్చింది. తన తదుపరి సినిమా వెంకటేష్ కథానాయకుడిగా చేస్తున్నాడు అని తెలిసింది. అయితే ఇందులో ఇంకొక కథానాయకుడిగా వరుణ్ తేజ్ కూడా నటిస్తున్నాడని అంటున్నారు. అయితే ఈ సినిమా మాత్రం 'ఎఫ్ 2' సినిమాకి సీక్వెల్ మాత్రం కాదంటున్నారు. ఎందుకంటే ఇంతకు ముందు వెంకటేష్, వరుణ్ తేజ్ ఇదే అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'ఎఫ్ 2' అనే సినిమాలో నటించారు అది చాలా పెద్ద హిట్ అయిన విషయం కూడా తెలిసిందే. ఆ తరువాత ఆ సినిమాకి సీక్వెల్ గా 'ఎఫ్ 3' కూడా వచ్చింది కానీ, అది 'ఎఫ్ 2' అంత విజయవంతం కాలేదు. ఇప్పుడు మళ్ళీ వెంకటేష్, వరుణ్ తేజ్ అనగానే ఆ సినిమాలకి సీక్వెల్ గా ఉంటుంది అని అనుకుంటున్నారు, కానీ ఇది పూర్తిగా దానికి భిన్నమైన కథ అని తెలిసింది. అందుకే ఆ సినిమాకి ఇది సీక్వెల్ కాదు అని అంటున్నారు. ఈ సినిమాకి కూడా దిల్ రాజు నిర్మాత అనే తెలిసింది. వెంకటేష్ తాజా చిత్రం 'సైంధవ్' సంక్రాంతికి విడుదలైంది, బాక్స్ ఆఫీస్ దగ్గర డిజాస్టర్ కూడా అయిన విషయం తెలిసిందే. ఇంకో పక్క వరుణ్ తేజ్ కి కూడా ఈమధ్య కాలంలో సరైన హిట్ సినిమా లేదు. ఇప్పుడు ఈ ఇద్దరికీ అనిల్ రావిపూడి ఈ సినిమాతో ఒక మంచి విజయం అందిస్తాడని అనుకుంటున్నారు. ఈసారి సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో ని తీసుకుంటున్నట్టుగా సమాచారం.

# విశ్వంభరలో త్రిష



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్నాడు. సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. తాజాగా ఈ మూవీ షూటింగ్‌లో చిరంజీవి కూడా జాయిన్ అయ్యాడు. ఇక ఈ సినిమా కోసం చిరంజీవి ఫిజికల్‌గా ఫిట్‌గా తయారయ్యారు. దీనికి సంబంధించి ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జిమ్ వీడియో వైరల్‌గా మారింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపారు. ఇక 'విశ్వంభర' షూటింగ్‌లో చిరంజీవితో పాటు త్రిష కూడా జాయిన్ అయినట్లు వెల్లడించారు. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.

# గ్రామీ అవార్డుల్లో భారతీయుల సత్తా

### శంకర్ మహదేవన్, జాకీర్ హుస్సేన్‌లకు అవార్డులు

సంగీత రంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే 66వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాలకు చెందిన సినీ ప్రముఖులు తమ పాటలతో సందడి చేశారు. అంతర్జాతీయ వేదికపై జరిగిన ఈ వేడుకలో భారతీయ సంగీత కళాకారులు శంకర్ మహదేవన్ , జాకిర్ హుస్సేన్ విజయకేతనం ఎగురవేశారు. 'శక్తి' పేరుతో ఈ టీమ్ కంపోజ్ చేసిన 'దిస్ మూమెంట్' ఉత్తమ గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ అవార్డును సొంతం చేసుకుంది. జాన్ మెక్‌లాఫ్లిన్ (గిటార్), జాకిర్ హుస్సేన్ (తబలా), శంకర్ మహదేవన్(సింగర్), గణేశ్ రాజగోపాలన్ (వయోలిన్) ఇలా ప్రతిభ గల ఎనిమిది మంది 'శక్తి' బ్యాండ్ పేరుతో ఈ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది పోటీని ఎదుర్కొని 'శక్తి' టీమ్ విజేతగా నిలిచింది. వీరికి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయి. అలాగే మిడ్ నైట్స్ ఆల్బమ్‌కు గానూ టేలర్ స్విఫ్ట్ ఆల్బమ్ ఆఫ్ ది ఈయర్ పురస్కారం అందుకున్నారు. శంకర్ మహదేవన్ మాట్లాడుతూ 'ప్రతి విషయంలో నాకు ఎంతో ప్రోత్సాహం అందించిన నా భార్యకు ఈ అవార్డును అంకితం చేస్తున్నాను. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నా' అని తెలిపారు.

గ్రామీ - 2024 విజేతలు..

ఉత్తమ ర్యాప్ ఆల్బమ్ - మైఖేల్ (కిల్లర్ మైక్)
ఉత్తమ ఆఫ్రికన్ సంగీత ప్రదర్శన - టైలా (వాటర్)
ఉత్తమ రాక్ సాంగ్, ప్రదర్శన - బాయ్‌జెనియస్ (నాట్ స్ట్రాంగ్ ఎనఫ్)
ఉత్తమ రాక్ ఆల్బమ్ - పారామోర్ (దిస్ ఇజ్ వై)
ఉత్తమ కామెడీ ఆల్బమ్ - డేవ్ చాపెల్ ( వాట్స్ ఇన్ ఏ నేమ్)
ఉత్తమ కంట్రీ సాంగ్, సోలో ప్రదర్శన - క్రిస్ స్టేప్లెటన్ (వైట్ హార్స్)
మ్యూజిక్ వీడియో - జోనథన్ కైడ్ ఎమ్ కూపర్ (ఐయామ్ ఓన్లీ స్లీపింగ్)
గ్లోబల్ మ్యూజిక్ ప్రదర్శన - జాకిర్ హుస్సేన్, బెలా ఫెక్ (పష్టో)
గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ - శక్తి (దిస్ మూమెంట్)
ఉత్తమ క్లాసికల్ సోలో వోకల్ ఆల్బమ్ - జూలియా బుల్లక్, సోలోయిస్ట్ (వాకింగ్ ఇన్ ద డార్క్)



జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
6 ఫిబ్రవరి 2024
తెలంగాణ

### కేరళ ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంపై కేంద్ర బీజేపీ నిరంకుశ ధోరణికి

# వ్యతిరేకంగా ఫిబ్రవరి 8న నిరసన

**హైదరాబాద్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :**

కేరళ పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షాపూరిత విధానాలు, రాష్ట్రాల హక్కులపై దాడులకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 8 తేదీన ఆయా రాష్ట్రకేంద్రాల్లో సంఘీభావంగా నిరసన కార్యక్రమం నిర్వహించాలని పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ ఇందిరాపార్కు వద్ద ఉదయం 10.30 గంటలకు జరిగే ధర్నా కార్యక్రమంలో పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు మరియు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు. జయప్రదం చేయాల్సిందిగా ప్రజాస్వామ్యవాదులకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

కేంద్ర బీజేపీ ప్రభుత్వం కేరళ రాష్ట్ర ప్రభుత్వంపై కక్షపూరిత, అణచివేత ధోరణి కొనసాగిస్తున్నది. గతంలో ఎదుర్కొన్న విపత్తులు, కష్ట కాలంలో కూడా కేరళ రాష్ట్రానికి కేంద్రం చేయాల్సిన సహాయం చేయకుండా మొండిచెయ్యి చూపింది. ఆ రాష్ట్ర ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి అన్ని విధాలుగా ఆటంకం కలిగిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నది. కేరళ ప్రభుత్వం ఆదాయం, ఉత్పత్తి విషయాల్లో మంచి ఫలితాలు సాధించినప్పటికీ కేంద్రం అనుసరిస్తున్న విధానాల కారణంగా ఆ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిరది. 2021-22 నుండి కేరళ రుణ పరిమితిని తగ్గించింది. జీఎస్‌టీ వంటి ఆదాయవనరులను తగ్గించింది. పన్ను వనరుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సిన వాటాను 41 శాతానికి తగ్గించింది. ప్రతిపక్ష నేతలపై ఈడీ, సిబిఐ, ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్‌లను ప్రయోగించడం, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వున్న అంశాలలో కేంద్రం జోక్యం చేసుకొని దుర్వినియోగం చేయడం, ప్రభుత్వ వ్యవహారాల్లో గవర్నర్ మితిమీరిన జోక్యం తదితర అంశాల వల్ల ప్రభుత్వ పనివిధానంపై ప్రభావం పడుతున్నది. దీనికి తోడు కేంద్ర ఆదాయంలో మూడో వంతును సెస్సు, సర్‌ఛార్జీకి బదిలీ చేసారు. విపక్ష రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కేంద్ర విద్వేషపూరిత వైఖరిని అనుసరించడం సరికాదు. మేధావులు, యువకులు, ప్రజాస్వామికవాదులు మౌనం వహించకుండా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిరచాలని సీపీఐ(ఎం) కోరుతున్నది.



## యూపీఎఫ్ అడ్ హాక్ కమిటీ కన్వీనర్‌గా గట్టు రామచందర్ రావు

### పూలే విగ్రహం ఏర్పాటు డిమాండ్ ను ప్రభుత్వం గౌరవించాలి: మధుసూదన చారి

**హైదరాబాద్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :**

బీసీ హక్కుల సాధనకై ఉద్యమించడానికి ఏర్పడిన యూనైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గా గట్టు రామచందర్ రావు నియమితులయ్యారు. సోమవారం నాడు ఫ్రంట్ అడ్ హాక్ కమిటీని ఎన్నకుంది. ఫ్రంట్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య, మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి, కాసాని జ్ఞానేశ్వర్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధుసూదన చారి మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. అసమానతలు, దుర్మార్గాలు ఉన్న సమాజాన్ని మార్చాలని, ఆయా జాతులు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలన్న ఆలోచనతో సంస్కరణలకు పూనుకున్నారని వివరించారు. జ్ఞానమే సకల సమస్యలకు పరిష్కారమని గ్రహించిన పూలే ఆ దిశగా పనిచేశారని చెప్పారు. విద్య కోసం తన భార్య సావిత్రి పూలేతో కలిసి ఎంతో కృషి చేశారన్నారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ను ప్రభుత్వం గౌరవించి ఆచరించాలని సూచించారు. చట్టసభల్లో ఉన్నవారికి నిత్యం ఆరాధ్యుడైన పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సమాజం నుంచి మంచి డిమాండ్ వస్తే పాలకులు స్వీకరించాలని, కానీ ఈనాడు ఆ పరిస్థితి లేదు కాబట్టి పోరాటబాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.








# విద్యాభివృద్ధికి ప్రాధాన్యత

**హైదరాబాద్, ఫిబ్రవరి 05 జనంసాక్షి ప్రత్యేక ప్రతినిధి :**

పాఠశాల 60వ వార్షికోత్సవ వేడుకలు .మంత్రి సీతక్క ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హాజరు పాఠశాల కరస్పాండెంట్ జేవిఆర్ రెక్స్. కోల్బెల్ట్ ప్రాంతంలో విద్యాభివృద్ధికి తమ పాఠశాల యాజమాన్యం పెద్దపీట వేస్తుందని తమ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత అత్యున్నత స్థాయికి ఎదిగారని కార్మెల్ పాఠశాల కరస్పాండెంట్ జి.వి.ఆర్ రెక్స్ తెలిపారు. సోమవారం పాఠశాల లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల ఆరవ తేదీన తమ పాఠశాల 60వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రివర్యులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ సీతక్క తో పాటు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు హాజరవుతున్నారని పేర్కొన్నారు అంతే కాకుండా ఈ పాఠశాల అభివృద్ధికి కారకులైనటువంటి ఫాదర్ తామస్ నిలయానీ పలువురు బిషప్‌లు కూడా హాజరవుతు న్నట్లు తెలిపారు. ఈ పాఠశాల 1963వ సంవత్సరంలో ఈ ప్రాంతపు ప్రజల సహకారంతో నిర్మాణం చేయడం జరిగిందని చెప్పారు. అంచలంచలుగా ఈ 60 సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. విద్యార్థుల ఉజ్జల భవిష్యత్తు ఏకైక లక్ష్యంగా క్రమశిక్షణతో నాణ్యమైన విద్యాబోధనను అందించడంలో ముందున్నామని తెలిపారు. పాఠశాల ఈ స్థాయికి చేరుకోవడానికి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వల్లే సాధ్యమవుతుందని అన్నారు. ఫీజుల కంటే విద్యా ప్రమాణాలకి తాము తమధ్యాపకులు అంకిత భావంతో పనిచేయడం జరుగుతుం దని తెలిపారు. కార్పొరేటు విద్యాసంస్థలకు దీటుగా అన్ని సౌకర్యాలతో పాఠశాలలు ఆధునికరించడం జరిగిందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు జూనియర్ కళాశాలను కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. కళాశాలలో కూడా నాణ్యమైన విద్యాబోధనను అందిస్తూ ఉన్నత విద్యా వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజల సహకారం మరువలేనిదని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకలను విజయవంతానికి పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బిరుదు రాజమల్లు మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం

**హైదరాబాద్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :**

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడు బిరుదు రాజమల్లు మృతి పట్ల ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. పీఏసీఎస్ ఛైర్మన్ గా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రాజమల్లు 1994లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిచి తన ప్రాంత ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరిన రాజమల్లు పార్టీ గెలుపునకు తన సహకారం అందించారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.





## నిమ్మరాజుకు తెలుగు భాష సేవారత్న పురస్కారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 5:** తెలుగు భాష విశ్వవ్యాప్తికి అధికార భాషా సంఘం, ఆంధ్ర ప్రదేశ్ తెలుగు సంఘం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తెలుగు పత్రికా రంగంలో లబ్ద ప్రతిష్టలైన సంపాదకులు, రచయితలు, జర్నలిస్టులు 30 మందికి తెలుగు భాషారత్న సాఫల్య, తెలుగు భాష సేవారత్న పురస్కారాల ప్రదానం వైభవోపేతంగా జరిగింది. వీరిలో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు ఉన్నారు. సభా నంతరం సహచర జర్నలిస్టులు నిమ్మరాజును సత్కరించారు. అధికార భాషాసంఘం అధ్యక్షుడు, కార్యక్రమ రథసారథి పి విజయబాబు అధ్యక్షతన జరిగిన ఈ బృహత్తర కార్యక్రమంలో సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్, విశ్రాంత ఆచార్యులు పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ , ఆంధ్ర తెలుగు సంఘం చైర్మన్ మేడపాటి వెంకట్, సినీ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ జి అనిత, అకాడమీ కార్యదర్శి మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారానికి టీఎస్‌ఆర్టీసీ సమాయత్తం

- భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు
- మేడారం జాతరకు 6 వేల ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :**

ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పకడ్బందీ ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ)హాచేస్తోంది. భక్తులను తరలించేందుకు 6 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.హామేడారం జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగుతుండగా.. భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల 18 నుంచి 25వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపుతున్నట్లు తెలిపింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను టీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి సోమవారంహా పొన్నం ప్రభాకర్, సీతక్క పరిశీలించారు.హా తాడ్వాయిలోని టికెట్ ఇష్యూయింగ్ కౌంటర్లు, కామారంలో మూడు బస్సుల పార్కింగ్ పాయింట్లు, మేడారంలో 55 ఎకరాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్, బేస్ క్యాంప్,హా 48 క్యూ రెయిలింగ్స్‌ను వారు పరిశీలించారు. అనంతరం మేడారంలోని హరిత హోటల్ లో టీఎస్‌ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకు ముందు సమ్మక్క, సారక్కలకు దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. వారంతా నిలువెత్తు బంగారాన్ని సమ్పరించుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, సీతక్క గారు మాట్లాడుతూ... మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జాతరకు మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఆ మేరకు చర్యలు తీసుకోవాలని వారు నిర్దేశించారు.



మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 14.50 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ నెల 16న మేడారంలో టీఎస్‌ఆర్టీసీ బేస్ క్యాప్ ను ప్రారంభిస్తామని తెలిపారు.హామేడారం జాతరలో దాదాపు 14 వేల మంది ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని, వారికి వసతి, భోజనం విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. మేడారం జాతరను టీఎస్‌ఆర్టీసీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ జాతరకు 30 లక్షల మంది భక్తులు వస్తారని టీఎస్‌ఆర్టీసీ అంచనా వేస్తోందని, రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసినట్లు పేర్కొన్నారు.

సాధారణంగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో ఆయాహాజిల్లాల్లో 51 ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లను గుర్తించామని చెప్పారు. ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లలో ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్, అదనపు కలెక్టర్ శ్రీజ, టిఎస్‌ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, రఘునాథ రావు, సీటీఎం జీవన ప్రసాద్, సీపీఎం ఉషా దేవి, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, రంగారెడ్డి ఆర్ఎంలు పాల్గొన్నారు.



## నియోజకవర్గానికి కోట్ల రూపాయలు విడుదల చేయడం హర్షణీయం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి అభినందనలు తెలిపిన అజీజ్ పాషా టీ.పీ.సీ.సీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):**

భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి గా ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి 50 రోజులు గడిచిన లోపే హుజూర్ నగర్ నియోజకవర్గానికి కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం హర్షనీయమని టీ.పీ.సీ.సీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా అన్నారు. హుజూర్ నగర్ మోడల్ కాలనీకి, నియోజకవర్గంలోని పలు మండలాలకు ఎత్తిపోతల పథకాలకు అత్యధిక నిధులు కేటాయించిన మంత్రి ఉత్తమ్ ని సోమవారం హైదరాబాద్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని చాంబర్లో టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫ్లోర్ లీడర్ ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు

### రెండు నెలలు దాటినా కొలిక్కిరాని నేత ఎంపిక



**హైదరాబాద్,ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :**

త్వరలోనే అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారయ్యింది. అయినా బిజెపి తన ఫ్లోర్ లీడర్ ఎవరో తేల్చుకోలేక పోతున్నది. కొత్త ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండు నెలలు కావొస్తోంది. బీజేపీ ఇంతవరకు ఫ్లోర్ లీడర్ ఎవరన్నది ప్రకటించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి నలుగురు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలున్నారు. హైదరాబాద్ పరిధిలోని గోషామహల్ నుంచి రాజాసింగ్ విజయం సాధించారు. వీరిలో నిర్మల్ నుంచి గెలిచిన మహేశ్వర్ రెడ్డి, గోషామహల్ నుంచి విజయం సాధించిన రాజాసింగ్ గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన అనుభవం ఉంది. గత అసెంబ్లీ సెషన్ లో నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి బీజేపీ తరపున ఎక్కువ సేపు మాట్లాడారు. దీంతో ఆయనకు బీజేఎల్పీ లీడర్ పదవిని కట్టబెడతారని ప్రచారం జరిగింది. ఆదిలాబాద్ కు చెందిన పాయల్ శంకర్ కు గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం లేదు. అయితే పార్టీ కోసం అంకిత భావంతో పనిచేశారనే చర్చ ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉంది. అయితే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి గానీ, పాయల్ శంకర్ కు గానీ దక్కే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది.ఈ నేపథ్యంలో బీసీ అంశం కొత్తగా తెరపైకి వచ్చింది. గెలిచిన ఎమ్మెల్యేల్లో ఇద్దరు మాత్రమే బీసీలు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీసీ సామాజికవర్గానికి చెందిన వారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని సూర్యాపేటలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు.

ఆ సమయంలో దీనిపై విస్తృతంగా చర్చ జరిగింది. బీజేపీ నేతలు మిగతా పార్టీలకు సవాలు విసిరారు. దమ్ముంటే బీసీని సీఎం చేస్తామని ప్రకటించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 8 చోట్ల విజయం సాధించడంతో ఫ్లోర్ లీడర్ ఎవరన్న చర్చ మొదలైంది. ఎన్నికల ఫలితాలు వెలువడి దాదాపు రెండు నెలలు పూర్తయింది. ఈ నెల 8 నుంచి బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ తరుణంలో పార్టీ తరఫున గళం వినిపించేందుకు ఫ్లోర్ లీడర్ అవసరం. అన్ని పార్టీలు ఫ్లోర్ లీడర్లను ప్రకటించినా.. బీజేపీ మాత్రం ఎవరో చెప్పలేదు. రెండు మూడు రోజుల్లో ఫ్లోర్ లీడర్‌ను ఫైనల్ చేస్తారని తెలుస్తోంది. రాజకీయ అనుభవం ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఇస్తే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సామాజిక వర్గానికే కట్టబెట్టినట్లవుతుందనే చర్చ ఉంది. బీసీకి ఇవ్వాలని భావిస్తే పాయల్ శంకర్, రాజాసింగ్ రేసులో ఉంటారు. వారిలో రాజాసింగ్‌కు ఎమ్మెల్యేగా అనుభవం ఉన్నా.. తెలుగు భాష మీద పట్టులేకపోవడం, అసెంబ్లీ రూల్స్ పై పూర్తి స్థాయి అవగాహన లేకపోవడం, స్థానిక అంశాలపై గణాంకాలతో సుదీర్ఘంగా ప్రసంగించలేరనేవి ప్రతిబంధకాలుగా మారనున్నాయి. దీనికి తోడు రాజధానిలో మూడో పవర్ పాయింట్ వస్తుందనే గుబులు కమలం పెద్దలకు పట్టుకుందని సమాచారం. దీంతో ఆయనకు చెక్ పెడతారనే ప్రచారం ఉంది.

## రూ. 200 కోట్లతో వరంగల్ జిల్లాలో టెక్నికల్ సెంటర్ (హబ్)

- ఫలించిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కృషి
- టెక్నికల్ సెంటర్‌ను వరంగల్ జిల్లాలో స్థాపించేందుకు రాష్ట్ర మంత్రివర్గం అమోదం
- యావత్ తెలంగాణలోనే ఏకైక టెక్నికల్ సెంటర్ కేంద్రం
- ఏర్పాటుతో వేలాదిమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- మంత్రి సురేఖకు అభినందనల వెల్లువ



**హైదరాబాద్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :**

వరంగల్ నగర పురోభివృద్ధికి రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. ఇదే కోవలో వరంగల్ జిల్లాలో టెక్నికల్ సెంటర్ ఏర్పాటుకు మంత్రి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 20 టెక్నికల్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించగా, అందులో ఒక టెక్నికల్ సెంటర్ (హబ్) వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని రంగశాయి పేటలో ఏర్పాటు కానుందనే వార్త వరంగల్ ప్రజలకు గొప్ప ఊరటను కలిగిస్తున్నది. మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో మంత్రి సురేఖ పట్టుదలతో చేసిన ప్రయత్నాలతో వరంగల్ లో టెక్నికల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర మంత్రిమండలి అంగీకారం తెలిపింది.

ఈ టెక్నికల్ సెంటర్ భవన నిర్మాణం, ప్లాంట్, యంత్రాల కూర్పు మొదలైన వాటి కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 200 కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. వరంగల్ లో స్థాపించనున్న ఈ సెంటర్ ను విశేషమైన సామర్థ్యంతో నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు అధునాతన సాంకేతికను సమకూర్చడం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల సృష్టి, సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక, వ్యాపార సలహాలు అందించడం వంటి అంశాల్లో ఈ టెక్నికల్ సెంటర్ ప్రభావవంతమైన పాత్ర పోషించున్నది. పలు రకాల పరిశ్రమలకు అవసరమైన సేవలను అనుసరించి టెక్నికల్ సెంటర్ శిక్షణా కార్యక్రమాలను చేపడుతుంది. నిర్మాణ, ఎలక్ట్రికల్, ఫౌండ్రీ, లెదర్, గ్లాస్, స్పోర్ట్స్ వంటి వివిధ రంగాలకు టెక్నికల్ సెంటర్లు సేవలను అందిస్తాయి. టెక్నిలక్ సెంటర్ ఏర్పాటు వరంగల్ జిల్లా చరిత్రలో మైలురాయిగా నిలువనుంది. వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే టెక్నిలక్ సెంటర్ (హబ్) ఏర్పాటు ప్రకటనతో వరంగల్ జిల్లా ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పట్టుదలతో వరంగల్‌లో టెక్నికల్ సెంటర్ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మంత్రి సురేఖను ప్రజలు మనసారా అభినందిస్తున్నారు.

## బూతు పురాణంతో తిట్లు

### సిఎం రేవంత్‌పై బాల్క సుమన్ విమర్శలు

**మంచిర్యాల, ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఫైర్ అయ్యారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా చెప్పు చూపించారు. కేసీఆర్‌ను లంగా అంటున్న రేవంత్ రెడ్డినే పెద్ద రండగాడు, హౌలే గాడని దూషించారు. రేవంత్ రెడ్డిని చెప్పుతో కొట్టినా తప్పులేదని.. సంస్కారం అడ్డొచ్చి ఆగుతున్నామన్నారు.సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి పదవిని బట్టి, స్థాయిని బట్టి బాల్క సుమన్ మాట్లాడాలన్నారు. రైతుబంధు డబ్బులు అడిగితే కాంగ్రెస్ మంత్రులు రైతులను చెప్పుతో కొడతామంటున్నారన్నారు. రైతు బంధు కోసం గత ప్రభుత్వం విడుదల చేసిన రూ.7,700 కోట్లను మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్‌కి, కాంగ్రెస్ కంట్రాక్టర్ల జేబుల్లోకి మళ్ళించారని బాల్క సుమన్ ఆరోపించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370